శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, ఇప్పుడు మన సెటప్‌లో త్రీ ఆర్గన్స్‌కు ఇండిపెండెంటు ఫంక్షనింగ్ ఉన్నదండి. మనం ఏ ఆర్గన్ ఆ ఆర్గన్‌కు ఇండిపెండెంటు లెజిస్లేషన్ తయారు చేయాలి. తరువాత దానిని అమలు జరిపేది ఎగ్జిక్యూటివ్. తరువాత అది సక్రమంగా ఉన్నదా లేదా అని చూసేది హైకోర్టు. అటువంటి పరిస్థితులలో మనము చట్టము చేస్తాము. హైకోర్టువాళ్లు దానికితగినట్లుగా అబ్సర్వేషన్స్‌చేస్తారు. అవి అబ్సర్వేషన్స్ మాత్రమే. మరల ఇండిపెండెంటుగా మనము ఏది ఎలా ఉన్నది, ప్రజలకు ఇది అనుకూలంగా ఉన్నదా లేదా, ఉన్నటువంటి పరిస్థితులకు అనుకూలంగా ఉన్నదా లేదా అని మనము ఆలోచించి లెజిస్లేషన్ తీసుకొని వస్తాము. కాని హైకోర్టు చెప్పిందనో లేక మంత్రివర్గం చెప్పిందనో మనము తీసుకురాము. ఈ లెజిస్లేచర్ అట్లా తీసుకువచ్చేటట్లయితే ఇండిపెండెంట్ ప్రతిపత్తి పోతుందన్నమాట. That is a significant point here. The role of the legislature here, we have to think over rather than the direction by the High Court. Therefore, Sir, we must maintain the independence of the legislature. In that view what our learned friend, Mr. Vavilala Gopalakrishnayya has disclosed is cent per cent correct. There is impropriety in the Bill. Therefore it has to be withdrawn or those words have to be deleted.

శ్రీ ఏ. బి. రాజు :—అధ్యక్షా, ఇందులో ఇంట్రడక్షన్ స్టేజ్ ఉన్నది. అసలు ఫస్టు రీడింగులో వస్తే బాగుండేది. అయినప్పటికీ పాయింట్సు వారు రెయిజ్ చేసినారు

గనుక చెప్పక తప్పదు. ఉన్న విషయం, అసలు శాసనసభ గౌరవానికి సంబంధము కాదిది. హైకోర్టుగాని, గవర్నరుగాని, శాసనసభగాని, పార్లమెంట్‌గాని అందరము కలిసి స్టేటు అవుతుంది. దీంట్లో ఎవరు ఏమి చెప్పినా ఇంకొకరు గౌరవించాలి. ఈ శాసన సభ ఒక శాసనము చేసినా, కోర్టులోకి విషయం పోయింది కాబట్టి పోయినప్పుడు, వారు ఒక అబ్సర్వేషన్ చేశారు; ఇట్లా వుంటే బాగుండేదని. నిజంగా శాసన సభ ఎట్లా ఉండాలంటే వెయ్యి కళ్లు, వెయ్యి చెవులు పెట్టుకొని ఉండాలి. ఎక్కడ ఎవరు ఏమన్నాసరే, నిజంగా దానిని గుర్తించి వాళ్లు అడిగేవరకు ఉండకూడదు. ఆందోళన చేసేవరకు ఉండకూడదు లేకపోతే కొట్టివేసేవరకు ఉండకూడదు. నిజంగా ఆలోచించినట్లయితే గొప్పతనము ఎక్కడ ఉన్నదంటె ఎవరు ఎక్కడ ఏ అబ్సర్వేషన్ చేసినా, దానిని తీసుకొని మనము సరిచేసుకోవాలి. మనము చేసే శాసనము అన్ని విధాలుగా సంపూర్ణముగా ఉండవలెను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ మాట దాంట్లో ఎందుకు వేయాలని ?

శ్రీ వి. బి. రాజు :—ఎందుకు వేయాలని అంటే ఇదేమో రహస్యం కాదు. ఈ శాసన సభకు ఎప్పటికికూడా అధికారం ఉన్నది. ఎక్కడ ఏమి జరిగినా ఒక ఆర్డర్‌గా వచ్చినా, ఒక డిక్రిగా వచ్చినా లేక అబ్సర్వేషన్‌గా వచ్చినా, ఆబిటర్ డిక్టిగా వచ్చినా, దానిని దృష్టిలో తీసుకొని మన శాసనాన్ని సక్రమంగా చేసుకోవడానికి అవకాశం ఉన్నది, అవసరంకూడా ఉన్నది. హైకోర్టులో ఆ మాట అన్నారు గనుకనే ఆబిటర్ డిక్టాగా అడ్వొకేటు-జనరల్‌తో మాట్లాడి, లీగల్ డిపార్టుమెంటుతో మాట్లాడి వారిని కన్సల్టు చేసిన తరువాత ఎట్లా ఉంటే బాగుంటుంది. The case is before the Supreme Cou t. It is a healthy tradition and convention also. మనము దానిని చేసినట్లయితే — ఇంతకు ముందు ప్రిసడెంట్సుకూడా ఉన్నాయి. అట్లా చేయవచ్చు. ఇదేమో మనకు అభ్యంతరకరమైంది కాదు, ఇది ఆరోగ్యకరమైంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నేను చెప్పేది ఏమిటంటే, మీరు బిల్లు తీసుకురాండి. హైకోర్టులో జడ్జిమెంటు ఇస్తే, దానియొక్క ఫలితంగా వచ్చేటటువంటి రివర్కుషన్స్ అన్నీ మీటు కావడానికి ఒక బిల్లు తీసుకురాండి. కాని హైకోర్టువారు ఇట్లా చెప్పారు గనుక అని ఆబ్జెక్ట్సు అండ్ రీజన్స్‌లో ఎందుకు వ్రాశారు మీరు ?

శ్రీ వి. బి. రాజు :—వారు చెప్పితే ఏముంది ? హైకోర్టులో వాళ్ళు పెద్దలు, ఎక్కువ లీగల్ విజ్ఞానంగలవాళ్ళు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇంకొకటి మనవి చేస్తున్నాను; అసెంబ్లీ జరిగిన సంగతి. గ్రామ పంచాయితీ బిల్లు వచ్చినప్పుడు, పంచాయితీ సమితుల ఎలెక్షన్స్ గురించి ప్రశ్నవేస్తే, అది హైకోర్టులో వేస్తే. ఆ పాయింటు తీసుకువచ్చి ఆబ్జెక్ట్సు అండ్ రీజన్స్‌లో పెట్టినప్పుడు, దానినిగురించి మేము రెయిజ్ చేసినప్పుడు, దానిమీద చాలా కాంట్రవర్సీ వచ్చింది. ఆ విధంగా చేయవచ్చునా చేయకూడదా అంటే స్పీకరుగారు పర్మిషన్ ఇచ్చారు అనేటప్పటికల్లా, ఏమి మాట్లాడకుండా ఊరకున్నాము. అందువల్ల అది చేయకూడదని అప్పటికే మనము అనుకున్నాము. హైకోర్టు రెయిజ్ చేసిన పాయింటు కాంసిడర్‌లోకి తీసుకోవచ్చు కాని హైకోర్టు ఇట్లా

చెప్పింది కాబట్టి అని ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో వ్రాస్తే ఆ లెజిస్లేషన్‌కు కాస్తా వేల్యూబిలిటిల్ అవుతుందని మనము అనుకున్నాము.

శ్రీ వి. బి. రాజు :—ఇంకొకటి సవినయంగా మనవి చేస్తున్నాను. రేపు గోపాలకృష్ణయ్యగారు ఒక ప్రశ్న వేస్తారు అనుకోండి. ఈ బిల్లు ఎందుకు తీసుకు వచ్చారు అని అడిగితే అప్పుడు నేను ఏమి సమాధానము చెప్పాలి ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఈ point 'and also' అని వ్రాయవచ్చును.

Sri Vavilala Gopalakrishnayya :— You can explain in the argument.

Sri V. B. Raju :—Let us be very clear about it. మళ్ళీ ఈ బిల్లు ఈ amendment ఎందుకు ఈ స్వరూపములో, అని అడిగారు. నాకు కల వచ్చి తీసుకురాలేదు. లేకపోతే నాకు ఏదో విజ్ఞానం ఉండి, ఎక్కడ ఏమి జరుగుతున్నదని తెలుసుకొని కాదు. High Court వారు judgment ఈ విధంగా observe చేసి నప్పుడు మాకు వెంటనే గవర్నమెంటుకు ఈ విధంగా సవరిస్తే మంచిది. మర్యాదగా ఉంటుంది. గౌరవంగా ఉంటుంది, ఆరోగ్యకరంగా ఉంటుంది అని తీసుకోవచ్చినాము.

శ్రీ వి. పాలవెల్లి :—ఇప్పుడు విషయం ఏమిటంటే, High Court చెప్పినారు కాబట్టి తీసుకువచ్చినారు అంటే దానిని మేము కాదనడం లేదు. కాని వారు చెప్పారు కాబట్టి మేము తీసుకువచ్చాము అంటె కొంచెము శాసన సభ గౌరవానికి తక్కువ అవుతుంది.

శ్రీ వి. బి, రాజు :—వారు decree ఇచ్చినప్పుడు వారు ఇట్లా observe చేసినప్పుడు, మనము ఎందుకు గౌరవించకూడదు ?

Sri V. Palavelli :—We may not be legal pandits, but we are law makers here.

Sri P. Subbayya :—Truth కూడా, సత్యం, ప్రియం భవ. Even truth must be said in such a way as to please others. అన్న సత్యమే కావచ్చు, observations ఉండవచు. Bad legislation తీసుకువస్తే మన మీద reflect అవుతుంది. మనకు అటువంటివి చాలా ఉన్నాయి. దాంట్లోకి పోకుండా ఆ observation High Court నుండి రానీ, ప్రజలనుండి రానీ, ఎక్కడనుంచి వచ్చినా సత్యం సత్యమే వాటిని తీసుకుని పరిపుష్టత చేకూర్చాలి. ఇట్లా తీసుకువచ్చి ఇట్లా చేశాము కాని High Court ఇట్లాతీసుకు వచ్చింది కాబట్టి ఇట్లా తీసుకు వచ్చాము అంటె, it reflects upon us- independence of the legislature. ఒక దానిపైన మనము argue చేసేటప్పుడు grounds of appeals లో ఒక point వ్రాస్తామేగాని ఆ ground ఎట్లా తీసుకొన్నాము. అని వివరణ ఇవ్వము. అట్లాగే Legislature లో వివరించవచ్చు, చెప్పవచ్చు. High Court ఫలానా సందర్భంలో ఫలానా విధంగా ruling ఇచ్చింది. దానినిబట్టి మేము ఈ విధంగా తీసుకువచ్చాము. అని మీరు వివరణ ఇవ్వవచ్చు కాని objects and Reasons లో పెట్టడం independence of the legislature కు ఇది గౌరవప్రదంగా లేదనేది మా వాదన.

Sri V. B. Raju :—It is too much reading into the situation, Sir.

Mr. Deputy Speaker :—The motion is carried. The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Land Revenue (Enhancement) Amendment Bill, 1968."

The motion was adopted.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ బిల్లు ఇప్పుడు amend చేయదలచుకొన్నది. ఆ రెండూ గనుక ఇస్తే అర్థం అవుతుంది. ఎందుకంటె 3 (a) నాకు ఇదివరకు దొరకడం లేదు. 3 దొరుకుతున్నది గాని 3 (a) దొరక లేదు.

THE ANDHRA PRADESH IRRIGATION (LEVY OF BETTERMENT CONTRIBUTION AND ADVANCE BETTERMENT CONTRIBUTION) (AMENDMENT) BILL, 1968.

Sri V. B. Raju :—Sir, I move that the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution and Advance Betterment Contribution) (Amendment) Bill, 1968, be read a first time."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, ఆంధ్ర ప్రాంతంలో ఆంధ్ర ఇరిగేషన్ లెవీ ఆఫ్ బెటర్‌మెంట్ కంట్రిబ్యూషన్ యాక్టు 1955 ఉన్నది. ఆ శాసనం క్రింద అక్కడ ఏ భూములకైతే ప్రాజెక్టుల నుండి లాభం కలుగుతుందో, వాటినుండి కంట్రిబ్యూషన్ తీసుకొనటానికి—లేక—ప్రభుత్వం విధించినటువంటి ఖర్చును ఆధారం చేసుకొని—లేక—అక్కడ ఆ భూముల ఖరీదు ఆ ప్రాజెక్టులు రావటంవల్ల ఎంత పెరిగిందో దానిని దృష్టిలో పెట్టుకొని—ఒక లక్ష రూ. లు పైగా జరిగినటువంటి పనులు క్రింద ఉన్న ఆయకట్టు నుండి ఆయకట్టుదారుల నుండి వసూలు చేసేటటువంటి అవకాశం ఉండెను. అదేవిధంగా హైదరాబాద్ ఇరిగేషన్ బెటర్‌మెంట్ కంట్రిబ్యూషన్ ఇన్‌క్లూజన్ ఫీజు యాక్టు 1952 అనే శాసనం తెలంగాణా ఏరియాలో అమలులో ఉండేది. ఈ రెండింటిని ఐక్యం చేయాలనే ప్రయత్నం జరిగి—ఆంధ్ర ఇరిగేషన్ లెవీ ఆఫ్ బెటర్‌మెంట్ కంట్రిబ్యూషన్ ఆంధ్రప్రదేశ్ ఎక్‌స్టెన్షన్ అమెండ్‌మెంట్ యాక్టు—1959—అంటే ఆంధ్ర యాక్టును తెలంగాణా ప్రాంతానికి వర్తింప జేసేటట్లుగా 1959 లో శాసనం చేయబడి—ఇపుడు ఆ శాసనం అమలులో ఉన్నది. 1964 లో యీ శాసనానికి ఒక సవరణ చేయబడింది. ఆ సవరణ ప్రకారం అంతకు ముందు లక్ష రూపాయలు ఖరీదైన పనులు క్రింద వచ్చిన లాభాన్ని దృష్టిలో పెట్టుకొని వేసేటటువంటి యొక్క బెటర్‌మెంట్ లెవీని—దానిని లక్షన్నరవరకు పెంచినారు. దానిలో అంతకుముందు తీసుకొన్న పనులకే కాకుండా భవిష్యత్తులో ఏదైనా ఒక కార్యక్రమం చేతిలో తీసుకోవాలంటే, ఏదైనా కొత్త ప్రాజెక్టు కట్టాలంటే దానికి కూడ బెటర్‌మెంట్ కంట్రిబ్యూషన్ వసూలు చేసేటటువంటి అధికారాన్ని తీసుకొన్నారు. కాని దానిలో ఒక మార్పు చేయబడింది. భవిష్యత్తులో జరిగే పనులకు—ఆ పనుల యొక్క విలువ 10 లక్షల రూ. ల కంటె ఎక్కువ ఉండవలెను. జరిగిన పనుల

క్రింద బెటర్‌మెంట్ లెవీ కంట్రిబ్యూషన్ ఆ పనులయొక్క విలువ లక్షన్నర ఉంటే సరిపోయేది. కాని, భవిష్యత్తులో ఏదన్నా పని చేతిలోకి తీసుకోవాలంటే ఆ పని యొక్క ఎస్టిమేటెడ్ కాస్టు 10 లక్షల రూ. లు ఉండవలెను. అదేకాకుండా ఇంకా ఇతర విషయాలు కూడ దాంట్లో జోడించబడ్డాయి. దానిని ఎట్లా వసూలు చేయాలి? అక్కడ నూటికి 66 మంది—ఆ లాభించే వారియొక్క అంగీకారం ఇచ్చినట్లయితే. మొట్టమొదటి ఇన్‌స్టాల్‌మెంట్‌లో మూడూ బై ఐదవ భాగము వారు చెల్లిస్తే ఆ పనులు ప్రభుత్వం చేతిలోకి తీసుకోవాలి అనే విషయం దానిలో చేర్చబడింది. 20 ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ఆ బెటర్‌మెంటు కంట్రిబ్యూషన్ వసూలు చేసుకోవచ్చును అని దానిలో పేర్కొనబడింది. ఇపుడు వచ్చిన ఇబ్బంది ఏమిటంటే-ప్రభుత్వము దగ్గర యీ ప్రాజెక్టుల నిర్మాణము కొరకు ఎంత డబ్బు కావలెనో అంత డబ్బు లేకపోవటము వల్ల ప్రజల దగ్గర నుండి ముందు తీసుకొని ఆ కార్యక్రమములు పూర్తిచేయటము మంచిదనే ఉద్దేశ్యంతో యీ శాసనం చేయబడింది.

శ్రీ సి. వి. కె. రావు :—ప్రభుత్వం తీసుకొంటున్న పన్నుల తాలుకు డబ్బు అంతా ఏమి చేస్తున్నారు ?

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :—ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు. మంచిదే. ప్రజల దగ్గర డబ్బు ఉన్నదని మీకు గ్యారంటీ ఏమి ఉన్నది ?

శ్రీ వి. బి. రాజు :—ఒకటి అలవాటు ఉంటే మంచిది. ఏవైనా పాయింట్సు ఉన్నప్పుడు నోట్ చేసుకొని తర్వాత అడిగితే సులభంగా ఉంటుంది. ఇపుడు ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద పొలాలు బాగుపడ్డాయి, నీటి వసతి లేని పొలాలకన్నా ఆ ప్రాజెక్టు క్రింద ఉన్న పొలాలలో ఉత్పత్తి ఎన్నో రెట్లు ఎక్కువ అయినది. అక్కడి రైతాంగం మెట్ట వ్యవసాయం చేసే రైతాంగంకన్నా ఎక్కువ అభివృద్ధిలోకి వచ్చిన మాట నగ్న సత్యము. వారికి వచ్చిన లాభంతో, కలిగిన మేలులో, పెరుగుతున్న సంపదలో కొంత భాగము ముందు ప్రభుత్వమునకు ఇస్తే—ప్రభుత్వం తక్కిన చోట్ల పనిచేయటానికి వీలుంటుంది, అన్ని చోట్ల యీ ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టి అందరికి లాభం కలుగజేయటానికి కావలసిన పెట్టుబడి ధనం ప్రభుత్వం దగ్గర లేదు కనుక, ముందుగానే వసూలు చేసే కార్యక్రమం తీసుకోబడినది. కనుక-జరిగిన పనుల కొరకు బెటర్‌మెంటు కంట్రిబ్యూషన్ తీసుకోవచ్చును. 64 అమెండుమెంటు యాక్టు క్రింద—జరగబోయే పనులకొరకు బెటర్‌మెంటు కంట్రిబ్యూషన్ తీసుకొనటానికి అవకాశము వున్నది. ఇపుడు కొంత పని మొదలై ఇంకా పని పూర్తి కావలసిన వర్క్సు ఉన్నవి. అనేక కారణాలవల్ల, అవసరాలవల్ల ఆ కాలంలో వాటి పని మొదలుపెట్టారు. ఆ పనులు మొదలుపెట్టారు; తొందరగా పూర్తి చేయాలి; తొందరగా పూర్తిచేయకపోతే పెట్టిన పెట్టుబడి డెడ్ క్యాపిటల్ అయిపోతుంది, దానిమీద ఏమీ లాభం రావటంలేదు, తొందరగా వాటిని పూర్తి చేయవలెను - అని ప్రజానీకంనుండి వత్తిడి ఎక్కువ వస్తున్నది. కాబట్టి మొదలుపెట్టిన పనులకొరకు బెటర్‌మెంటు కంట్రిబ్యూషన్ తీసుకొనే అధికారం

ప్రభుత్వానికి యీ రోజునలేదు. కనుక, యిపుడు బెటర్ మెంటు కంట్రిబ్యూషన్ తీసుకొనటానికి మూడు తరహా పనులు జరగవలసి వుండాలి. 1. జరిగిపోయిన పనులకు కంట్రిబ్యూషన్ తీసుకోవచ్చును. దానికి శాసనము ఉన్నది. 2. ఇక ముందు మనం చేయబోయే పనికి—దానివి యింకా మొదలుపెట్టలేదు—దానికి బెటర్ మెంటు కంట్రిబ్యూషన్ తీసుకోవచ్చును. కాని పని మొదలుపెట్టి కొంత పని జరిగిన తర్వాత మిగతా పని పూర్తి చేయడానికి బెటర్ మెంటు కంట్రిబ్యూషన్ తీసుకొనటానికి అవకాశంలేదు. ఆ లోటును ఇపుడు దీనిలో తీర్చటం అవుతున్నది. దానికొరకు దీనిలో చేసిన సూచన ఏమిటంటే—మిగతా పని, బాకీవున్న పని, ఎంత పని పూర్తి చేయవలసి వున్నదో, ఆ పనియొక్క విలువ 10 లక్షలకన్నా తక్కువ ఉన్నట్లయితే ఎడ్వాన్స్‌డ్ బెటర్ మెంటు కంట్రిబ్యూషన్ తీసుకోవటం ఉండదు. ఇపుడు—కొంత పని జరిగి, యింకా పని జరగవలసివుండి, ఆ జరగవలసిన పనియొక్క విలువ 10 లక్షలకన్నా ఎక్కువవుంటే, ప్రభుత్వం ఎడ్వాన్స్‌డ్ బెటర్ మెంటు కంట్రిబ్యూషన్ తీసుకోవచ్చును అన్నది ఒకటి. ఆ ఎడ్వాన్స్‌డ్ బెటర్ మెంటు కంట్రిబ్యూషన్ వసూలు చేయటానికి అక్కడ ఉన్నటువంటి ఆయకట్టులోని పట్టేదార్లు నూటికి 66 మంది ఒప్పుకొనటము—మొదటి ఇన్‌స్టాల్మెంటులో మూడూ బై ఐదవ వంతు వారు దాఖలు చేయటము—యివన్నీ జరగవలసి వున్నది. అవన్నీ జరగటానికికూడ—యీ నోటీసులు యివ్వటము; వారి దగ్గరనుండి అబ్జక్షన్సు రావటము, ఆ అబ్జక్షన్సు దాఖలు చేయటానికి ఆ కాలపరిమితి—యివన్నీ చూసుకొంటే చాలా ఎక్కువ కాలం పడుతుంది. ఆ సందర్భంలో కొన్ని సవరణలు చేయబడినవి. ఆ లెంగ్తీ ప్రొసీజర్‌ను తగ్గించటానికి ఒక అమెండ్ మెంటు తీసుకురాబడింది. ఎందుకంటె పని తొందరగా కావాలి. ప్రజలయొక్క అవసరం కొరకు, ప్రజలయొక్క క్షేమం కొరకు, ప్రజల యొక్క సంపద కొరకు, పని తొందరగా కావలెను కనుక—ప్రజలు కోరుతున్నారు కనుక, యీ ప్రొసీజర్‌ను కూడ షార్టెన్ చేయటానికి ఒక అమెండ్ మెంటు తీసుకు రాబడింది. జరుగుతున్న పనులు—పూర్తి కావలసిన పనియొక్క విలువ 10 లక్షల కంటె యెక్కువ ఉన్నట్లయితే దానికి ఎడ్వాన్స్‌డ్ బెటర్ మెంటు కంట్రిబ్యూషన్ తీసుకొనటానికి ప్రభుత్వానికి అధికారము కలిగియుండుట కొరకు, ఈ కర్మకాండ పూర్తి కావటానికి—ప్రస్తుత ప్రొసీజర్‌లో మార్పు తీసుకువచ్చి ఆ ప్రొసీజర్‌లో ఆ కాలాన్ని తగ్గించటంకోసం. ఆ నోటీసులు ఇవ్వటంలో ఆ అబ్జక్షన్సు పెట్టటానికి ఉన్న టైమ్ లిమిట్ విషయంలో సవరణలుచేస్తూ—యీ బిల్లు తీసుకురాబడింది.

శ్రీ పి. పాలవెల్లి :— అధ్యక్షా, రెవెన్యూమంత్రిగారు ప్రవేశపెట్టిన ఎడ్వాన్స్‌డ్ బెటర్ మెంటు కంట్రిబ్యూషన్ బిల్లును నేను సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్నాను. "ప్రభుత్వం దగ్గర ధనంలేదు; ప్రజల తాలూకు కార్యక్రమాలు చేపట్టటానికి ప్రజలే ముందుకువచ్చి ధనాన్ని యిస్తే వారికి కావలసిన కార్యక్రమాలు మేము చేస్తాము" అనే ధోరణిలో మంత్రిగారు చెప్పారు. ప్రభుత్వం తను న్యాయసమ్మతంగా నిర్వహించవలసిన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చవలసిన బాధ్యతనుండి ఏదో ఒక నెపంతో తప్పించుకోటానికి ప్రయత్నము చేస్తున్నదా అని నాకు అనిపిస్తున్నది.

100 కి 66 మంది రైతులు తమకు యీ పని కావాలని, తాము డబ్బు కట్టటానికి ముందుకు వస్తున్నామని చెప్పి — తమ అంగీకారం తెలియజేసి వారు డబ్బు సమకూర్చి ప్రభుత్వానికి ఇస్తే — అప్పుడు ఆ పని చేపట్టుతామని ప్రభుత్వం భావిస్తున్నది. ఆ విధంగా పని చేపట్టటం సాధ్యమా అని అడుగుతున్నాను. వారందరిని సమకూర్చి వారినుండి డబ్బు తీసుకొనటానికి ఏండ్లు పూండ్లు గడిచిపోతాయి. ఆ పనులు కావు. ఎవరన్నా ప్రజలు మాకు పనులు జరగటంలేదేమని అడిగితే — మీరెవరూ ముందుకు రాలేదు; మీరు మాకు ధనసహాయం చేయలేదు; మేము ఏమి చేస్తాము — అని వారి మీద నెపం వేయటానికే ఈ బిల్లు పనికివస్తుంది. ఈ విధంగా ప్రభుత్వం రైతాంగం పట్ల చిన్నచూపు చూస్తున్నదని మేము అభిప్రాయపడవలసి వస్తున్నది. గ్రామీణ ప్రజలు మాకు స్కూలు కావాలంటే — నీవు ఏమి విరాళమిస్తావు అని ప్రభుత్వం అడుగుతున్నది. మాకు రోడ్ కావాలంటే — నీ వంతు ఏమి యిస్తావు అని అడుగుతున్నది. ఈ రకంగా గ్రామాలలో కావలసిన పాఠశాలలుగాని, బావికిగాని, రోడ్డుగాని దేనికయినాసరే — ప్రజలను మీ కంట్రిబ్యూషన్ ఎంత ఇస్తారని ప్రభుత్వం అడుగుతున్నది. ప్రభుత్వం యెందుకు యీ పక్షపాత వైఖరికి పూనుకొన్నది? ప్రజాహిత కార్యక్రమాలు చేయవలసిన విద్యుక్త ధర్మాన్ని ప్రభుత్వం విస్మరించి ప్రజల దగ్గరనుండి ఆ డబ్బు వసూలు చేస్తున్నారు. అసలే ఇపుడు దేశంలో ఆందోళన ఉంది. అసలే భూమి మీద పన్ను కూడదని ఆందోళన చేస్తున్న సందర్భంలో రైతులకు కావలసిన నీటి వసరులు సౌకర్యాలు కలిగించటానికి రైతులనే డబ్బు ఇమ్మనమని కోరటం సమంజసంగా లేదు. మీరు యీ రోజు ఒక ప్రాజెక్టు కట్టి మెట్ట భూములను మాగాణి భూములుగా మార్చినట్లయితే ఆ భూమిపై మాగాణీ రేటు వసూలు చేస్తున్నారు. ఇంకా నీటి తీరువా వసూలు చేస్తున్నారు. మీరు వాటికి అదనంగా కలిగించిన సౌకర్యాలకు అదనంగా డబ్బు పుచ్చుకొంటున్నారు. అటువంటి పరిస్థితిలో ముందుగా రైతులను డబ్బు ఇవ్వమంటే — అది అన్యాయమని మనవిచేస్తున్నాను. ఇంకొక విషయం. ప్రజల ఆర్థిక పరిస్థితి ఎట్లా వుంది? స్థూలంగా చూస్తే ఎంత వరకు మనం పురోగమించాము? పర్ కాపిటా ఇన్‌కం ఎంత పెరిగింది? ప్రజలు దుర్భరమైన పరిస్థితిలో వున్నారు. ఈ పరిస్థితులలో ప్రజలనుండి ముందుగా ధనం కావాలని కోరడం ఎంత మాత్రం సమంజసంగా లేదని మనవిజేస్తున్నాను. ఏ విధంగా చూసినప్పటికి యీ విధంగా విరాళాలు వసూలు చేయడం మంచిది కాదని మనవిజేస్తున్నాను. ప్రజలకు ఏ కార్యక్రమం చేయాలనుకున్నప్పటికి యిప్పుడే ముందుగా వసూలు చేస్తున్నాం. అంతేగాక, పన్నుల రూపేణా వసూలు చేస్తున్నారు. అప్పుల రూపేణా వసూలు చేస్తున్నారు. ఎలక్ట్రిసిటీ కావాలంటే లోన్ వసూలు చేస్తున్నారు. అట్లాగే నాలుగున్నర పర్సెంట్ లోన్ పెట్టి వసూలు చేస్తున్నారు. ఈ విధంగా అనేక రకాలుగా ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అధికారాన్ని చూపించి, దబాయించి, ప్రజలనుంచి గుంజుతున్నారు. ఈ పరిస్థితులలో యీ బెటర్‌మెంట్ లెవీ అనేది ఎంతవరకు సమంజసమో ఆలోచించాలని కోరుతున్నాను. వీరు యీ రకంగా ఎన్నాళ్లు సాగించదలచుకున్నారు? ప్రక్క రాష్ట్రంలో చూస్తే

వారు భూమి పన్ను రద్దు చేశారు. అటువంటి సౌకర్యాలు కలిగించడానికి బదులు యిక్కడ ప్రజలను యీ విధంగా పీడిస్తున్నారు. ఇది ఏమీ సమంజసమైన విషయం కాదు. ఇది చాలా ప్రమాదకరమైన పద్ధతి. ఏ పని చేయాలన్నా, ప్రజలపై సవతి తల్లి ప్రేమ చూపుతూ—విరాళాల రూపేణా, పన్నుల రూపేణా, లెవీ రూపేణా ప్రజలనుండి అధికంగా పిండేస్తున్నారు. ప్రతి దానికీ షైలాక్ మనస్తత్వం ప్రదర్శిస్తున్నది యీ ప్రభుత్వం. లాండ్ మార్టుగేజ్ బాంక్స్‌వద్ద మేము తనఖాపెట్టి ఆ డబ్బు తీసుకొచ్చి గవర్నమెంటుకు యివ్వాలిట. గవర్నమెంటు ఆరున్నర పర్సెంటు యిస్తుందట. మేము మాత్రం లాండు మార్టుగేజ్ బాంక్‌నుండి పన్నెండున్నర పర్సెంటుకు తీసుకువచ్చి వీరికి ఆరున్నర పర్సెంటుకు యివ్వాలి. ఎక్కువ యింటరెస్టుకు తీసుకువచ్చి, తక్కువ యింటరెస్టుకు యివ్వాలి ఇది షైలాక్ మనస్తత్వం కాక మరేమిటని నేను అడుగుతున్నాను. అంతకంటే కూడా దిగజారిన మనస్తత్వమని చెబుతున్నాను. అనేక రకాలుగా లోన్ స్కీమ్సు తీసుకు వచ్చి పిండేస్తున్నారు. నీటి సరఫరా చేయకుండానే నీటి తీరువ పట్టుకుంటున్నారు. ఈ పరిస్థితులలో యిది ఏ మాత్రం కూడా సమర్థించడానికి వీలు లేదని, ప్రభుత్వం వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—అధ్యక్షా, ప్రభుత్వంవారు ప్రతిపాదించిన యీ బిల్లు ప్రస్తుత పరిస్థితులలో చాలా అవసరమైన బిల్లు అని భావించబడుతున్నది. ఇప్పుడే గౌరవ సభ్యులు చాలా విమర్శ చేశారు. ప్రభుత్వం ఏ పని చేయవలసి వచ్చినప్పటికి, ప్రజలను పీడించి, వారి దగ్గర వసూలు చేస్తేనే గాని చేయడంలేదని వారు విమర్శ చేశారు.

అధ్యక్షా, ప్రజలకు కావలసిన పనులను చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. అయితే, ప్రభుత్వంవద్ద ధనం వున్నప్పుడు, లభ్యం అయినప్పుడు, అన్ని పనులూ చేయడానికి సావకాశం వుంటుంది. అప్పటివాకా మనం గనుక వేచి వుండడానికి అభ్యంతరం లేకపోతే తప్పనిసరిగా అన్ని పనులూ పూర్తి అవుతాయి. కాని, ప్రస్తుతం వున్న టెంపోలో ఎవరూ కూడా ఎక్కువ కాలం వేచి వుండడానికి యిష్ట పడడం లేదు. ప్రతి పని కూడా ముందే కావాలని కోరుతున్నారు. అన్ని పనులు ఒకేసారి కావాలని కోరినప్పుడు, ప్రభుత్వ బొక్కసంలో డబ్బు లేనప్పుడు, మరొక పద్ధతి మనకు కనబడడం లేదు. ఇప్పుడు చాలా ప్రదేశాలలో రైతులు తమవద్ద డబ్బు వుంటే డబ్బు యిచ్చి, లేకపోతే రుణ సహాయం చేసి, ప్రభుత్వానికి డబ్బు అందించి, వారికి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలు చేసుకొనడానికి ముందుకు వస్తున్నారు. అందువలన, ప్రభుత్వం ప్రజల కోరికలను చట్టంద్వారా తీర్చడానికి ప్రయత్నించడంలో లోపమేమీ లేదని నేను భావిస్తున్నాను. ఇప్పుడు మనముందు పెట్టిన యీ బిల్లులో ప్రభుత్వంవారు చెప్పారు—లోగడ జరిగిన జాప్యమును గురించి, చేయవలసిన పనులు సత్వరమే, త్వరగా చేయడానికి యీ బిల్లు వుద్దేశించబడింది అని చెప్పారు. ప్రజలకు సంబంధించిన పనులను వెంటనే పూర్తి చేయడానికి ప్రభుత్వంవద్ద

డబ్బు లేనప్పుడు, ప్రజలముందుకు వచ్చి—గెజటు నోటిఫికేషన్ ద్వారా చేసి, నూటికి అరవై ఆరు మంది అంగీకారం చూపించిన తరువాత, తీసుకోవలసిన చర్యలు కలెక్టరుకు యిచ్చినట్లయితే యింతకంటే త్వరగా పనులు పూర్తి కావడానికి సావకాశం వుంది. ఇటువంటి చర్యను ప్రభుత్వంవారు తీసుకోవాలని నేను కోరుతున్నాను. అంతేగాక, యీ సందర్భంలో నేను ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావలయునను కుంటున్నాను. పది లక్షలకు మించని స్కీమ్సుకు సంబంధించిన వాటిని కూడా యీ ఆక్టు క్రింద కవర్ చేయడానికి చూడాలి. రేపు-రెండు లక్షలు, అయిదు లక్షలతో అయ్యే పనులు గనుక వుంటే 66 మంది రైతులు గనుక ముందుకు వచ్చి యీ పని చేయవలసినదిగా కోరినప్పుడు—ఇది పది లక్షలకు మించలేదు కాబట్టి, చేపట్టడానికి అవకాశం లేదు అని వారు చెప్పకుండా వాటికి సంబంధించి కూడా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అంతేగాక, ఇరవై లక్షల స్కీము వుంటుంది, పదకొండు లక్షలు ఖర్చుపెట్టిన తరువాత ప్రభుత్వం పూర్తి చేయలేని పరిస్థితి ఏర్పడితే, ఆ సమయంలో ప్రజలు ముందుకు వచ్చి సంసిద్ధం తెలిపినప్పుడు దానిని చేపట్టి ఎందుకు చేయరాదో నాకు అర్థం కావడం లేదు. ఈ సవరణ గూర్చి కూడా ఆలోచించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :—అధ్యక్షా, మంత్రిగారు బిల్లును ప్రవేశపెడుతూ మూడు ముఖ్యమైన మాటలను చెప్పారు. అవేమంటే-ప్రభుత్వంవద్ద డబ్బులేదు; సంపద పెరిగినది; ప్రజలు వెంటనే చేయాలని కోరుతున్నారు-కాబట్టి మేము దీనిని తీసుకువస్తున్నాం అన్నారు. ఈనాడు ఆంధ్రదేశంలోని రైతు పంజాబులోని రైతు కంటే ఎక్కువ పన్ను కడుతున్నాడనేది స్పష్టం. రైతుకు వసతులకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుచేసేది చాలాతక్కువగా కనబడుతున్నది. అటువంటప్పుడు మరల రైతులపైన ఇంతపెద్ద టాక్సేషను మేజరు యీ ప్రభుత్వం సరిగా ఆలోచించే చేసింబాలని అడుగుతున్నాను. ప్రజాహిత కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ప్రభుత్వ బాధ్యతకాదా? అట్టి బాధ్యత వున్నప్పుడు మరి ప్రజలమీద భారంవేసి, డబ్బుయిస్తేనే మేము కట్టిస్తాము లేకపోతే లేదనే పరిస్థితి ఎందుకువస్తుంది? రూరల్ క్రెడిట్ సర్వే రిపోర్టు 1961 లో వచ్చింది. ఆ తరువాత రాలేదు. దానిని ఆధారంచేసుకొని చూచినట్లయితే గ్రామసీమలలోవున్న రైతాంగానికి తలఒక్కంటికి 800 నుంచి 1,200 రూపాయల వరకు ఋణభారం వున్నదని తెలుస్తున్నది.

శ్రీ వి. బి. రాజు :—అడ్వాన్సు బెటర్మెంట్ కోసమని 64 లోని అమెండుమెంటు యాక్టులోనే వుంది; అది మొదలుపెట్టబోయే పనులకు. మొదలుపెట్టిన పనులకు పూర్తికావడానికి మిగిలినది 10 లక్షలకంటె ఎక్కువవుంటే అడ్వాన్సు-బెటర్మెంటు కంట్రిబ్యూషను తీసుకోవడం. దీనిని గురించి ఇప్పుడు చరిత్రకుపోతే ఎట్లా?

శ్రీ పి. సుబ్బయ్య :— దీనికి మూలం ఎక్కడవున్నదనేది చూడకుండా ఎట్లా? రోగము, డయాగ్నాసిస్, ట్రీట్ మెంటు ప్రభుత్వానికి పెట్టుబడిదారీ విధానం. అందరి మీదా ఒకేపన్ను పడాలి. మోయగలిగినవారిపైన మోసే పన్నువేసే స్థితిలేదు. సోషలిస్టు పద్ధతి అనేవన్నీ పదేపదే చెప్పేమాటలు. ఆచరణలో సోషలిజమంతా నేతిబీరకాయ లోని నెయ్యి అన్నట్లుగా వుంటుంది. పెరుగుతున్న సంపద దృష్ట్యా అన్నారు, వాస్తవమే. అయితే అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు వేయడంఅంటే భయం, జంకు ఎందుకు? 21 సంవత్సరాల ప్రభుత్వపాలనలో కొంతమంది రైతులు సంపన్న వర్గాలుగా తయారైనాయి. ఈ పంచాయితీరాజ్ ఇన్‌స్టిట్యూషన్సును ఉపయోగించు కొని అధికలాభాలు చేకూర్చుకున్నారు కొంతమంది. వారిదగ్గర డబ్బువుంది, పన్ను ఎందుకు వేయరు? చేయగలిగినదంతా చేసి అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడు తున్నాయి, అట్లా కుంటుపడనిస్తారా లేకపోతే నెరవేరుద్దామా అని చెప్పినట్లయితే అది ఆలోచించవలసిన విషయం అవుతుంది. అసలు యీ ప్రభుత్వం చేయగలిగిన దంతా చేశారా అని ప్రశ్నిస్తున్నాను, లేదు. డబ్బుకావాలి, సులభమైన, వాస్తవమైన మార్గాలు వున్నాయి. ప్రొహిబిషను రద్దుచేయడం విషయం—ఇది స్టాకు రిపిటీషను అయినా వాస్తవమైనది. వింటే భారతమేవినాలి, తింటే గారెలేతినాలి అంటారు భారతం జీవితానికి, రాజకీయానికి, ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా వుంది కాబట్టి భారతం ఎన్నిసార్లుచెప్పినా వింటాము. ప్రొహిబిషను ఫెయిల్ అయింది. రద్దుచేస్తే డబ్బువస్తుంది. కోట్లకొలది రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించడానికి వీలువస్తుంది. అది ఎందుకుచేయరు ? దీనికి గాంధిగారి సిద్ధాంతం అడ్డం వచ్చినట్లయితే ఇంకా తక్కినవి వున్నాయికదా. సేల్సు టాక్సు ఎరియర్సు వున్నాయి. 306 కేసులు ఉన్నాయి. కొన్ని లక్షల రూపాయిల వరకు రావలసివుంది. కొన్ని లక్షల రూపాయలు ఎక్సయిజు ఎరియర్సు రావాలి. అవి ఎందుకు రాబట్టరు ? రాబట్టి, అభివృద్ధి కార్యక్రమాలకు ఎందుకు ఖర్చు చేయరు ? ప్రజలు కోరుతున్నారని యీ బిల్లు తెస్తున్నాము అంటున్నారు. ప్రజలను అప్పీజ్ చేసే చక్కటిమాట చెప్పారు. ప్రజాప్రతినిధులను యిరుకులోపెట్టి ప్రజలను కవ్వింపు చేసేపద్ధతి మినహా చేస్తున్నది ఏమిటి? స్వతంత్రం వచ్చాకకూడ పనులు జరగడం లేదని. తమ పనులు చేయించుకోడానికి రైతులు కుతూహల పడుతున్నారు. కాని ప్రభుత్వంవారు రైతుల ఆ కోరికను తీసుకొని పన్నులు వేస్తామంటే లాభంలేదు. దీనివల్ల అభివృద్ధిని కృంగదీయడమే అవుతుంది, ప్రభుత్వానిది వ్యాపారసరళి మన స్తత్వం. డబ్బుయిస్తే పని చేస్తామంటున్నది. సినిమా ప్రొడ్యూసరులకు ప్రభుత్వానికీ ఏమి తేడా అని ప్రశ్నిస్తున్నాను. రైతులను మీరు వృద్ధికావాలి, లాభపడాలి కాబట్టి డబ్బు యివ్వండి మేము పనులు చేస్తామనే మనస్తత్వమేనా ? ఇదేనా ప్రభుత్వం వ్యవహరించవలసిన తీరు ? ప్రభుత్వానికీ వ్యాపార మనస్తత్వానికీ భేదం లేదా ? అసలు రైతుఅంతే ప్రభుత్వదృష్టిలో ఎవరు ? ఎకరంవున్న రైతా, బంజరుభూములు చేసుకొనే రైతా, పది ఎకరాలలోపల వున్న రైతా ? రాయలసీమ, తెలంగాణా సర్కారుజిల్లాలలోని మెట్టప్రాంతాలలో 5-10 ఎకరాలుండే రైతు రైతేనా ? అతని

పైన కూడా పన్నుభారం వేయడానికి పూనుకోవడం న్యాయమా? రాయలసీమలో పులివెందల కాలవగురించి తీవ్రమైన ఆందోళనలు చేస్తున్నారు. అది వెనుకబడిన ప్రాంతం, నీటివనరులు లేవు, ఎప్పుడూకూడ వర్షాలమీదనే ఆధారపడివుంటున్నారు. వారు కాలవ కావాలని గగ్గోలు పెడుతున్నారు. 300 రు.లు అడ్వాన్సు బెటర్మెంటు యిస్తే తప్ప మేము ఆ కాలవ తీసుకోము అని చెబుతున్నారు. నిన్న మంత్రిగారు వర్షాలమీద ఆధారపడవలసిన అవసరంలేదు, ఏడి లాభంకూడ లేదని చెప్పారు. వాస్తవమే, ఒప్పుకుంటాను. భూమినుంచి తీసుకువచ్చే నీటిపైన ఆధారపడాలని అన్నారు అదికూడ ఒప్పుకుంటాను. కాని అడ్వాన్సు బెటర్మెంటు యిస్తే తప్ప యీ కార్యక్రమాలు కావు అని చెప్పేసరికి గుండె చల్లబడింది. కరువుతో బాధపడే ప్రజలనుంచి కూడ అడ్వాన్సు బెటర్మెంటు వసూలుచేయాలంటే రైతాంగాన్ని, చిన్న రైతులను కష్టాలపాలు చేయడమేకదా అంతేతప్ప వారిని బాగుచేయడానికి పూనుకున్నవారము కాదని మనవిచేస్తూ, యీ పన్ను వేయడమును విరమించుకొని, ఆ కార్యక్రమాలు ఇంతకంటె వేగంగా చేయడానికి వున్న మార్గాలను గురించి ప్రభుత్వం ఆలోచించాలని, యీ పెట్టుబడిదారీ విధానంలో మార్పు తేవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. పి. నాగిరెడ్డి (మైదుకూరు) :— అధ్యక్షా, నీటిపారుదల ప్రాజెక్టుల క్రింద అభివృద్ధి పన్ను గురించి సవరణ రివెన్యూ మంత్రిగారు తెచ్చారు. చాలా సంతోషం. సవరణ మంచిదే. పన్నులు లేకపోతే ప్రభుత్వం నడవడం కష్టం. రైతు అభివృద్ధి కావాలన్నప్పుడు పన్నువేయడం మంచిదే. కె.సి. కెనాల్ స్కీము సుమారు 100 సంవత్సరాల క్రితం బ్రిటిషు ప్రభుత్వం ఉండగా తయారైనది. అనాది నుంచి రైతులు సాగు చేసుకుంటున్నారు. ఈనాడు వారిపై అభివృద్ధి పన్నువేయడం ఎంతవరకు సబబు అని నేను అడుగుతున్నాను. 100 సంవత్సరాల క్రితం నుంచి పారుతూఉన్న ప్రాజెక్టుల క్రిందకూడా రైతులు అభివృద్ధి పన్ను కట్టాలని నోటీసులు ఇవ్వడంతో రైతులు చాలా ఆందోళనకరంగా ఉన్నారు. ఈ విషయం రివెన్యూ మంత్రిగారి దృష్టికి తెచ్చాము. కె సి. కెనాలును ఇటీవల కొంత మరమ్మత్తు చేసారు. రెండుమూడు కోట్లు ఖర్చుచేసారు. దీనిపై పన్ను వేస్తున్నాం అంటున్నారు. ఈ అభివృద్ధి మూలంగా క్రొత్తగా సాగులోనికి వచ్చిన భూములపై అభివృద్ధి పన్నువేస్తే వేయవచ్చు. అంతేకాని అనాదిగా తరిగాఉన్న భూములపై వేయడం అన్యాయం. అభివృద్ధి చేసిననాటినుంచి క్రొత్తగా ఏ భూములైనా సాగులోనికి వచ్చినట్లయితే వాటి విలువ హెచ్చింది కాబట్టి వాటిపై అభివృద్ధి పన్ను వేయవచ్చును. మీరు అభివృద్ధి చేసినా చేయకపోయినా పారుతుండే అనాదిగా ఉన్న భూములపై వేయడం అన్యాయం. కడప, కర్నూలు ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలు. కె. సి. కెనాలు ఒక్కటే ఆధారం. రైతులు ఇరుకార్లు పండిస్తున్నారు. కాని సన్నకారు రైతులకు కష్టంగా ఉన్నది నిజంగా అభివృద్ధి ఉన్నప్పుడు, రు. 1,000 ల భూమి రు. 4,000 లు అవుతుంది కనుక పన్ను కట్టుకోడానికి రైతుకూడా ఇష్టపడతాడు. వేసేదానిలో కొంత న్యాయం ఉండాలి. ఈ విషయం సర్దుబాటు చేయకపోతే చాలా ఆందోళనగా ఉంది. మైదుకూరు నియోజకవర్గం పూర్తిగా కె.సి. కెనాలు క్రింద ఉంది. చాలామంది రైతులు

భయపడుతున్నారు. ఈ సంవత్సరం ఐదింతలు పెనాల్టీలు వేస్తున్నారు. బంజర్లు సాగుచేస్తుంటే పర్మిషను తీసుకోలేదని పెనాల్టీలు వేస్తున్నారు. 20, 30 సంవత్సరాలుగా సాగు చేస్తున్నారు ఇదేమి న్యాయం ? దీనికి ఒక ప్రక్క పి. డబ్ల్యు. డి వారు, మరొకప్రక్క రెవెన్యూ వారు. రెవెన్యూ వారి అవకతవకలు ఇంతింతని చెప్పడానికి లేదు. కె సి. కెనాలు క్రింద రైతులు పండించటం తప్పా ? కరెంటు వల్లనో, వర్షాధారం వల్లనో ఊటవల్లనో పండిస్తున్నాడు. స్లూయిస్ క్రింద 100 ఎకరాలుంటే 400 ఎకరాలు పండిస్తున్నాడు. పెనాల్టీలు ఇంతింత వేస్తే రైతు పండించడం మానుకుంటే ప్రభుత్వం ఏమికావాలి ? ఎంత పంట పండుతోంది, దేశానికి ఎంత మేలు ఉంది ? ప్రభుత్వానికి ఎంత టాక్సు వస్తుంది ? ఈ విషయాలన్నిటిలోను రైతుకు నొప్పి కలుగకుండా చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :—అధ్యక్షా, ఈ బిల్లును సూత్రప్రాయంగా చూస్తే ప్రభుత్వం ఎంతసేపటికి మీరు ఏదైనా డబ్బుయిస్తే మేము ముందుకువస్తాము. లేకపోతే మాకు సంబంధం లేదు అనే పరిస్థితిగా ఉన్నది. ప్రతిదానికి ప్రజలు డబ్బు ఇస్తే ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమం ఏమిటి ? మన రాష్ట్రంలోని రైతుల యొక్క తదితర ప్రజలయొక్క ఆర్థికపరిస్థితులు ఎంత హీనంగా ఉన్నాయో గమనించకుండా అభివృద్ధి పన్ను వేసి ఏదో పని చేస్తామని చెప్పడం న్యాయమా అనేది గమనించాలి. భూమిమీద పన్ను వసూలు చేస్తున్నారు. భూమిమీద పన్ను వసూలు చేస్తున్నప్పుడు మిగతా వసతులు సౌకర్యాలు రైతులకు కలిగించవలసిన ప్రధానబాధ్యత ప్రభుత్వానిదే. వివాహం చేసుకుంటారు. ఆనాడు కొద్దోగొప్పో కట్నం తీసుకుంటారు. ప్రతిదానికి కుంకుమ కావాలన్నా, పసుపు కావాలన్నా, కడుపులో నొప్పి అన్నా పుట్టింటికి పోయి తెచ్చుకోవాలంటే ఎట్లా ఉంటుంది ? ప్రభుత్వం రైలు వేస్తాము, ఏదో పెడతాము, వీటన్నింటికి డబ్బు తేవాలంటే వారే చేసుకోవచ్చును. ప్రభుత్వం ఎందుకు ? ఇది సిద్ధాంత రీత్యా న్యాయమైనది కాదు. లోగడ ఉంటే ప్రభుత్వాలుకూడా రాజుల కాలంలోకూడా యింత భాగం అని తీసుకొన్నారు కాని ప్రతి దానికి తీసుకోలేదు. జమీందారుల హయాంలో రాజుగారికి తెలుసును పిల్లి పమర్త ఆడిందంటే పన్ను తీసుకొనేవారు. జమీందారు చచ్చిపోయారంటే పన్ను తీసుకొనేవాడు, పిల్లలు కలిగినా పన్నులు వసూలు చేసేవారు. రకరకాల పన్నులు పెట్టి వారికాలం వెళ్ళబుచ్చుకుని కాలగర్భంలో కలిసిపోయారు. ఆ విధముగా పనికిరాని రకరకాల పన్నులు విధించినందువల్లనే వారు పోయారు. మన ప్రభుత్వం కూడా జమీందారుల పద్ధతి బాగులేదని రద్దు చేసినటువంటి ప్రభుత్వం రకరకాల పన్నులు వేయడం సిద్ధాంతరీత్యా చాలా అన్యాయమైన విషయం. ఇతర రాష్ట్రాలలో ఉదాహరణకు భాక్రానంగల్ తీసుకోండి. ప్రాజెక్టు అంతా పూర్తి అయిన తరువాత బెటర్మెంటు లెవీ వసూలు చేశారు. కాని కాస్త మొదలుపెట్టిన తరువాత మంత్రి దండలు వేయించుకోడానికి శంకుస్థాపన బండవేసుకుని కార్యక్రమం చేయడానికి క్రొత్త పన్నులు యిస్తేనేగాని చేయడానికి వీలులేదని బాధపెడితే చాలా అన్యాయమైన విషయమని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా 10 లక్షల రూపాయలు పైబడిన పనులకు

రైతులు 66% ఒప్పుకుంటేనే చేయబడుతుందని లేకపోతే చేయడానికి వీలులేదంటారు. ఒకరికొకరికి పోటీపెట్టి మీరు యిస్తేనే చేస్తామనడంవల్ల వెనుకబడిన ప్రాంతాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందో లేదో గమనించాలి. ఎలక్ట్రిసిటీ విషయంలో చూడండి. అప్పులుగాని కంట్రిబ్యూషన్లుగాని యిచ్చినటువంటి వారికే చేస్తామనడం వల్ల ఆర్థికంగా బాగా ఉన్నవారికే లాభసాటిగా ఉన్నది. పీకర్ సెక్షన్కి అన్యాయం జరిగింది. ఫ్లాటు రేటు వేస్తామన్నారు. అది అన్యాయం. పాపింగ్ ఎండ్‌లో ఉన్న భూములకు ముందున్న భూములకు, నీరు వచ్చే భూములకు, నీరు రాని భూములకు ఒకే పద్ధతిలో వేయడం అన్యాయం. భూసారాన్నిబట్టి 30 బస్తాలు పండేదానికి 5 బస్తాలు పండేదానికి అన్నింటికీ మీరు ప్రకటించిన పద్ధతి ప్రకారం ఒకటే సూత్రం అన్వయించినట్లయితే అంతకంటె అన్యాయం వేరొకటి ఉండదని గవర్నమెంటు గమనించాలి. అందువల్ల యిలాంటి పరిస్థితులలో ప్రభుత్వం ఏదయినాసరే ఎక్కడైనా చిన్నచిన్నవి చేసుకొనడానికి 55 వ సంవత్సరపు చట్టం ప్రకారం, 59 వ సంవత్సరపు చట్టం ప్రకారం 64 వ సంవత్సరపు చట్ట ప్రకారం అవకాశం ఉంది. ఇదివరకు మొదలు పెట్టినటువంటివి పూర్తి చేయడానికేగాని క్రొత్తగా మొదలుపెట్టడానికి అవకాశం లేదనే విషయాన్ని గమనించాలి. అయితే ప్రభుత్వం న్యాయంగా రాబట్టుకోవలసిన వారివద్ద నుంచి రాబట్టుకోవలసినదిపోగా సుబ్బయ్యగారు చెప్పినట్లు సేల్సుటాక్సు సరిగా వసూలు చేయడం లేదు. జమీందారుల విషయంలో వారికి కోటి రూపాయలు ఉచితమే కాకుండా కంపెన్సేషను క్రింద లక్షల రూపాయలు యిస్తున్నారు. అందుచేత అవకాశం ఉన్నదగ్గర వసూలు చేయండి. డబ్బు యిస్తేనేగాని పనులు చేయడము అంటే వెనుకబడిన ప్రాంతాలకు అన్యాయం జరుగుతుంది. ఇలాంటి పద్ధతి మానుకుని రాబట్టుకొనవలసిన వారినుండి రాబట్టుకుని ఆ డబ్బుతో యిలాంటి కార్యక్రమాలు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—అధ్యక్షా. ఈ బిల్లు గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి రైతాంగానికి చాలా భారంతో కూడినటువంటిదనడంలో సందేహం లేదు. ఒరిజినలు 1955 వ సంవత్సరం చట్టం రైతాంగం మీద భారం మోపేది అయితే యివ్వాళ అమెండింగ్ అక్టు ద్వారా మరింత భారాన్ని మోపడం స్పష్టంగా కనిపిస్తున్నది. మంత్రిగారు చెప్పిన రిపోర్టు ప్రకారమే యిదివరకు 1955 అక్టు ప్రకారం తరువాత ప్రారంభించినటువంటి పనులలోనే చాలా దిగబడిపోయాయి, వాటిని సంతృప్తికరంగా పూర్తిచేయడానికి 10 లక్షలు మినిమం పెట్టుకుని పైబడిన దానికి బెటర్మెంటు లెవీ వేయవలసిన అవసరం ఉందని చెప్పడం జరిగింది. అయితే యివ్వాళ రైతాంగం యొక్క ఆర్థిక పరిస్థితి చూసినప్పుడు సహజంగానే ఏటాక్సు వేసినా డైరెక్టుగా గాని అన్ని విధాలా సామాన్య రైతాంగం మీదపడి వారి పరిస్థితి రానురాను దిగజారిపోతున్న విషయం తెలుసు. తెలిసి ఉండే కూడా తాము చేపట్టిన పనులు పూర్తిచేయడానికి బాధ్యత లేదంటూ రైతాంగం డబ్బు యిస్తే పూర్తిచేయడం జరుగుతుందని అనే వైఖరి రైతాంగాన్ని నిర్లక్ష్యం చేసే వైఖరి తప్ప మరొకటికాదు. అనేక రకాలుగా ఉత్పత్తి చేస్తున్న రైతాంగాన్ని మరింత దెబ్బ కొట్టే చర్యతప్ప మరొకటి కాదు. పాత చట్టంలో

ఉంది. 66 % రైతుల అనుమతి ఉంటే అడ్వాన్సు బెటర్మెంటు లెవీ వేయవచ్చును అన్నారు. కాని ఆచరణలో ఎలా అనుమతిని సేకరిస్తారనే దానిలో యిబ్బందులు రావచ్చు. ఇదంతా తంతు తప్ప మరొకటి కాదు నూటికి 66 మంది యిస్తున్నారా అంటే ఒక ఉదాహరణ చెబితే సరిపోతుందనుకుంటాను. ఇవ్వాళ గోదావరి ప్రాంతంలో బారేజి నిమిత్తం అడ్వాన్సు బెటర్మెంటు లెవీ పాత ఆక్టు ప్రకారం వేశామన్నారు. వాస్తవానికి గ్రామంలో అత్యధిక సంఖ్యాకులకు రైతాంగానికి తెలియదు. 66% రైతాంగం అనుమతి కావాలి కాబట్టి రైతులకు తెలియకుండా విలేజి లెవెల్ వర్కర్సు, గ్రామాధికారులు విషయం చెప్పకుండా ఏవో కాగితాలు పెట్టుకుని వరుసగా సంతకాల కార్యక్రమం జరిగింది. గోదావరి బారేజీ వచ్చిన సందర్భంలో రైతులకు నోటీసులు యిస్తున్నారు. ఒక్కొక్క రైతుకు వారి ఆయకట్టు నంబరు వేసి దీనికి పన్ను పడుతుందని నోటీసులు యిస్తున్నారు. ఆ నోటీసులు సక్రమంగా లేవు. బారేజివల్ల ప్రయోజనం పొందని భూములకు కూడా నోటీసులు యివ్వడం జరిగింది, ఆచరణలో రైతాంగానికి తెలియడం లేదు ఇది ఒక రకంగా తంతుగా తయారై సంతకాల కార్యక్రమం జరుగుతుంది. ఇరెగ్యులారిటీస్ జరుగుతాయి. ఆ రకంగా 66 శాతము అనుమతి ఉన్నప్పటికి నైతికంగా గ్రామాలలో ఎవరూ కూడా అనుమతి యివ్వడం లేదు అని స్పష్టంగా అనుభవంద్వారా కనిపిస్తున్నది. నోటీసుల విషయంలో పాతచట్టంలో ప్రతి ఒక్కరికి నోటీసు యివ్వాలని ఉంటే నోటీసు అవసరం లేకుండా టైము సేవ్ చేయడానికి జనరలు ఆర్డరు యిష్యూచేస్తే సరిపోతుందన్నారు. ఇది మరింత దారుణంగా ఉంది. అసలు నోటీసు యివ్వకపోతే అందులోని యిర్రెగ్యులారిటీస్‌గాని అక్రమాలు గాని ఉంటే అప్పీలు చేసుకొనడానికి అవకాశం లేకుండా పోతుంది. ఆ రకంగా ప్రతి ఒక్కరికి నోటీసు యిచ్చే పద్ధతి ఉండాలి తప్ప నోటీసు లేకుండా చేసే పద్ధతి సరియైన పద్ధతి కాదు. ఇవ్వాళ ఎవరిమీద పడుతుందంటే వెనుకబడిన ప్రాంతంలో ప్రాజెక్టులేని ప్రాంతాలలో ముఖ్యంగా ఆ ప్రాంతంలో ఉన్నటువంటి మెట్ట ప్రాంతం సామాన్యరైతాంగం ఈ చట్టం ద్వారా అధికభాగం గురికావడం స్పష్టంగా కనిపిస్తున్నది. కనీసం నా సూచన ఏమిటంటే ఈ చట్టం ఎంత అభివృద్ధి నిరోధక చట్టం అయినప్పటికి కొంతవరకు సామాన్య రైతాంగాన్ని నాలుగు ఎకరాలు. మూడు ఎకరాలు పల్లపు భూములను మెట్టభూములైతే 7-8 ఎకరాల సామాన్య రైతాంగాన్ని ఈ చట్టంనుంచే మినహాయించి ఉంటే కొంతవరకైనా ఒకరకంగా వారికైనా విముక్తి చేయించడానికి అవకాశం ఉంటుంది. అత్యధికభాగం అటువంటి రైతాంగం గురికావడం ఎక్కువభాగం కనిపిస్తుంది. ఈనాడు గ్రామాలలో పరిస్థితి చూస్తే రోడ్డు కావాలన్నా, మంచి నీటి వసతులు కావాలన్నా, ఏ పని కావాలన్నా రైతుల నుండి విరాళం లేకుండా పూర్తి చేయలేని పరిస్థితి వుంది. ప్రతి పనికి రైతులు ఎంతో ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు కాని ప్రభుత్వం సహకారం ఇవ్వటంలేదు. చట్ట రూపంలో రైతుల నెత్తి మీద రుద్దటానికి ప్రభుత్వం ముందుకు వస్తున్నది. మా ప్రాంతంలో ఇర్రిగేషన్ సౌకర్యాలు లేవని రైతులు అయ్యే ఖర్చులో నాలుగోవంతు మేము ఇస్తామని ముందుకు వచ్చి అధికారులతో ఎన్నిసార్లు చెప్పుకొన్నా వారు ఏవో

టెక్నికల్ కారణాలు చెప్పి క్రోసి చేయటం జరుగుతున్నది. రైతులకు ఉత్సాహం లేని పన్నులు మాత్రం అదనంగా వేస్తున్నారు. పన్ను రాబడికి అనేక మార్గాలు వున్నాయి. ఎగ్రికల్చరల్ ఇన్‌కమ్‌టాక్సును ప్రభుత్వం ఎందుకు వేయలేకపోతున్నదో అర్థం కావటం లేదు. నిరుపయోగమైన ప్రొహిబిషన్ వుంది. దానిని తీసివేస్తే 20 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. అయినా దానిని చేయకుండా రైతుల గొంతుకొట్టే పనులు చేసి ఇబ్బంది పెట్టటం చాలా అన్యాయం. కనుక ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా, ఈ బిల్లులో ప్రత్యేకంగా రైతులమీద వేస్తున్న పన్ను అంటూ ఏమీ లేదు. అసలు ఇది పన్ను కాదు. మరి ఎందుకు మన ప్రతిపక్ష సభ్యులు దీనిని వ్యతిరేకిస్తున్నారో బోధ పడటం లేదు. ఇంతకు ముందు బెటర్‌మెంట్ లెవీ వేయటానికి ప్రభుత్వం అధికారం తీసికొన్నది. అవి వసూలు చేసే పద్ధతులు అమలులోకి వచ్చాయి. మన ఏరియాలకు గత 4, 5 సంవత్సరాల నుండి పన్నుల ద్వారా పెంచుకొంటున్నాము అనుకొంటున్నాము కొన్నప్పుడు అభివృద్ధి కార్యక్రమాలకంటే విశేషించి సిబ్బందికి, భవనాలకీ విపరీతంగా ఖర్చు అవుతున్నది. అందువల్లనే సాగించే అనేక మీడియం ప్రాజెక్టులుకాని, చిన్న తరహా ప్రాజెక్టులు కాని ఈ రోజు నిలిపివేయబడ్డాయి. బడ్జెటులో టోకెన్ ప్రొవిజన్ పెట్టటం, దానిని ఆధారం చేసుకొని కొంత పని ప్రారంభించటం, తరువాత డబ్బు లేదనే కారణంతో మధ్యలోనే పని ఆపివేయటం జరుగుతున్నది. ఈ విధంగా కూడ చేసిన పనులలో నష్ట పడటం జరుగుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రైతుల మీద అదనమైన పన్ను మరొకటి విధిస్తున్నారనే అభిప్రాయాన్ని మనం కలిగించటం మంచిది కాదు. ఈ కార్యక్రమాలను నిర్వహించటానికిగాను అధిక వనరులు సమకూర్చటానికి తీసుకువస్తున్న బిల్లు. అదీ గాక 10 లక్షల రూపాయలకు పై పడ్డ పనులకు మాత్రమే వర్తిస్తుంది. అంటే ఎస్టిమేటెడ్ వర్క్ 15 లక్షలు అయితే ప్రభుత్వం ఈ రోజుకు 11 లక్షల work పూర్తి చేసి 4 లక్షల work వుంటే ఇది వర్తించదు. ఇప్పుడు అమల్లోవున్న శాసనం దానికి వర్తిస్తుంది. 10 లక్షల రూపాయల ఏ పని వున్నా దానిని తమ సాధారణమైన ఆర్థిక వనరులలో పూర్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. 10 లక్షల రూపాయల పని దాటి 50 లక్షలు, 60 లక్షలు, 75 లక్షల రూపాయల పని అయితే 50 లక్షల పని అయి యింకా 25 లక్షలు ప్రభుత్వ బొక్కసం నుండి సంపాదించటం సాధ్యం కాని పరిస్థితుల్లో మాత్రమే ఈ బిల్లు వర్తిస్తుంది. ప్రత్యేకంగా ఏటేటా పడే పన్ను కాదు. వాస్తవంగా రైతులు చాలా మంది ముందుకు వస్తున్నారు. నీటి సదుపాయాలు వున్నచోట్ల మూడు పంటలు పండిస్తున్నారు. Latest developed seeds లో 4 మాసాలలో వరి పండిస్తున్నారు. 3 మాసాలలో మినుములు, 4 మాసాలలో పత్తి పండిస్తున్నారు. అభివృద్ధి కాని చోట, అభివృద్ధి చేసుకొనే అవకాశం వున్న చోట రైతులు అవసరమయ్యే వ్యయాన్ని భరించటానికి సిద్ధంగా వున్నామని, తమకు నీటి సౌకర్యం కల్గించమని చెబుతున్నారు. నాది వెనుకబడిన ప్రాంతం, కోస్తా-

ప్రాంతం. సముద్రపు ఒడ్డున పేదలైన జాలరులు వున్నారు. యాదవులు, చిన్న చిన్న కులాలవారు అనేకమంది వున్నారు. వారికి ఒక్క ఎకరం కూడా సాగులో లేదు. రిఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా లోన్స్ ఇప్పించి, నీటి వసరులు కల్పిస్తే భూమి సాగుచేసుకొందామనే ఆలోచనలో వున్నారు. బెటర్‌మెంట్ లెవి ఇవ్వమని, త్రవ్విన కాలువ పూడి పోవాలని, కడుతున్న ప్రాజెక్టు కూలిపోవాలని ఏ రైతూ చెప్పటం లేదు. మనం ప్రతి దానిని వ్యతిరేకించాలని వ్యతిరేకించటం గాక మనకు ప్రయోజన కరమైనదా కాదా అనే విషయం కూడా గమనించాలి. మన ప్లాన్ చూస్తే మన ప్రభుత్వం 200 కోట్లు సమకూర్చవలసి వుంది. మనం ఎంత అడక్కున్నా, ఎన్ని పుస్తకాలు వ్రాసినా మన ప్రణాళిక అమలు జరుగుతుందనే ఆశ కన్పించటం లేదు. ఇటువంటి సమయంలో రైతులే ఐచ్ఛికంగా ముందుకు వస్తున్నారు కాని ప్రభుత్వం ఏమీ ఆశించటం లేదు. రైతుల్లో నూటికి 60 మంది ఐచ్ఛికంగా అంగీకరించటమే గాక 1st instalment లో 60% ప్రభుత్వానికి చెల్లిస్తేనే ప్రభుత్వం రంగంలోకి వస్తుంది. అంతవరకు ప్రభుత్వం రంగంలోనికి రాదు. కనుక రైతుల మీద నిర్బంధంగా అదనమైన పన్నుల భారం రుద్దుతున్నామని అభిప్రాయం కలిగించటం న్యాయం కాదు. రైతుల క్షేమాన్ని, రైతుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని చేసింది ఇది. రైతుల మీద ఆధార పడిన సన్నకారు వృత్తులవారు వున్నారు. నేతవారు, కమ్మరులు, కుమ్మరులు, వడ్రంగులు, హరిజనులు, వ్యవసాయ కూలీలు వున్నారు. రైతులు బాగుపడితేనే వీరందరికిని తిండి వుంటుంది. రైతు ఎండితే వీరంతా ఎండుతారు. ఈ చట్టం అమలు జరగటంలో సాధక బాధకాలు ఏమైనా వుంటే సవరించటానికి కృషి చేయవచ్చు. ప్రధానమైన ఈ సూత్రాన్ని మనం ఐక్యంగా అంగీకరించటం న్యాయం అని మనవి చేస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :— అధ్యక్షా : ఈ రోజు ప్రవేశపెట్టిన ఈ బిల్లును గవర్నమెంటు బిల్లు అనే బదులు కమీషన్ ఏజెంట్సు బిల్ అంటే బాగుంటుంది. ప్రభుత్వం పరిపాలించే బదులు కమీషన్ ఏజెంట్లుగా పని చేస్తున్నారు. డబ్బు వసూలు చేయడం, వాళ్లకు కావలసినది వాళ్లు తీసుకోడం, వాళ్ల అధికారులకు కావలసినంత వరకు జీతాలు యిచ్చుకోవడం, వాళ్లకుపయోగపడేంతవరకు ఉపయోగపరచుకోవడం, తరువాత ప్రజలదగ్గర్నుంచి వసూలు చేయడం, యిదీ జరుగుతున్నదిప్పుడు. ఇది కమిషన్ ఏజెంట్లు చేసేటటువంటి పని. This is a magic wand of our Hon'ble Minister. Every Bill that is introduced has been given a touch of this magic wand and that is why it has got so much of characteristics. By this way of doing things, it gives possible explanations, arguments and possible counter-arguments దీనితో మభ్య పరచడం తప్ప, ప్రజలను, ఇంకేంలేదు. ఈ సందర్భంలో నేనొక చిన్న మనవిచేస్తాను, కాన్స్టిట్యూషన్‌లో ప్రజల దగ్గర్నుంచి పన్నులు కాకుండా కాంట్రిబ్యూషన్స్ వసూలుచేసి ప్రజలను పరిపాలించమని చెప్పి వ్రాసి వుందా? అది యిల్లీగల్ కాదా? మీరనేటటువంటిదేమిటంటే

ఇక్కడ మనం సావరినిటీ స్టేట్ ఆఫ్ దాకీ యీ లెజిస్లేచర్, కాబట్టి మేమెన్నన్నా, ఏమన్నా కూడా శాసనాలు చేస్తామంటారు నేనూ యీ సందర్భంలో యింకొకటి అడగదలచుకున్నాను ; శాసనాలుచేసే అధికారం మనకు వుందనచ్చు గాక, శాసనాలను చేసి మనం వాటిని తరువాత ప్రజలమీద వారి నెత్తిన రుద్దవచ్చు గాక, ప్రజలను బట్టి మనం పరిపాలిస్తున్నామా, లేక మనలను బట్టి ప్రజలు నడుచుకోవాలా ? అనేటటు వంటిది మాత్రం నేను యీ రోజు మీ ముందుంచదలచుకొన్నాను. ప్రజలకు సంబం ధించినంతవరకు యిది వుండినప్పటికీ కూడా దానిని సక్రమంగా, సవ్యంగా ఆలోచించి దానిని ప్రజలముందు వుంచి వారు దానిని ఒప్పుకుంటున్నారా, లేదా ? అది శాసనరీత్యా ఏమైనా చేయాలా ? అనే దృష్టిలో ప్రభుత్వం వుండాలి. దానికిగాను వారంటున్నారు, ఇప్పుడు 65 పర్సెంటు వున్నారు కదా, కాబట్టి ప్రజలందరూ మాతో ఏకీభవిస్తున్నారు అని అంటున్నారు. అట్లాగనే కదా మీరనేది. ఇది 65 పర్సెంటు అనేటటువంటిది ఇది కేవలం నామినల్‌గా దీంట్లో చెప్పబడ్డదేకాని వేరేకాదు. లేకపోయేటట్లయితే ఏ రీతిలో, ఏ పద్ధతిలో మీరు యీ బిల్లు పెడుతున్నారు ? తమ పరిపాలన అసమర్థమంతంగా వున్నందువల్లనే కదా యిది. పరిపాలనా సమర్థత కనుక వున్నట్లయితే, ఏ దేశంలో కాని ఎక్కడ కాని కంట్రిబ్యూషన్స్ యీ మాదిరి వసూలుచేసి పరిపాలించుచున్నటు వంటి ప్రభుత్వాన్ని మీరెవరైనా కాని ఒక్కటి చూపించగలిగినట్లయితే మేము దాసోహం చేస్తాము. అటువంటిది ప్రపంచంలో ఎక్కడాలేదు బహుశః మన ఆంధ్ర రాష్ట్రంలో ఒక్క చోటనే దీనిని కనుగొన్నారు. ఎందువల్లనంటే ఇక్కడ మన ప్రజానీకానికి సంబంధించినంతవరకు చూచినట్లయితే మీ అదృష్టవశాత్తూ ఇక్కడ శాసనసభలో మీకు పూర్తి మెజారిటీ వున్నది. కాబట్టి దీంట్లో ఏదైనా కాని మీకు ఫర్వాలేదు, అనే టటువంటి దృష్టితో జరిగిపోయేటటువంటి పద్ధతిలో దీని గురించి ఆలోచన జరుగు తున్నది. ఇక్కడ ఒక చిన్న మాట చెప్తాను. 65 పర్సెంటు అన్నారే మీరు, అది ఫోర్జరీ చేసేవాళ్లతోనా, ఫోర్జరీ వేలి ముద్రలు వేయిస్తున్నారా ? 65 పర్సెంటు ఒప్పందం అని దేనిని బట్టి మీరు నిర్ణయించగలుగుతారు ? అని అడుగుతున్నాను. మొన్న మా జిల్లాలో సోమశిల ప్రాజెక్టును గురించి మా ఊళ్లో ఒక కాన్ఫరెన్సు జరిగింది. దాంట్లో ఒక్క పదిమంది అధినేతలు చేరారు. వాళ్ళు అందరి తరపునా ఒక హుకుం వేసేశారు. నేను ఈ రోజున ఈ సందర్భంలో అడుగుతున్నాను ; 65 పెర్సెంటు ఒప్పుకొన్నారని మీరు చెప్పేదానికి మీ దగ్గర తాహత్తు వుంది, నలుగురు ఎమ్. ఎల్. ఏ లు చేసేవాళ్లు పెడితే దాంతో అది సరేనా అని అడుగుతున్నాను. లేక పోయినప్పుడు 65 పెర్సెంటు మాకు వున్నటువంటి వాళ్లు ఒప్పుకున్నారు కాబట్టి మేము దానిని నడుపుతున్నామన్నారే ఆ నిర్ణయా నిర్ణయాలు దేనిని బట్టి చేస్తారు ? ఏమైనా దాంట్లో ఇంస్ట్రూమెషన్ వుందా ? లేకపోతే దిక్సూచీ యంత్రం లాంటిది ఏమైనా పెట్టి అది చూస్తున్నారా ? అయితే అది లేనప్పుడు మిగతా 35 పెర్సెంటు కూడా వాళ్లు కూడా ప్రజలైనప్పుడు వాళ్లమీద ఎందుకు దీనిని రుద్దాలి ? మాకు పనిలేదని వాళ్లంటు న్నారు. పనిలేదనేటటువంటి ప్రజలమీద మీరు రుద్దడమేం ? మీరు ఫండమెంటల్ రైట్సు వున్నాయని అనవచ్చు. సుప్రీం కోర్టువారు కూడా ఆ ఫండమెంటల్ రైట్సును

ఎక్స్టెండెడ్ ఆర్ ఎన్‌లార్జ్డ్ అని ఏమో వాళ్లు కూడా వాళ్లకు తోచినటువంటివి వాళ్లు యిప్పుడు చేస్తున్నారు. అవి జరిగిపోతున్నాయి, ఆ విధంగా జరిగిపోయే సందర్భంలో మిగతా 35 పెర్సెంటు ప్రజలు దీనిని మాకు వద్దన్నప్పుడు దానిని వారిపై ఎందుకు రుద్దవలె అని నేనడుగుతున్నాను. ఆ రుద్దేటటువంటి పద్ధతిలో మీరు ఒక ఆర్బిట్రరీ అగ్రెసివ్ యాటిట్యూడ్ అనేది యిది డెవలప్ కావడమున్నది చాలా శోచనీయమైన విషయం. ఈ శాసనసభలో వుంది. పరిపాలించేటటువంటి అధినేతలకు ఈ అగ్రెసివ్ యాటిట్యూడ్ అనేటటువంటిది మాత్రం వుండతగదు. వుంటే మాత్రం దీనివల్ల వచ్చేటటువంటి పరిణామాలు చాలా విపరీతంగా వుంటున్నాయి. అయినా మన హిందూ దేశంలో వుండే ప్రజలు కాబట్టే ఏమయినా, ఏమి చేసినా ఫర్వాలేదు. ఏది చేసినా మన కర్మ అనే దృష్టితో పోతున్నారు. కాబట్టి మన బ్రతుకులన్నీ కూడా జరిగిపోతున్నాయి.

శ్రీ వి. బి. రాజు :—మనది హిందూ దేశం కాదు. భారత దేశం.

శ్రీ ఎ. మాధవరావు :—ఇదే కనుక లేకపోయే సందర్భంలో యింకో చోటే కాని యిటువంటివి జరిగినట్లయితే బహుశః విప్లవం వచ్చి వుండేది. మనం అప్పుడెక్కడ వుంటామో మనకే అర్థం కాదు. I am feeling it now. These Bills are being introduced. They are unmindful of anything.

శ్రీ వి. బి. రాజు :—మాధవరావుగారూ మీరు లాయరు కూడా .

శ్రీ ఎ. మాధవరావు :—అందుకనే చెప్తున్నాను.

శ్రీ వి. బి. రాజు :—1964 వ సంవత్సరంలో ఈ బిల్లు ప్యాసై దాని ప్రకారం అమలు జరుగుచున్నది.

శ్రీ ఎ మాధవరావు :—కాబట్టే 1964 లో యీ బిల్లు ప్యాసైనది, యిప్పుడు ఎమెండుమెంటు వచ్చినది. కాబట్టి ఈ విధంగా అవకాశం వచ్చినప్పుడే ఆర్గ్యూమెంటు చేస్తాం. లేకుంటే ఎందుకు చేస్తాం? ఒక వేళ ఆఖరి పాయింటు ఎంతవరకూ ఉపయోగపడుతుంటే అంతా ఉపయోగపెడతాం. అది ఎడ్వొకేట్ యొక్క లక్షణం కాబట్టి లాస్టు మినిట్ వరకూ చెప్తూ వుంటాము....అందువల్ల నేనూ చెప్తున్నాను. అధ్యక్షా ఒక చిన్న మనవిచేస్తాను, మీరే ఆలోచించండి, యింతకన్నా ఘోరంగా ఏదీ వుండదు.

"Clause 3—Clause 3-A (2)" The draft scheme referred to in sub-section (1) shall, specify the lands under the commandable ayacut of the work which, in the opinion of the Government are capable of being benefited by the completion of such work, the approximate amount of advance betterment contribution payable per acre for each class of such lands and such other particulars as may be prescribed and state that when the owners of not less than sixty-six per cent of such lands express their willingness in writing within the time specified therefor to make such advance betterment contribution towards such work in the case of owners holding not more than five acres of dry lands each.." and

"(5) Where the owners of not less than sixty six per cent of the lands specified in the scheme have not expressed their willingness to pay the advance betterment contribution and where the amount so paid is less than three-fifths of the first instalment of the advance betterment contribution, the Government shall not be bound to commence the execution of the work or to proceed towards the completion of the uncompleted part of stage of the work, as the case may be; and the owners who have paid any advance betterment contribution shall be entitled to the refund of the amount so paid" అంటే ఒప్పందం మీద చెల్లించినటువంటి ఆ కాంట్రాక్టు ప్రకారం అంటే గోష్టిలో మీరు ఒక్కొక్కరికీ చెప్పదలచుకున్నారు. ఇదేనా శైలి? ఇదేనా ప్రభుత్వం పరిపాలించవలసిన శైలి? ఈ రోజు బెటర్‌మెంటు అడిగినప్పుడు మీరు డబ్బు తీసుకున్నారు. కర్మ కాలినటువంటి వాళ్ళెవరో కట్టాలనుకోండి ఆ విధంగా కట్టినప్పుడు మరి మిగతా వాళ్ళు డబ్బు కట్టలేదు. కాబట్టి ప్రభుత్వ అధినేతలుగా వుండే మేం ప్రజలను పరిపాలించేటప్పుడు, యివన్నీ చేసేటటువంటి బాధ్యత మా మీద లేదు, మీరు ఎంతవరకు డబ్బు కట్టారో అంతవరకూ చేశాం, లేకుంటే మీ డబ్బు రిఫండు తీసుకుపొమ్మన్నారు. వడ్డీ ఎవరిస్తారు?

శ్రీ వి. బి. రాజు :— అసలు మీరది ఎట్లా చెప్తున్నారు? అదెక్కడైనా వున్నదా? డబ్బు యివ్వనిచోట మేము ఈ పని చేయమని ఎక్కడైనా వున్నదా?

శ్రీ ఎ. మాధవరావు :— అయితే తమరు చెప్పేది అదేకదా... తమరు చెప్పిన దానికి ఇంగ్లీషు భాషా ప్రయోగం అలాగున్నదండి...తమరు తెలుగులో చెప్పండి....

శ్రీ వి. బి. రాజు :— మాధవరావుగారూ మీరు కాన్స్టిట్యూషనల్ లాయరు కూడా. ఇందులో డబ్బు తీసుకొని పని మొదలు పెట్టవలెనని గవర్నమెంటు మీద బాధ్యత వున్నది. నూటికి 66 మంది ఒప్పుకున్నట్లయితే, three fifths first instalment లో డబ్బు యిచ్చేటట్లయితే గవర్నమెంటు మీద ఒక బాధ్యత వున్నది: ఆ పని మొదలు పెట్టవలెనని, అంతే కాని యింకొక చోట ఓవరికం వున్న ప్రాంతంలో అక్కడ ఏ పనీ చేయకూడదని దీంట్లో ఎక్కడయినా వున్నదా?

శ్రీ ఎ. మాధవరావు :— తమరి దగ్గర వున్నటువంటి knack ఏమిటంటే ... తమరు నేను చెప్తున్నది వదలేసి వేరే యింకొకటి చెప్తున్నారు నేను చెప్పేదేమిటంటే three fifths (3/5 hs) డబ్బు కట్టిన తరువాత అది రిఫండ్ చేసేటటువంటి అవకాశం పెట్టి మేం (కంప్లీటు) complete చేయవలసినటువంటి బాధ్యత మా మీద లేదని యిందులో వుంది.

Sri V. B. Raju :— Where is it ?

Sri A. Madhava Rao :— It is here-"..where the amount so aid is less than three-fifths of the first instalment of the advance

betterment contribution, the Government shall not be bound to commence the execution of the work..'' తరువాత ''ఎడ్వాన్సు అభివృద్ధి విరాళము చెల్లించిననే తప్ప'' అని కూడా వ్రాసినారండి. ఇది కూడా బిల్లులో వ్రాయబడి వున్నది. ''పూర్తి చేయడంవల్ల లాభం పొందే భూములన్నిటి యజమానులు దిగువ నిబంధించిన రీతిగా ఎడ్వాన్సు అభివృద్ధి విరాళమును చెల్లించిననే తప్ప'' అని వున్నది.

శ్రీ వి. బి. రాజు :—కాదు. కాదు. ఇప్పుడు 66 మంది ఒప్పుకొని కంట్రిబ్యూషన్ కనుక ఫస్టు యిన్‌స్టాల్‌మెంటులో యిస్తే పనిచేయవచ్చు. then there is an obligation to do the work. Now there is no provision for incomplete works.

శ్రీ ఎ. మాధవరావు :—అది కాదండి.

శ్రీ సి. వి. కె. రావు :—అడగడం విషయం సరేననుకోండి. You are also demanding money for it.

శ్రీ ఎ. మాధవరావు :—ఇప్పుడు ఒకటున్నది. 3/5 th (three fifth) డబ్బు కట్టినా కట్టేదానిలో కూడా ఏదైనా కొంచెం లోపం కలిగినప్పుడు, ఈ (clauses) క్లాజెస్‌లో నమోదు పరచబడిన ప్రకారము ''మా మీద బాధ్యత లేదు' అని మీరు ఆ డబ్బును వాపస్ చేయడానికే దీనిని యిందులో ఈ విధంగా చెప్పడం జరిగింది. It is regarding Betterment Contribution— "Where the amount so paid is less than three-fifths of the first instalment of the advance betterment contribution, the Government shall not be bound to commence the execution of the work '' కాబట్టి ఇందులో ఇదమిద్ధమని బహుశా ఇది చూస్తూ ఉంటె మనము పరిపాలించడం లేదు. మనము ప్రజలను పరిపాలించడంలో అటువంటి మనస్తత్వంలోనే లోపము ఏర్పడుతున్నది. కాబట్టి ఇది మార్చి తీరాలి. ఎవరైనా కొంతకు కొంత కట్టినప్పుడు, ప్రభుత్వము దానిని తీసుకోదలచినట్లయితే, ఏ సందర్భంలోనైనా దానిని తీసుకొని పూర్తి చేయడానికి ప్రయత్నం చేసి పూర్తి చేయాలి. ఇప్పుడు మీరు చెప్పేదానినిబట్టి చూస్తే, incomplete గా ఉండేటటువంటివి మాకేమీ సంబంధం లేదు. అట్లే వదలి వేస్తాము అనే విధంగా ఉంది. Simply it amounts to that. రెండవది. మొన్న land revenue సందర్భంలో గాని, మిగతాప్పుడు గాని గ్రామాలలో ఏ సందర్భంలోనైనా వారికి notices చేరుతున్నాయా ? అటువంటప్పుడు, అందరూ చదువుకొన్నటువంటివారే ఉంటారని అభిప్రాయపడి, Government Gazette లో వేస్తే, దానిని అంతా పరిశోధన చేసి దానిలో ఉండేవి చెప్పకొంటారు అని మీరు అంటున్నారే ఆది జరిగేదేనా ? ఇది కాకపోతే మేము expedite చేస్తాము, మా దానిలో ఉన్నది కాబట్టి దానిని మామూలుగా court లో affixed అంటారు. అది చేసేసిన పద్ధతిలో పోతుంది అనే దృష్టిలో notices లో చెప్పకుండా ఉండేటటువంటిది ఇది natural justice కే భంగము. శాసనాలు చేసే అధికారాలు మనకు చాలా ఉంటాయి. కావాలంటె ఈ రోజు భార్య పిల్లలతో ఉండకూడదు అనె శాసనం చేసేటటువంటి అధికారము మనకు ఉన్నది. అది చేసేటప్పుడు

మనం ఆలోచన చేసి చేయాలి. ఈ notices అనేటటువంటివి ఇట్లా చేయడంలో మాత్రం చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ప్రజలకు మాత్రం చెప్పు క్రింద తేలు లాగా ఉంది. అన్నిటికంటె ముఖ్యమైన విషయం, మీరు Objects and Reasonsలో ఒకటి వ్రాశారు ఇవి ఇంతకు పూర్తిగాను చేపట్టిన తరువాత, మీకు డబ్బు లేక పోయి నందువల్ల, ఆ గతిలేని సందర్భంలో ఈ బిల్లు పెడుతున్నాము అంటున్నారు. నేను అడుగుతున్నాను. ఈ చట్టమే pass చేయని సందర్భంలో, ఈ G. O లే గాని, ఇవేగాని ఓగతావి inequitable considerations కాదా : ఎప్పుడో మీరు మొదలు పెట్టారు. మొదలు పెట్టేటప్పుడు, ఆ రోజు మీ అభిప్రాయం ఏమిటి. మీ దగ్గర డబ్బు ఉన్నదని, దానిని పూర్తి చేస్తామని మీరు అభిప్రాయపడినారు. అటువంటప్పుడు ఆ అభిప్రాయంతో మొదలు పెట్టినటువంటి ప్రణాళికలన్నీ ఈ రోజు మార్చేటటువంటి మీ మనస్తత్వం ఎందువల్ల రావాలి అని అడుగుతున్నాను. దీనివల్ల వచ్చిన లాభము ఏమిటంటె, ఈ రోజు మీరు retrograde operation చేస్తున్నారు. ఈ శాసనసభ ఉండేటటువంటి పరిస్థితులలో ప్రతి retrograde operation వెనకకు పోయి మళ్ళీ legislation చేయడం, Court కొట్టివేయడం, ఇది పరిపాటి అయిపోయింది. ఇటువంటి విషయాలలో మాత్రం ఎప్పుడు కూడా రాష్ట్ర శాసనసభవారు, వారు కాంగ్రెసు వారు గాని, ఎవరుగాని ఇటువంటి ఉద్దేశ్యంలో, మనస్తత్వంతో పోయేటటువంటి దానిని అరికట్టవలసినటువంటి బాధ్యత మన అందరిమీద ఉన్నది. లేకపోతె ఈ శాసనాలు ఒక బాధ్యతతో కూడినటువంటి శాసనాలు కాదు. మంత్రివర్గము Cabinet లో ఏవైతే decisions తీసుకొంటారో అవి కేవలం వారి ఊహాగానంలో ఉండేటటువంటి ఈ రోజు ఇక్కడ శాసన రూపములో వస్తూ ఉంటె, ప్రజలకు ఇబ్బంది కలుగుతూంది. బహుశా నిన్ననే "Mother India" paper లో చదివి ఉంటారు. మీరు మనకు వచ్చే శాసనాలన్నీ కూడా ఈ రోజు ఎట్లా ఉన్నాయంటె, ప్రజలు కోరిన ప్రకారం మనము చేయడం లేదు మనము కోరిన ప్రకారమే చేస్తున్నాము. నేను ఒకమాట అడుగుతాను. తమరు 65 percent ఉండాలి అన్నారే, ఇప్పుడు ఎక్కడ నుంచీ అయినా representations వచ్చినాయా, ఆ వచ్చినవి మీరు పరిశోధన చేశారా : అది రాష్ట్ర శాసనసభలో Table మీద పెట్టారా ? మీరు చెప్పేటటువంటివన్నీ కూడా మామూలుగా వస్తూ ఉంటాయి. representations, మీకు వచ్చిన representations లో 65 percent ఉన్నాయా, ఇది ఏ విధంగామీరు తర్జనభర్జన చేశారు. ఏ విధంగా దీనిని ఆలోచించారో చెప్పండి. అది చెప్పితేనే, దానిలో ఉండేటటువంటి భావము తెలుస్తుంది. కాబట్టి రాష్ట్ర శాసనసభలో శాసనాలు చేసే టప్పుడు ప్రజలమీద దీని ప్రభావము ఎలా ఉంటుందని మనము ఆలోచించి చేయక పోతే, ప్రజలకు దీనివల్ల ఏమి ప్రయోజనం ? నాగిరెడ్డిగారు చెప్పినదాంట్లో ఒకటి నాకు సంతోషము. రాష్ట్ర పరిపాలన చేసేవారు ప్రతి ఒక్కరూ, వాళ్ళపార్టీకి ఉపయోగపడుతూ ఉంటారు అని. అది correct. మీరుచేసే శాసనాలన్నీ అవక తవకలు చేస్తారు. దానివలన వచ్చే ప్రభావం. ప్రజలలో ఆందోళన కలుగుతుంది. వెంటనే వారు నాగిరెడ్డిగారి దగ్గర ఉంటారు. దాంట్లో తప్పేమి ఉన్నది. అందువల్ల

ఒకవేళ శాసనసభలో మీకు power ఉన్నప్పటికీ, దానిని మార్చి తగురీత్యా ప్రజలకు ఉపయోగపడేటట్లు చూడండి.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) :—అధ్యక్షా, గౌరవనీయమంత్రి వర్యులు 4 సంవత్సరాలు అయిన తరువాతనైనాసరే ఇంత చక్కని ప్రయోజనకరమైనటువంటి ఈ బిల్లును తీసుకురావడం చాలా ముదావహం. నిన్న రివిన్యూమంత్రి గారు ఈ drought విషయంలో చెప్పినటువంటి ఒక చిన్న సందర్భం ఒకటి ఉన్నది. అది పద నిర్వచనం. నీరు లేనందువల్ల కరువు, కరువు నివారణ చేయడానికి నీరు అనేటటువంటిది ఒక ప్రముఖమైనటువంటి subject ఇది సమస్య, సమస్యాపూరణము. కరువు నివారణకు కావలసినది ఏది, నీరు. నీరువలన కరువు నివారణ జరుగును. మంచిది....ఆయితే ఈ నివారణకు తగినటువంటి ప్రాతిపదిక, అది బహుళంగా, చాలా శాశ్వత ప్రయోజనకారిగా ఉండాలి. దానికోసం చాలా ప్రముఖమైనటువంటి వారు, ఎంతో పరిజ్ఞానం ఉండి, అనుభవం ఉండి, చాలా తెలిసినటువంటి పెద్దలు అంతాకూడా దీనికి శాశ్వత పరిష్కారం ఎట్లా చేయాలి అనేటటువంటి విషయాన్ని కూలంకషంగా చర్చించారు. ఏ జిల్లాలో ఉన్నటువంటి మెట్ట, పల్లపు ప్రాంతము, నాటికి ఈనాటికి ఉన్నటువంటి నీటి సదుపాయముల వివరములు, ఏదైనా ప్రాజెక్టు ద్వారా సమకూరేటటువంటి భూభాగం, దాని స్వభావము, ఆ ప్రాంతము యొక్క లెక్కలు, లేదా గొట్టపు బావులు, తద్వారా ఏయే ప్రాంతాలకు ఎట్లాంటి శాశ్వత పరిష్కారాన్ని కలిగించగలము అనేటటువంటి విషయాన్ని ప్రతిజిల్లా P.W.D. అధికారులు అనండి, ఇంకా అనుభవములో ఉన్నటువంటి Agricultural Officers అనండి, మరి అక్కడ ఉన్నటువంటి కలెక్టరుగారు, శాసనసభ్యులు మరి ఇంకా పంచాయితీ, జిల్లాపరిషత్తు మొదలైనటువంటి వారితో సమావేశపరచి అక్కడ ఉన్నటువంటి ప్రస్తుత అవసరాలను కూలంకషంగా చర్చించి తద్వారా కార్యక్రమానికి పూనుకోవడం మొదటి subject అని నా సంకల్పము. అయితే, ఏమి ఖర్చుచేసినా తాత్కాలిక ఉపయోగానికి మాత్రమే కాకుండా, శాశ్వత పరిష్కార మార్గంకోసం ఒక రూపాయికి 10 రూపాయలు ఖర్చుపెట్టినా సరే చాలా సంతోషము అట్లాంటి సందర్భంలో మరి సోదరమిత్రులు కొంతమంది ఇదిచాలా అభివృద్ధి నిరోధకమైన చర్య, ప్రజలనెత్తి మీద ఏదో రుద్దుతున్నారు అంటున్నారు. కారణం ఏమిటి, ఎందుకు రుద్దుతున్నారు అనేటటువంటి సమస్యను పరిశీలిస్తే, ఎవరికైతే నీరు బాగాఉండి, బాగా పంటలు పండుతున్నాయో, అటువంటి వారు ఈ వాక్యాన్ని చెప్పుతున్నారే తప్ప, ఇతరులుకాదు. ఎవరిమీద గాని బలవంతంచేసి ఈ కార్యక్రమం చేయకపోతే, మిపైన ప్రత్యేకమైనటువంటి అధికారాన్ని చలాయిస్తానని ఏమైనా చెప్పారా, లేదే నూటికి 66 మంది ఒక స్కీముకు ఒప్పుకొనిన తరువాతనే, వారు కోరినమీదటే, ప్రభుత్వము ఈవిధంగా దీనికి మీరు betterment tax ఇవ్వగలిగితే మేము సిద్ధంగా ఉన్నామని చెప్పినప్పుడు, ఆ రైతులు అనాదినుండి ఎన్నో సంవత్సరాల నుంచి మహా కరువుకాటకాలకు, ఇబ్బందులకు గురిఅయి వాళ్ళ లెక్కలు వేసుకొని, కనీసం 1 సంవత్సరానికి ఒక ఎకరానికి బస్తా ధాన్యం ఖరీదు ఇచ్చి ఈ ప్రాజెక్టును కట్టుకొన్నాము అంటె, మనకు శాశ్వత పరిష్కారమార్గం ఏర్పడుతుంది. మన తరువాత మన పిల్లలు, పరంపరంగా వచ్చే

వారందరుకూడా ఈ అభివృద్ధికరమైన కార్యక్రమంతో లక్షణంగా ఉండవచ్చునని చెప్పి వారి అభిలాషను తెలియజేసిన మీదటనేగదా ఈ కార్యక్రమం రావడం. అయితే ఒకటి అడగవచ్చును మొదట ఇది ప్రభుత్వము కొట్టేసి తరువాత water tax వసూలు చేయరాదా అని. చాలా సంతోషము. అయితే ప్రభుత్వముచేసే కార్యక్రమాలలో, మరి ఆంధ్రదేశములో ఉన్నటువంటి ప్రాజెక్టులకు, సిబ్బంది అవసరాలకు కావలసినటువంటి ధనాన్ని పూర్తిగా ఖర్చు చెయగలిగిన స్తోమత ప్రభుత్వానికి లేదు అనేటటువంటి విషయంకూడా మనకు తెలిసినదే. అందుచేత ఇట్లాంటి పరిస్థితులు వచ్చినప్పుడు, ఇదేమీ తప్పుకాదు. కాని ఎవరైనాగాని ఇట్లాంటివి మీరు చేయరాదు అని అభ్యంతరం పెడితేమాత్రం, ఏదో అనాదినుంచి కరువుతో సతమతమవుతూ ఉండేటటువంటి ప్రజలకు మాత్రం అది వారి అభివృద్ధి నిరోధకచర్య కాగలదు అనేటటువంటిది మాత్రం సత్యం. ఒకటి betterment tax తీసుకొని ఆ ఇచ్చేటటువంటి సహాయాలు కరువు అనుభవించేటటువంటి పేద రైతాంగానికి priority ఇచ్చి వారికోర్కెలు తీర్చడం సమంజసం ఏమో. తరువాత నాది ఒక చిన్న సంకల్పం ఉంది. ఉదాహరణకు చెప్పాలంటే, ఏలూరు రిజర్వాయరు కార్యక్రమం తీసుకోవాలి అనే సంకల్పం ఉన్నది, మంచిది. దానికోసం రైతాంగం దగ్గరకు పోయాము. దానికి ప్రభుత్వము ఇచ్చినటువంటి సలహాలు, అక్కడ ఉన్నటువంటి పెద్దలు ఇచ్చినటువంటి సలహాలు అన్నీకూడా వారికి చెప్పి వారిని ఆమోదింపచేశాము. అయితే ఇప్పుడుకూడా చాలామంది, నూటికి 60 మంది, 70 మంది సంతకాలుకూడా పెట్టి ఉన్నారు. అయితే Gazetted publication కావాలి, మరి తద్వారా ఈ విషయాలన్నీ పూర్తిచేసిన తరువాత, మీరు betterment tax కట్టండి అనేటటువంటి మాట రావాలి, ఇవన్నీ చేసేటప్పటికి, ఆరు మాసాలో, సంవత్సరమో పట్టేటటువంటి పరిస్థితి వచ్చేటట్లు కన్పడుతుంది. అలా కాకుండా, ఏ కార్యక్రమం తీసుకోడానికి మేము సిద్ధంగా ఉన్నాము. అని ప్రభుత్వము ప్రకటించారో ఆ మాటమాత్రం అమలుజరిపే విధంగా ఆచరించేటటువంటి పరిస్థితులలో కార్యక్రమం జరగాలి. అయితే ఇది ఎన్నో సంవత్సరాలు పడుతుంది. మళ్ళీ పంచవర్ష ప్రణాళికలేవో కొన్ని జరిగిన తర్వాత యీ కార్యక్రమం తీసుకొంటామనేది మాత్రం — ఇది ఊరికే ఊసుపోకు చెప్పుకొనే విషయంగా మాత్రం ప్రజలు తీసుకొంటారనేభయం ఉంది. మీరు ఒక స్కీము తీసుకువచ్చారు. మంచిదే, మేము ఏకీభవిస్తున్నాము. అయితే మంత్రిగారు సవరణ చేయవలసిన విషయాలు రెండు మూడు ఉన్నవి. మేము చాలా కష్టంలో ఉన్నాము. మీరు చేసే నిర్ణయానికి మేము బద్ధులమై ఉన్నాము. తొందరగా మా స్కీము తీసుకోండి — అని చెప్పినపుడు దానివి మీరు ఆలస్యం చేస్తే మాత్రం — అక్కడ కరువు తప్పక పోయేను: ఇక్కడ ఇబ్బందులు తప్పక పోయేను. కాబట్టి మీరు చేసేది తొందరగా చేయటానికి ప్రయత్నించండి. ఏది అన్నామో అది తొందరగా అచరణలోకి వచ్చేటట్లు చూడాలి. ఐదు వంతులలో మూడు వంతులు మొదటి వాయిదాలో కటాలి అనే మాట ఇందులో పొందుపర్చి ఉంది. అట్లా కాదు. 100 కి 60 రు.లు మొదటి వాయిదాలో కతే

పద్ధతి రైతుకు కష్టమయ్యే విధంగా ఉంది. ఐదు సమాన భాగాలలో మొదటి వాయిదాకు తమయొక్క ఐదవవంతు కట్టటానికి అంగీకరించాలి. అంతా మొదటి వాయిదాలో కట్టే రైతులకు 10 శాతం బెనిఫిట్ ఇచ్చారు. సంతోషమే. కాని పది, పన్నెండు సంవత్సరాలనుండి కరువుతో సతమతమవుతూ ఏలేరు రిజర్వాయర్ క్రింద పిఠాపురం, పెద్దాపురం, ప్రత్తిపాడు తుని తాలుకాలలోని మెట్ట రైతాంగం యీ నీరుకోసం అంగలుచాచి కూర్చున్నారు. బహుపేదతనంతో కష్టాలు అనుభవిస్తూ దిక్కుతోచక ఉన్నటువంటి యీ పేద రైతాంగానికి కొంచెం సహాయం చేయాలని కోరుతున్నాను. డబ్బులేని వారికి లాండ్ మార్టిగేజ్ బ్యాంక్ నుండి ప్రతి ఎకరానికి వారికి కావలసిన డబ్బు ఇప్పించాలి. కరువు నివారణ గురించి యీ ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలు అతి తొందరలో చేస్తే యీ కష్టాల నుండి రైతులను కాపాడటానికి తోడ్పడుతుంది. మంత్రిగారు "మీ ఏలేరు ప్రాజెక్టు గురించి యీ కార్యక్రమంలో ఉన్నాము; మీరు ముందుకు పొండి" అని చెబితే మేము ప్రజలవద్దకు పోతాము. మేము ముందుకు వచ్చే పద్ధతిలో మీరు సహాయపడాలని కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ఈ బిల్లు డబ్బుకు సంబంధించినటువంటి బిల్లు. కాన్‌స్టిట్యూషన్ ప్రొవిజన్ ప్రకారం యీ బిల్లు ఇక్కడ ప్రవేశ పెట్టబడినపుడు గవర్నర్ యొక్క ఎసెంట్, పర్మిషన్ తీసుకోవాలి. మంత్రిగారు బిల్లు ప్రవేశ పెట్టినపుడు—ఆ విధంగా తీసుకొన్నట్లు చెప్పి ఉండవలసినది. కాని ఆయన చెప్ప లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—తీసుకొన్నారు.

శ్రీ సి. వి. కె. రావు :—గవర్నర్ అనుమతి తీసుకోవాలని వారికి తెలుసో లేదో? ఇది ఎడ్వాన్స్ బెటర్‌మెంటు కంట్రిబ్యూషన్ బిల్లు. అంతకు ముందు బెటర్‌మెంటు బిల్లుకు తీసుకొన్నారు.

Dr. T. S. Murthy :—I am reading the letter from the Governor "In pursuance of Art. 207 (1) of the Constitution of India, I, Kandubhai Desai, Governor of Andhra Pradesh, hereby give my recommendation to the introduction in the Andhra Pradesh Legislative Assembly of the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution and Advance Betterment Contribution) Amendment Bill, 1968.

శ్రీ ఎ. మాధవరావు :—అది ఆఫీసులో ఉంటే లాభం లేదు. అది టేబుల్ మీద పెట్టాలి. అది వారు చెప్పాలి.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—అధ్యక్షా, మన శాసనసభలో ప్రజలకు ఎక్కువగా అనుకూలపడే శాసనాలు చేసేదానికంటె—మన ప్రభుత్వం పన్నులు ఎక్కువ వేసే పద్ధతినే అనుసరిస్తున్నట్లు కనబడుతున్నది. ప్రజా ప్రభుత్వం ప్రజలపై తక్కువ బర్డెన్ వేసినపుడే దాని విలువ ఉంటుంది. ప్రజలనెత్తిన మోయరాని

భారము బరువు వేసి పరిపాలన చేస్తామంటే — అది ప్రజా ప్రభుత్వం యొక్క అర్థం కాదని నా ఉద్దేశ్యము. బెటర్‌మెంటు టాక్సు అంటే — ఒక ప్రాంతం అభివృద్ధి చెందిన తర్వాత దానివల్ల ఆ రైతాంగం ప్రతిఫలం పొందితే ఆ ప్రతిఫలంలో కొంత ప్రభుత్వం వసూలు చేసే అధికారం ఉంటుంది అని నా భావము. కాని పని చేయక ముందే "ముందు మేము ఏదో చేయబోతున్నాము; దానికి ఎడ్వాన్సు బెటర్‌మెంటు కంట్రిబ్యూషన్ ఇవ్వండి" అని రైతాంగాన్ని డబ్బు ఇవ్వమని అడగటం అది ప్రజా స్వామ్యంలో, ప్రజా ప్రభుత్వంలో సౌమ్యమైన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను. ప్రతి పనికి ప్రభుత్వం యీ రోజున ఒకటే మంత్రం—తారక మంత్రం చదువుతున్నది. ప్రతి పనికి—మా దగ్గర డబ్బు లేదు; మీరు ఇవ్వండి; చేస్తాము అంటున్నారు. దేశం అభివృద్ధి కానిదే — ప్రభుత్వం దగ్గర డబ్బు లేనప్పుడు, ప్రజల దగ్గర మాత్రం డబ్బు ఎక్కడనుండి వస్తుంది? ప్రభుత్వం అభివృద్ధి పనులు చేసినపుడు, దాని ఫలితంగా ప్రజలలో స్టాండర్డు ఆఫ్ లివింగ్ పెరిగినపుడు, వారికి పన్ను ఇవ్వగలిగిన కెపాసిటీ వచ్చినపుడు — వారిమీద పన్ను వేసి—యీ పనులు చేస్తాము కాబట్టి డబ్బు ఇవ్వమని అడగటం న్యాయంగా ఉంటుంది. అసలు ఏమీ పని చేయకుండా — రైతులు వ్యవసాయ పెట్టుబడియే పెట్టలేని పరిస్థితిలో ఉన్నప్పుడు, కేవలం వారు ప్రకృతిమీద ఆధారపడే పరిస్థితి ఉన్నప్పుడు—వారికి ప్రభుత్వంనుండి ఎటువంటి సహాయం లేని పరిస్థితి ఉన్నప్పుడు—ఆ రైతులు డబ్బు ఇస్తేనే మేము కడతామని ప్రభుత్వం అనడంలో ఏమి రీజన్ ఉన్నది? తెలంగాణా ప్రాంతంలో ఒక రూపాయి కూడ పన్ను కట్టలేని స్థితిలో రైతాంగం ఉన్నది. ఆ రైతాంగం 100 రు; 150 రు; ప్రభుత్వానికి ఇవ్వమంటే ఎక్కడనుండి ఇస్తారు? విద్యుచ్ఛక్తి జోరు ఉంది. రైతాంగం విద్యుచ్ఛక్తి ఇవ్వమని అడిగితే "ముందు మీ ఆస్తి ఎల్.ఎమ్.బిలో తాకట్టు పెట్టండి; తర్వాత కరెంటు ఇస్తాము" అని చెబుతున్నారు. మీకు కరెంటు ఇస్తాము. తర్వాత దానిమీద ఉన్న రేటు వసూలు చేస్తాము అని అనటంలేదు. అసలు కరెంటు ఇవ్వకుండానే రైతుయొక్క ఆస్తిని భూమి తనఖా బ్యాంక్‌లో పెడితేనే ఇస్తామని అంటున్నారు. కరెంటు ఇవ్వటానికి కూడ రైతులకు సహాయ పడటంలేదు. ప్రతి పనికి—రైతులు డబ్బు ఇస్తేనే చేస్తామనటం న్యాయమైన విషయం కాదు. మన ప్రభుత్వం మీద, ప్రభుత్వం యొక్క శాసనాలమీద ప్రజలకు నమ్మకం కలగాలి. ప్రభుత్వం ఒక ట్రస్టీగా వున్నదనుకొన్నప్పుడు ఆ ట్రస్టీపై ప్రజలకు నమ్మకం ఉండాలి. ఆ నమ్మకం లేనప్పుడు ప్రజలను డబ్బు ఇవ్వమన్నా ఇవ్వలేరు. నూటికి 66 మంది రైతులు వాలంటరీగా ఒప్పుకొన్నప్పుడు మేము పని ప్రారంభిస్తామన్నారు.

శ్రీ వి. బి. రాజు :—ప్రారంభించే పనులకోసం 66 మంది ఒప్పుకోవటం దానికి ఎడ్వాన్సు బెటర్‌మెంటు లెవీ తీసుకోవటం—అన్నది 64 యాక్టులో ఉన్నది. ఇపుడు మనముందు వచ్చిన బిల్లు ఏమిటంటే — పనులు మొదలుపెట్టి ఇంకా ఆ పనులు పూర్తి కావలసి ఉన్నప్పుడు—ఆ పూర్తి కావలసిన పని—ఆ మిగిలిపోయిన పని పది లక్షల కంటె ఎక్కువ విలువకలది అయినపుడు దానికి ప్రెయారిటీ ఇవ్వటం కోసం—ఆ ప్రజలు దానికి కూడ ఎడ్వాన్సు బెటర్‌మెంటు ఇస్తే అది కూడ చేస్తాము అని—

యీ బిల్లు ఉద్దేశ్యము. వారు చెప్పింది కరెక్టు. నాగార్జునసాగర్ వుండి. రోజున ఎస్టిమేషన్ ఒకటి; యీ రోజున పెడుతున్న ఖర్చు ఒకటి—దీనికి బాధ్యులు ఎవరు ? ఆ రోజున వేసిన అంచనాల ప్రకారం గనుక వెంటనే జరిగి వుంటే, కోట్ల రూపాయలు ఎక్సెస్ ఖర్చు చేయవలసిన అవసరం యీనాడు కలిగి వుండేది కాదు. ప్రతి స్టేజ్‌లోనూ డబ్బు లేదని ప్రజలను డబ్బు యివ్వండి, మీ తిప్పలు మీరు పడండి, మాకు కావలసింది డబ్బు; ఏట్లానయినా సరే తీసుకురండి, అనడం సరియైనదేనా ? అని అడుగుతున్నాను. రెండు సంవత్సరాలలో చేస్తామని ముందు చెప్పి, దానిని ఇరవై సంవత్సరాలు చేసి ఆ ఖర్చు అంతా ప్రజలను భరించమనడం ఏమి న్యాయమని నేను అడుగుతున్నాను. మాచ్‌ఖండు గాని, నాగార్జునసాగరు గాని, లేక యితర ఏ చిన్న మైనరు ఇర్రిగేషన్ కార్యక్రమాలను గాని యీ ప్రభుత్వం అనుకున్న టైములో పూర్తి చేసినదా ? ఆ విధంగా చెయ్యలేకపోతే ఆ లాస్ ఎవరు భరించాలి ? అనుకున్న టైములో చెయ్యలేక, రెండు కోట్లు ఎక్కువ అయింది కాబట్టి దానిని మీరు భరించాలి అని ప్రజలపై దానిని రుద్దడానికి ప్రయత్నించడం ఏమి న్యాయం ? దీనిలో యింకొక కాంప్లికేషన్ కూడా వున్నది. డ్రెయినేజి సెస్ గురించి క్రిందటి శాసన సభలో పాస్ చేశాము. ముఖ్యమంత్రిగారు అప్పుడు—యింతకంటే ఎక్కువ అడగము, యిదే ఫైనల్ అన్నారు. ప్రతిసారీ యీ డబ్బు చాలలేదు కాబట్టి యింకా కావాలి అని బిల్లు తీసుకువస్తే ఏం చెయ్యాలి ? నూటికి అరవై అరు మంది ఒప్పుకుంటే పని ప్రారంభించాలి అని వుంది. శాసనం తీసుకు వచ్చిన తరువాత అది కంపల్సరీ గాకుండా వారి యిష్టం ప్రకారం చేసినట్లు ఎట్లా అవుతుంది ? ఏ ప్రభుత్వాన్ని వూరికే చెయ్యమని ప్రజలు అడగరు. వి. బి. రాజుగారి యింటినుండి డబ్బు తీసుకువచ్చి తమ పనులు చెయ్యమని అడగరు. కాని, ప్రజల యొక్క కెపాసిటీ చూసి పన్నులు వెయ్యాలని నేను కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—సరాసరి ఈ ప్రభుత్వాన్ని ఒక ప్రశ్న వెయ్యదలచు కున్నాను—అసలు ప్రజలను బ్రతకనివ్వాలనే వుద్దేశం ఈ ప్రభుత్వానికి ఏమైనావుందా ? అని ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వం ప్రజలను నిలువునా దోపిడీ చెయ్యడంఒక కార్య క్రమంగా పెట్టుకున్నదా ? కనీసం యిప్పుడైనా ప్రజల యోగక్షేమాలు ఆలోచించడానికి పూనుకుంటుందా ? అని అడుగుతున్నాను. ఇప్పుడు ప్రభుత్వ నిర్వహణకు ధనం కావాలి. ఏమి లోటు అయింది ? ఇచ్చిన ధనాన్ని సద్వినియోగం చేశారా ? ప్రతి సంవ త్సరం డైరెక్టు టాక్సెస్, యిన్‌డైరెక్టు టాక్సెస్, లోన్స్ యివన్నీగాక, కంట్రిబ్యూ షన్స్, బెటర్‌మెంటు లెవీస్, అడ్వాన్స్ బెటర్‌మెంటు లెవీస్, ఈ పద్ధతిలో తనకువున్న కుతంత్రాన్నంతా ప్రభుత్వం వుపయోగించి ప్రజానీకాన్ని పీల్చి పిప్పి చేసే యీ ప్రభుత్వ విధానాన్ని, యీ ప్రభుత్వాన్ని నేను విమర్శిస్తున్నాను. ఇది సత్యదూరం కాదు. ఈ బిల్లును ఏ వుద్దేశంతో తీసుకు వచ్చారు ? ప్రభుత్వానికి కావలసిన పద్ధతులు... లోన్స్, టాక్సెస్ వుండగా, యీ కార్యక్రమం చేస్తున్నాను కాబట్టి బెటర్‌మెంటు యివ్వు అనడంలో అర్థమేమిటి ? ఇంతవరకు బెటర్‌మెంటు కొరకు ఏమీ చెయ్యలేదనే

చెయ్యకుండా మళ్ళీ యీ పని చేస్తాను కాబట్టి నాకు డబ్బు యివ్వు అని తిరిగి యింకొక ప్రత్యక్ష రూపంలో డబ్బు గుంజడం అన్నమాట. బెటర్‌మెంటు అని ప్రస్తుతని కూడా ఆ పని చెయ్యకుండా, అడ్వాన్సు బెటర్‌మెంటు అని మళ్ళీ అడగడంలో అర్థం ఏమిటి? ఇటువంటి పరిపాలన చేస్తున్న యీ మంత్రులను ఏ ప్రాతిపదిక సిద్ధాంతాలని అడుగుతున్నాను. ఏ పద్ధతులలోనే పెట్టాలి. అడ్వాన్సు బెటర్‌మెంటు అని డబ్బు తీసుకుని. Is that the law; is that the way how any contract has to function. We are giving a number of contracts to different persons, to different institutions. Is that the way how the Government is getting the work executed? నోరులేని ప్రజలనుండి ప్రభుత్వం అన్యాయంగా డబ్బు గుంజడానికి ప్రయత్నిస్తున్నది అనుకున్న టైము లోపల కార్యక్రమాలను చెయ్యలేక కంట్రాక్టర్ల చేతిలో వుండి, వారు చెప్పినట్లల్లా ఆడుతూ ఎక్సెస్‌గా అవుతున్న కోట్ల రూపాయిలను ప్రజలనుండి గుంజడానికి ప్రయత్నించే యీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమా? పరాయి ప్రభుత్వమా అని నేను అడుగుతున్నాను. ఇది ఎంత మాత్రం క్షంతవ్యం కాని విషయం. దీనిని ప్రభుత్వం వెంటనే వుపసంహరించుకోవడం అవసరం. ఇది చెల్లేటటువంటి శాసనం కాదు. ప్రజల కళ్లు, చెవులు కుట్టేసే ప్రయత్నమన్న మాట. టుథర్డ్స్ వసూలు చేయమని రూలు పెట్టామని యితరత్రా అంకెలతో మమ్మల్ని మోసం చెయ్యడానికి చూస్తున్నారు. వసూలు చేసిన దానిని ఎంతవరకు సక్రమంగా ఖర్చు పెట్టారని నేను అడుగుతున్నాను. ఈ జి.ఓ లను, యీ ఆర్డర్సును ప్రశ్నించడానికి వీలు లేదు. అడగడానికి వీలు లేదు. వారికి బలం వుంది. శాసనాలు చేసుకుంటూ పెడతారు. దీనిలో సెక్షన్-3 లో ఎ క్రింద వన్ టు సెవెన్ వరకు చూడండి.

Sri C. V. K. Rao:—"This advance betterment is for the execution, costruction or alteration which has already been commenced by the Government." So, the Government has commenced some work; it is not yet executed. You have taken betterment levy and you have not executed the work Are you not guilty of breach of trust, I ask. Have you not committed breach of trust, I am going to ask the hon. Minister for Revenue.

శ్రీ వి. బి. రాజు:—బెటర్మెంటు లెవీ తీసుకుని మొదలు పెట్టిన పనులు కావు యివి. బెటర్మెంటు లెవీ తీసుకోకుండా మొదలు పెట్టిన పనులు తొందరగా చేయండి, మాకు నీరు కావాలి అని ప్రజలు కోరుతున్న ప్రదేశాలలో అడ్వాన్స్ బెటర్మెంటు తీసుకోడానికి దీని ఉద్దేశం. అంతకంటె ఏమీ లేదు. పని పూర్తి అయిన తరువాత తీసుకునే ఇప్పుడే తీసుకోడానికి అవకాశం తీసుకుంటున్నామన్నమాట.

శ్రీ సి. వి. కె. రావు:—వారు అంత చమత్కారం ఉపయోగిస్తే మేము ఆగగలమా? ఇంత అద్భుతమైన చమత్కారం ఆయన ఉపయోగిస్తే ఆయన ఏమి చెబుతున్నారో నాకు అర్థం కావడంలేదు. బెటర్మెంటు లెవే క్రింద కొన్ని వర్క్స్

ప్రారంభించడానికి డబ్బు తీసుకున్నారు.

శ్రీ వి. బి. రాజు :—ఈ వర్క్సు అవి కాదు. వీటికి బెటర్మెంటు లెవీ తీసుకోలేదు.

శ్రీ సి. వి. కె. రావు :—కొన్ని వర్క్సు ప్రారంభం చేశారు. వాటికి బెటర్మెంటు లెవీ విధించారా లేదా ? విధించకపోతే మరి 38 లక్షలు దేనికని వసూలు చేశారు ? 38 లక్షలు వసూలు చేశారని చెప్పారు. ఇంకా 76 లక్షలు వసూలు చేయలేదు అంటే వర్క్సు పూర్తి కాలేదు.

శ్రీ వి. బి. రాజు :—ఆ వర్క్సు వేరు. పూర్తి అయిపోయిన వర్క్సు....

శ్రీ సి. వి. కె. రావు :—అయితే, ఏమిటి ఆ వర్క్సు ? ఇదంతా గారడీ కదా ? 8 మీడియం అండ్ మేజర్ వర్క్సు వున్నాయన్నారు. నేను ఆయనతో మాట్లాడిన తరువాతనే యీ విషయం మాట్లాడుతున్నాను. 31 మైనరు ఇరిగేషను వర్క్సు వున్నాయి అన్నారు.

Mr. Deputy Speaker :—Still half a dozen speakers are there. P ease wind up your speech.

Sri C. V. K. Rao :—I don't mind keeping quiet. Don t you want t e subject to be thrah ed out on the floor of the House ? Here is a Minister who confuses himself, who confuses us and confuses all and where do we stand ? Don't you want him to clarify the position. Now, I want—

శ్రీ వి. బి. రాజు :—రావుగారికి ఒక్క విషయం చెబుతాను. బెటర్మెంటు లెవీ—పని పూర్తయిన తరువాత వసూలు చేసేందుకు ఒక శాసనం వున్నది. అది 59 లో వచ్చింది. ఆ శాసనం ప్రకారం లక్షన్నర రూపాయల పనులు—ఆపైన పూర్తి అయిన వాటికి బెటర్మెంటు లెవీ తీసుకుంటున్నాము. రెండవది, 64 లో ఒక అమెండమెంటు వచ్చింది. పని మొదలు పెట్టబోయే ముందు అడ్వాన్సు బెటర్మెంట్ లెవీ తీసుకోవచ్చును అని. ఇప్పుడు సభముందున్నది పనులు మొదలు పెట్టి, సగంలోకి వచ్చి నాలుగవ వంతు పని, మూడవ వంతు పని అయివున్న వాటికోసం —అడ్వాన్సుగా బెటర్మెంటు లెవీ తీసుకొని ఆ పనులు చేయడం కోసం.

It is clear. We can understand. But my trouble is he refuses to be under-stood and then refuses to understand us. Now, my whole trouble is, you have taken some betterment levy for certain works. (Interruption by Minister for Revenue) You have also not taken the amount that you ought to take. R . 76 lakhs you have to tak . What happened to it ?

Sri V. B. Raju :—Arrears.

Sri C. V. K. Rao :—Therefore, you have executed the work and at the same time, you have got to realise the money. So, the position that follows is that the peasent is not in a position to pay. When the peasent is not in a position to pay, what moral right have

you got to impose an advance betterment levy. That is another thing. From whichever angle I attack him he is vulnerable and therefore on this thing.

Mr Deputy Speaker :—Others have also to speak. You can't monopolise all the time.

Sri C. V. K. Rao :—Let me conclude.

Mr. Deputy Speaker :—You are in the introduction stage

Sri C. V. K. Rao :—I am not in the introduction stage. If you give 2 minutes, I will conclude. My idea is to make some sense to the Government which is so senseless all the time and that is my whole trouble.

Mr. Deputy Speaker :—You are wasting the two minutes.

Sri C. V. K. Rao ;—I may play havoc; that is a different matter altogether.

శ్రీ జి. సుబ్బరామిరెడ్డి :—లెవీ ఆఫ్ బెటర్మెంట్ కంట్రిబ్యూషన్ అండ్ అడ్వాన్స్ బెటర్మెంట్ కంట్రిబ్యూషన్ అన్నారు. అంటే ఒక్కటే తీసుకుంటారా, రెండూ తీసుకుంటారా? ఆర్ అంటే ఏదో ఒకటి తీసుకుంటారని అర్థం. అండ్ అన్నారేమిటి యిక్కడ?

శ్రీ వి. బి. రాజు :—బిల్లు టైటిల్....అడ్వాన్స్ బెటర్మెంటు లెవీ తీసుకున్న తరువాత ప్రాజెక్టు పూర్తి అయిపోయిన తరువాత అది మళ్ళా కాలిక్యులేట్ చేసి తక్కువ తీసుకున్నట్లయితే ఆ బాలెన్సు వసూలు చేస్తారు, ఎక్కువ వసూలు అయి వుంటే తిరిగి యిస్తారు. ఇక్కడ అండ్ అన్నారంటే లీగల్ టరం అట్లాగే వుంటుంది.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—అధ్యక్షా, ఈ సవరణమాట అటుంచి అసలు యీ చట్టంవల్ల చాలా అనర్థాలు వున్నాయనేది నేను ప్రత్యక్షంగా చూచాను. ఆంధ్ర రాష్ట్రం అన్నపూర్ణ అని, గ్రానరీ ఆఫ్ ఇండియా అని, బ్రహ్మానందరెడ్డిగారు అన్నదాత అని ఏవేవో చెబుతున్న యీ రాష్ట్రంలో, వర్తమాన దేశాలలో వ్యవసాయకంగా దేశం బాగుపడితేనే ఇతరత్రా కూడ ప్రజలు అభివృద్ధి చెందడానికి అవకాశం వున్నదని చెబుతున్న యీ రోజులలో యీ చట్టమును రద్దుచేయడం చాలా అవసరం. 55 లో చేసిన యీ చట్టం క్రింద ప్రభుత్వం చేయడానికి పూనుకున్న పనులు—ఎగ్జిస్టింగ్ ఆయకట్టుకు దగ్గరగావున్న లోములతో—కాలవలు దగ్గరగా వుండేచోట ఆ కాలవలు యింకా కొంతదూరం తీసుకుపోతే క్రొత్త ఆయకట్టు వస్తుందనే చోట్లలోనే యీ చట్టం ఎక్కువగా పని చేస్తోంది. రైతాంగం యావత్తు కూడ ముందుకు వచ్చి మేము పన్నులు యిస్తాము, యీ పని చేయండి అంటున్నారు అని చెబుతున్నారు కాని అది వాస్తవానికి చాలా దూరమైన విషయం. నా నియోజకవర్గములో 2,800 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినది వుంటే దానికి 5 మైళ్ళ దూరంలో ఒక పెద్ద కాలవ పోతోంది. దానిని అక్కడకు పొడిగిస్తే దాదాపు లక్షా ఏభై వేల రూపాయలు ఖర్చు అవుతుందంటే అక్కడున్న

ప్రజలు కంట్రిబ్యూషను యిస్తే చేస్తాము లేకపోతే ఆ పని చేయము అని జిల్లా కలెక్టరు గారు చెప్పడం జరిగింది. ఎవరైనా కంట్రిబ్యూషను యివ్వలేము అంటే అక్కడ పని జరగడానికి అవకాశం లేకుండాపోతోంది. పన్ను యివ్వకపోతే మేము చేయము అని ఎక్కడవుంది అని రాజుగారు అన్నారు. అంటే, రాజుగారి పెద్ద భార్య మంచిది అంటే చిన్న భార్య గురించి ఏమి అనుకోవాలి ? పన్ను యిస్తేనే చేస్తాము అంటే యివ్వకపోతే చేయము అనే అర్థం వస్తుందా లేదా అని ప్రశ్నిస్తున్నాను. ఎంతో అభివృద్ధి కావలసిన ఎగ్జిస్టింగు ఆయికట్టుకు యీ చట్టం చాలా యిబ్బంది కలుగజేస్తోంది. ఇందులో వర్కు అనేదానికి డిఫినిషను లేదు. మంత్రిగారి నోటీసుకు వచ్చిందో లేదో కాని వర్కు అంటే కృష్ణా బ్యారేజి క్రింద 56 స్కీములను సింగల్ వర్కుగానే తీసుకొని బెటర్మెంటు కంట్రిబ్యూషను వసూలు చేయడానికి బెంబూ, తెప్పాలాకూడ బయటపడేసి బాధలు పెట్టుతున్నారు. అక్కడ భూములింకా అభివృద్ధికి రాలేదు. ప్రత్యేకంగా ఏ ప్రాంతానికి పనికివచ్చే స్కీము అయినా సెపరేట్‌గా ఎస్టిమేటు అయిన వాటిని సేపరేట్ వర్కు క్రింద ట్రీట్‌చేసి బెటర్మెంటు కంట్రిబ్యూషను వేయాలని చట్టములో వుంటే కృష్ణా బ్యారేజి క్రింద అంతా సింగిల్ వర్కుగానే తీసుకొని చేశారు. గుంటూరు జిల్లాలోకూడ 50-60 పనులు ఒకటిగానే టాగ్ ఆన్ చేసి బెటర్మెంటు కంట్రిబ్యూషను వసూలు చేయడానికి ప్రభుత్వం పూనుకుంది. దీనివల్ల ప్రజలు చాలా బాధలు పడుతున్నారు. కొంతమంది రెవిన్యూ బోర్డుకు వెళ్ళి అపీల్సు పెట్టుకొని గెలవడం కూడ జరిగింది. ఇప్పుడైనా వర్క్ అన్నదానికి డిఫినిషన్ ఏమిటి ? ఒక సోర్సు క్రింద పని జరిగితే అక్కడ లోకల్ ఏరియాకు బెనిఫిట్ జరిగింది కాబట్టి దానిని వర్క్ క్రింద తీసుకుని అక్కడ పన్ను వేయవచ్చును. ఎక్కడో ఆనకట్ట కట్టాము, ఎక్కడో ఏమో పని చేసామని అంతా సింగిల్ వర్కు క్రింద ఎంటర్ చేసి ప్రతి దానికి పన్ను వేయడం న్యాయంకాదు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం, ప్లానింగ్ కమిషన్ చెబుతున్న సందర్భంలో పన్ను ఇస్తేనే ఇప్పుడున్న ఆయకట్టును డెవలప్ చేస్తామని చెప్పడం న్యాయం కాదు. ఈ బిల్లును ఉపసంహరించాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, ఈ బిల్లు పాస్‌చేసే ముందు అనేక విషయాలు ఆలోచించవలసిఉంటుంది. ఈ సంవత్సరం ప్రజలు ఎటువంటి కష్టాలలో ఉన్నారో మంత్రిగారికి బాగా తెలుసు. చెరువులు ఎండి కుంటలు ఎండి వారు ఎన్నో బాధలు పడుతున్నారు. ఈ బిల్లును రాజుగారు ఆలోచించకుండా తీసుకువచ్చారని అనుకుంటున్నాను. రైతు కష్టజీవి అని మనకు తెలుసు. వారిని కష్టపెట్టి వారి రక్తంతోనే దాహం తీర్చుకోవాలని ప్రభుత్వం ఎందుకు అనుకోవాలి. వారు ఎన్ని బాధలు పడుతున్నారో అందరికీ తెలుసు. ప్రతిపక్షంవారు చెబుతున్నా వినకుండా బ్రూట్ మెజార్టీ ఉన్నది కదా అని వారికి ఇష్టం వచ్చిన రీతిగా పాస్ చేసుకుంటున్నారు. ప్రజాస్వామికం అన్న తరువాత రైతుల ఒపీనియన్ తీసుకోవాలి కదా. వారి వోట్లు కావాలని అడిగినప్పుడు పన్నులు తీసివేస్తాం అని చెబుతారు. ఈ నాడు ఏమి చేస్తున్నారో ఒకసారి ఆలోచించాలని రాజుగారిని కోరుతున్నాను. రైతులు

అంతే మన్నకాదు, ప్రభు. రైతుల ఉన్నతి కొరకు మనం ఇప్పుడు శాసనాలు చేస్తున్నాము. వాటినే మరచిపోతున్నారు. రెవెన్యూ డిపార్టుమెంటులో చాలా కరప్షన్ ఉన్నది. ప్రభుత్వానికి కూడా తెలుసు. దానిపై ఏమైనా చర్య తీసుకుంటున్నారా? ప్రొహిబిషను విషయం అనేకసార్లు చెప్పాము. బహిరంగంగానే నా వారు త్రాగుతున్నప్పుడు ఎందుకు పట్టుకుంటున్నారు? పేపర్లలో ప్రతిరోజు చూస్తూనే ఉన్నాము. దానిని ఎత్తివేస్తే ఎంతో ఆదాయం వస్తుంది. రైతులపై భారం వేయవలసిన పని ఉండదు. పెద్ద రైతులపై అగ్రికల్చర్ ఇన్కం టాక్సు వసూలు చేయండి. తెలంగాణాలో ఉన్నవారు పేద రైతులు. ఐదు ఎకరాలున్న రైతువద్ద కూడా ఏదో తీసుకుంటున్నారు. ఈ విషయాలన్నీ రాజుగారు జాగ్రత్తగా ఆలోచించి ఈ బిల్లును ఉపసంహరించుకుంటారని ఆశిస్తున్నాను.

Sri G. Sivayya :—Mr. Speaker, Sir, when I just thought about this Bill, one thing was uppermost in my mind. whatever Bills Mr. V. B. Raju intends to get passed through this House. he was successful only in getting those Bills in the is House but was unsuccessful in collecting the amounts from the ryots

We have been seeing how this Government is trying to introduce new Bills of a new pattern Every one of us knew very well, Under the present financial position, the Government is incapable of doing anything else. Though they are capable, they are not able to push through, for various other difficulties that are now in existence in this State. Therefore, as they have not been able to do anything, they want to take the excuse under this Bill and say : "Unless you pay something in advance, we will not push through". By this excuse, they want to get out of the responsibility. This will not be good.

One of the hon Members has pointed out that this is not a new thing to this Assembly or to the State. He said : "there is already the betterment levy in existence. What the Government wants is, they want it to be paid in advance". That is how, one of our hon. Members argued. Now, we will certainly consider paying something when we get benefit. But we are not getting any benefit : Government is just promising, and asking us to pay in advance.

We would like to pay in advance, but we have no confidence in their promises. Many schemes have been thought of; some of them have commenced but have yet been completed. I would ask the Government, "You have taken 10 years so far for Nagarjunasagar project and could not complete it. Are you able to say that you are going to complete it in another 2 or 3 years ? How am I to believe your statement. You have been collecting funds from the ryots by various methods and utilising them for purposes other than those for which they were collected Where is the guarantee that you will stick to the promises that you make. We have no confidence. Certainly. agriculturists will come forward and pay, provided they have confidence. Because they have lost confidence, they are not prepared to pay anything in advance".

The Government is a betting the agriculturists to disobey the law, to bring various things against law. The Government is not able to meet the demands. Agricultural class, as a class, is a sleeping class and if the Government wants to provoke that class, it does no good to them. Does the Government mean to spoil the peaceful atmosphere of the State by bringing in Bills such as the one before us under discussion and provoke the agriculturists in that way? If it were so, I would certainly welcome. If the Government wants to bring a number of bills affecting the agricultural classes, then they are sure to understand and they will surely teach the Government a lesson, when such an opportunity arises.

My other friends have levelled various arguments. I think I need not go into them in detail. I would only say: "It is better for the Government to think twice before they push through this Bill in this Assembly".

Thank you, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — అధ్యక్షా, యిందులో క్రొత్తగా వేస్తున్నది లేదు. క్రొత్తగా తీసుకోబోయేవాటికిగూడా వచ్చేదేకదా. వారు చెప్పేది ఏమిటంటే కొంత పనిచేసి తిరుపతి మంగలివానిపని మాదిరి మిగిలిపోయిందేమైనా ఉంటే ఆ పని పూర్తిచేయడానికి తీసుకుంటాము అంటున్నారు. నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను. కొంత పనిచేసి వదలిపెట్టిన వర్క్సు ఉన్నాయి. ఎడిషనల్ బెనిఫిట్ పొందేవారినుంచి తీసుకుంటారా, లేక అంతకుముందే బెనిఫిట్ పొందేవారికికూడా వేసి తీసుకుంటారా? ఉదాహరణకు చెబుతున్నాను. కొన్ని చిన్న కనస్ట్రక్షన్సు ఉన్నాయి. వాని క్రింద 5-600 ఎకరాలున్నాయి వాటిని ఎక్స్‌టెండ్ చేయడానికి ప్రారంభించారు. ఇంకొక 200 ఎకరాలు సాగు అవుతుంది. అంతకుముందు 400 ఎకరాలకుకూడా అడ్వాన్సు బెటర్మెంటు వసూలుచేస్తారా? లేక 200 ఎకరాలకు మాత్రమే వసూలు చేస్తారా?

శ్రీ వి. బి. రాజు: — అడ్వాన్సు బెటర్మెంటు లెవీ క్వాంటం ఎట్లా ఎరైవ్ అవుతామో వారికి తెలుసును. ఆ పని మొదలుపెట్టకముందు ఆ భూమి విలువ ఎంత ఉందో తరువాత ఎంతయినదో ఆ డిఫరెన్సులో సగానికి ఎక్కువ ఉండకూడదు అనే ఫార్ములా ఉందికదా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — కావచ్చు. ఈ రెండింటికి చెప్పండి.

శ్రీ వి. బి. రాజు: — అక్కడ అప్లయి చేస్తే బెనిఫిట్టు ఎంత వచ్చిందో...

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — అంతకుముందు 300 ఎకరాలు సాగవుతుంది. బాగుచేస్తే యింకొక 200 ఎకరాలు సాగవుతుంది. కాని బెటర్మెంటుఉన్నా లేకపోయినా అంతకుముందున్న 300 ఎకరాలు సాగయేవేకదా?

Sri V. B. Raju—It may be stabilising.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—బాగుచేస్తామన్నందువల్ల పాడుకాపోయేది పాడుకాకుండా చేసినందుకా? మాది మాకిస్తే మహిమాన్వాలివ్వడం అన్న తెలుగు సామెతలా ఉంది. డెవలప్ చేస్తామని డబ్బు లేనందువల్ల కాళ్ళు చాపి, తరువాత బెనిఫిట్ రాబోతున్నది కాబట్టి యిచ్చుకోమంటే ప్రాక్టికల్ సైడ్ అవుతుందికాని అడ్మినిస్ట్రేటివ్ రెస్పాన్సిబిలిటీ కాదు. కృష్ణా బ్యారేజి ఉంది. అది కట్టకపోతే యింతకుముందు ఆయకట్టంతా పాడయిపోతుంది. దానిని బ్రతికించారు. దానిమీద వేయడం ఎట్లా న్యాయం అవుతుంది అనే ఫండమెంటల్ ప్రిన్సిపుల్స్ ఆలోచించినప్పుడు ఇది తప్పుకనుక వసూలు చేయకూడదన్నారు. రైతాంగంమీద ఎందుకు వసూలు చేస్తున్నారంటే ఇంజనీర్లు చేసేటటువంటి అవకతవకలు, లాభాలు, దొంగవ్యవహారాలు లెక్కలు, దుబారా, యివన్నీ లెక్కవేసుకుని బెటర్మెంటు టాక్సు వేస్తున్నారు. నెహూర్రిగారు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ యిన్స్టిట్యూషన్‌లో మాట్లాడుతూ చెప్పారు. 25% నుంచి 30% వరకు ఎస్టిమేషనులోను కన్‌స్ట్రక్షన్‌లోను వేస్టుచేస్తున్నామని దానిని ఎవరు భరించాలి? ధరలు చాలా పెరిగిపోతున్నాయి. జెస్టేషను పీరియడులో వచ్చేటటువంటి యింటరెస్టు ఆక్కౌంటు కడుతున్నాం. ఇవంతా వాడి తప్పా, మన తప్పా? చేతకాని ప్రభుత్వంపైన కూర్చుని అసమర్థతగా వ్యవహరించేసి అడ్మినిస్ట్రేషను ఎస్టిమేషను బూస్టు అప్ చేసినప్పుడు వాటి యింపాక్టు వాడి నెత్తిన వేద్దాం అనడం న్యాయం కాదు. నిన్న విశాఖపట్నంలో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మాట్లాడుతూ బ్రిడ్జస్ గాని రోడ్లుగాని ప్రయివేటు కంపెనీలు నిర్మించుకుంటామంటే టాక్సు వసూలు చేసుకునే పర్మిషనుతో రోడ్డు అప్పచెబుతామంటున్నారు.

శ్రీ వి. బి. రాజు :—కాస్టు ఆఫ్ ది ప్రాజెక్టు పెరిగిపోయింది, వేస్టేజి ఉంది అన్నారు. How does this reflect on the betterment levy quantum?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—క్వాంటం నిర్ణయించేది ఖర్చులమీదనేకదా?

శ్రీ వి. బి. రాజు :—నో. నో. ఒక పట్టేదారు భూమి విలువ ఈ ప్రాజెక్టు మొదలుపెట్టకముందు 100 రూపాయలుందనుకోండి. ప్రాజెక్టు పూర్తి అయినతరువాత 150 అయిందనుకోండి. తేడా 50 రూపాయలలో సగం రు. 25 ల కంటే ఎక్కువ ఉండకూడదని ఫార్ములా ఉంది. కాస్టు ఆఫ్ ది ప్రాజెక్టు ఎంతయినా కానీయండి. It is not going to influence this betterment levy quantum.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—దానికీ దీనికీ సంబంధం డైరెక్టుగా లేకపోయినా యిన్‌డైరెక్టుగా యింపాక్టు ఉంది. అడ్మినిస్ట్రేషన్ ఖర్చులు ఎవరిమీద పడతాయి?

శ్రీ వి. బి రాజు :—మనవిచేస్తున్నాను. I would like to repeat-this is not going to influence the quantum of betterment levy. Betterment levy is calculated. on the difference of cost of land before the project began and after it is completed--not more than half should be taken out of that.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మొత్తం స్టేటు ఫైనాన్సుగురించి చెప్పాను. ఎందుకు లేవంటే ఓవర్ చార్జెస్ పెట్టుకుని, ఎక్కువ ఖర్చుపెట్టుకుని డబ్బు లేకుండా చేశారు. ఒక కనస్ట్రక్షను ప్రారంభించినప్పుడు 300 ఎకరాలు సాగు చేస్తున్నదానిని ఆపేశాం అన్నారు. గవర్నమెంటు డబ్బులేక తెలివితక్కువవల్ల మిస్ మానేజిమెంటువల్ల జరిగినదానికి టాక్సు వేయడం ఏం న్యాయం? వాడి పొలంమీద ఏమీ బెటర్మెంటు చేయనప్పటికి ధరలు పెరుగుతున్నాయి. తెలివిగలవారు హైద్రాబాదులో స్థలాలు ఆక్రమించారు, యిది మాది అన్నారు. ఆరోజు తహసీల్దారుకు కాఫీ యిచ్చి కాగితం సంపాదించారు. ఇవ్వాళ గజం 80 రూపాయలకు అమ్ముకుంటున్నారు. అందుచేత విలువ పెరిగింది కాబట్టి పన్ను వేస్తామనడం న్యాయం కాదు. ఇన్‌ఫ్లేషన్ వల్ల పెరిగిందిగాని డెవలప్‌మెంటువల్ల కాదు. ఒకమాట చెపితే న్యాయంగా ఉంటుంది. ఇదివరకు ఆయకట్టుకంటే అదనంగా యిచ్చిన ఆయకట్టుకు నీరు యిచ్చినచోట పన్ను వసూలుచేయడం కొంతవరకు న్యాయం అవుతుంది, అదయినా ప్రాక్టికల్‌గా న్యాయం అవుతుందిగాని బేసిక్ ప్రిన్సిపల్స్‌కు తప్పే అవుతుంది. అసలు బెటర్మెంటు టాక్సు వల్ల ఎంత వసూలు చేస్తారో తెలియదు. ఎప్పటినుంచి వసూలుచేస్తారో తెలియదు. వారి యిష్టం వచ్చి నట్లు వసూలు చేస్తున్నారు. అడ్వాన్సు బెటర్మెంటు యిదివరకు తీసుకువచ్చారు. దానిలో గోదావరి బ్యారేజి క్రింద, పులివెందల ప్రాజెక్టు క్రింద, కె.సి. కెనాల్ క్రింద వుంది. పులివెందల ప్రాజెక్టు కడుతున్నాం కాబట్టి కావాలంటే అర్థంవుంది. కాని కె. సి. కెనాల్ ప్రవహిస్తున్నది బాగానేవుంది. దానికోసం 4 కోట్లు ఖర్చుపెట్టి లైనింగ్‌వేసి ఎవరో డబ్బుతిని పని బాగా చేయనందువల్ల నాలుగుకోట్లు సరిగా ఖర్చుకాక ఆ విధమైన పరిస్థితి ఏర్పడింది. డబ్బు సరిగా ఖర్చుచేస్తే సీవేజ్ ఏమీలేకుండా పోయేది. వాటర్ పెర్కొలేషన్ లేకుండా డైరెక్టుగా ఫీల్డులోకి వెళ్లేది. ఇనెఫిషియన్సీ వల్ల సిమెంటు మనుష్యులు తిన్నందువల్ల సీవేజ్ కంటిన్యూ అయింది. పొలం లోకి నీరు రాలేదు. అందుచేత పాజిటివ్ లైనులో ఆలోచించండి. చేతిలోపని కాబట్టి పాస్ చేద్దామని కూర్చుంటే ప్రయోజనంలేదు. క్రొత్తగా బెనిఫిటు అయిన వాటకయితే ఆలోచించవచ్చును లేకపోతే అపోజు చేయవలసి వస్తుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. పిచ్చయ్య (పాల్వంచ) :— అధ్యక్షా, ఈ బిల్లును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఇది చాలా ప్రాముఖ్యమైనది. ప్రజలు డబ్బు యివ్వదలచుకొన్నారు. ప్రాజెక్టుకడితే భూములవిలువ పెరుగుతుంది. ఆ విలువలో కొద్దిభాగం మాత్రమే ప్రజలు ఇవ్వదలచుకొన్నారు. కొంతమంది ఇది దోపిడి విధానం అని విమర్శించారు. కాని ఇందులో దోపిడి ఏమీలేదని మనవిచేస్తున్నాను. మనుష్యులు అనేకమంది చెడ్డపనులకు ఖర్చుపెడుతున్నారు. కల్లు, సారాయిలకు, సిగిరెట్లు, చుట్టలకు ఖర్చుపెడుతున్నారు. ఇటువంటి ఖర్చులు తగ్గించాలని, చెడ్డపనులు చేయకూడదని మొట్టమొదట చెప్పిన పార్టీకాంగ్రెసు. ఇటువంటి మంచిబిల్లును అందరూ బలపర్చాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరసింహం :—అధ్యక్షా, ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. 20 సంవత్సరాలు గడచినప్పటికీ, ప్రభుత్వానికి తల నెరిసినప్పటికీకూడా ఈనాటివరకు అనుభవం గడించకపోవడం దేశంయొక్క దురదృష్టం, జాతియొక్క దురదృష్టం. కోటానుకోట్ల రూపాయలు ఇతర దేశాలనుంచి అప్పుచేసి ప్రాజెక్టులు, నీటివసతులు కల్పిస్తామని చెబుతున్నారు. కాని ఉత్పత్తి ఎందుకు పెరగలేదని ఆలోచించినప్పుడు రైతుకు తగిన ప్రోత్సాహం లేకపోవటం. తుంగభద్ర ఎగువకాలువక్రిందగాని, K C. కెనాల్ క్రిందగాని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రిందగాని, ఇతర ప్రాజెక్టుల క్రిందగాని ఎంతో భూమి సాగుచేయబడకుండా వుండటానికి కారణాలు ఏమిటో ప్రభుత్వం ఆలోచిస్తే ఈ అభివృద్ధిపన్ను విధానాన్ని సంకల్పించి వుండేదికాదు. వెనుకబడిన ప్రాంతాలలోని వారు తమకు అభివృద్ధి కార్యక్రమాలు కావాలని, నీటివసతులు కావాలని మిమ్మల్ని అభ్యర్థిస్తే వారి కోర్కెలనుండి తప్పుకోటానికి జిత్తులమారితనంగా ఈ అభివృద్ధి పన్ను వేయటానికి సాహసిస్తున్నారు. వారి ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు అసలు జరపకుండా తప్పుకోటానికి అభివృద్ధిపన్ను చెల్లిస్తేనే మీ చెరువు, మీ ప్రాజెక్టు నిర్మించటానికి అవకాశంవుందని ప్రభుత్వం చెప్పటం చాలావిచారకరం. దీనివల్ల వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిప్రాంతాలలో సమానంగా తీసుకువచ్చే ప్రభుత్వానికి లేనట్లు కన్పిస్తున్నది. ప్రభుత్వం చేసేపనులు కలిగినవారికి మాత్రమే అనుకూలంగా వున్నాయి. విరాళాలు చెల్లించగలిగినవారి ప్రాంతాల్లోనే అభివృద్ధి కార్యక్రమాలు చేయటానికి అవకాశంవుందని ఈ బిల్లు నిర్దేశిస్తున్నది. అనేకప్రాంతాల్లో ప్రజలు దీనిని చెల్లించటానికి సిద్ధంగా వున్నట్లు కొంతమంది సభ్యులు చెప్పారు. అదేనిజమైతే దీనిని ప్రజాభిప్రాయానికి పంపటానికి ఎందుకు వెనుకంజ వేస్తున్నది? కేవలం నీటివసతి వసతి కల్పించినంతమాత్రాన లాభంలేదు. భూమిని సారవంతంకూడా చేయాల్సివుంది. ఏదోకష్టపడి పండించేరైతుకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్గించాలి. అటువంటివారికి ఈ బిల్లు కష్టం కలుగ చేస్తుందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం మరొక విషయం కూడా ఆలోచించాలి. వ్యవసాయం లాభసాటిగా లేదని ఇతర వృత్తుల వైపు,వ్యాపారం వైపు వెడుతున్నారు. అనేక మంది గ్రామాలు వదిలి బస్తీలకు వచ్చి కిళ్ళీ దుకాణం పెట్టుకోనో లేదా మరో వ్యాపారం పెట్టుకొని వుంటున్నారు. ఈ దేశంలో ఎన్ని ప్రాజెక్టులు కట్టినా, ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసినా ఉత్పత్తి గొర్రెతోక మాదిరే వుంది, ఉత్పత్తి పెరగక, పంటలు అభివృద్ధికాక కరువు విలయతాండవం చేస్తున్నది. ఇప్పటికే రైతు అనేక రూపాల్లో డబ్బు కట్టలేక అవస్థపడుతున్నాడు. విద్యసెస్సు అని, రోడ్డు సెస్సు అని భూమి పన్ను అని ఎన్ని విధాల డబ్బు భార్య పుస్తె అమ్మికూడ కడుతుంటే మరల ఇది వేయటం రైతాంగానికి వ్యతిరేకం అని మనవి చేస్తున్నాను. రైతులు ఈ పన్నును చెల్లించటానికి ముందుకు వస్తున్నారని ఇక్కడ కొందరు సభ్యులు చెప్పే మాటలు కల్పితం. అది అన్యాయం, అక్రమంలో కూడ కొన్నది కనుక ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. బాబు పరాంకుశం (ఉనుకూరు) :— అధ్యక్షా, ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. ఈ బిల్లు వల్ల ప్రాంతీయ భేదం కలిగే అవకాశం వుంది. బెటర్ మెంట్ లెవి యొక్క ప్రకారం ఒక ప్రాజెక్టు పూర్తి అయిన మూడు సంవత్సరాల తర్వాత కాని పన్ను వేయటానికి వీలు లేదు కాని ఈ సవరణ వల్ల వెంటనే వసూలు చేసే హక్కు కల్గుతున్నది. ఇది రైతాంగానికి వెనుక బెటర్ మెంట్ లెవిలో ఇచ్చిన సదుపాయాలు ప్రభుత్వం నిరాకరిస్తున్నది. కనుక దానిని వ్యతిరేకిస్తున్నాము. ఇంకొక విషయాన్ని తమ దృష్టికి తేబోతున్నాను. ఆ advanced betterment levy contribution అనేది మనకు అమలులో వుందని చెప్పారు. అంటే ఈ విధంగా రైతుల యిష్టం మీదే advanced betterment levy చెల్లిస్తామని ప్రారంభించినటువంటి ప్రాజెక్టులు ఈనాటికీ complete కాకనిలిచి వున్నవి. మీరు నూటికి 60 పాళ్లు డబ్బు చెల్లించలేదు కాబట్టి 66 గురు రైతులు యిష్టపడలేదు కాబట్టి ఈ ప్రాజెక్టులు అట్లే ఉంచుతాము. లేకపోతే మీరు డబ్బు యిస్తే యిది పూర్తి చేస్తామని చెప్తున్నారు. ఇది రైతాంగానికి చాలా వ్యతిరేకమైనటువంటి సవరణ అని మీకు మనవిచేస్తున్నాను. అధ్యక్షా కొందరు మనుష్యులు వుంటారు. వారు ఆలోచించేది ఒకటి బైటికి చెప్పేది ఒకటి చేసే పని యింకొకటి. దాని ఫలితం యింకొకటిగా వుంటుంది. ఈ బిల్లు తాలూకు నిజస్వరూపం చూస్తే అట్లాంటి మనుష్యుల భావంతోనే ఈ బిలు కన్పిస్తున్నది. అధ్యక్షా ఈ బిల్లులో ఆంధ్రప్రదేశ లోని ఆంధ్రా area అని తెలంగాణా area మినహా మిగిలిన ఆంధ్ర ప్రాంతం అని ఈ బిల్లులో ప్రధానంగా ఉదహరించారు. అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికంతటికీ వర్తించదు. గౌరవనీయులైన మంత్రిగారు తెలంగాణా ప్రాంతనికి చెందినవారు. అందుచేత బహుశః తెలంగాణా area ని ఈ బిల్లులో నుంచి రక్షించిబోయి వారి మంత్రివర్గ బలాన్ని...

శ్రీ వి. బి. రాజు :—ఎక్కడ వుంది ఆ పేరు?

శ్రీ పరాంకుశం :—First page లో చూపిస్తాను. వారు చూడవచ్చు నేను చూసే చెపుతున్నాను. చూపించమంటే నేను చూపిస్తాను. వారు బాగా చూసుకోవచ్చు. ఈలోగా నేను చెప్తూ ఉంటా. ఆంధ్ర ప్రాంతం అనగా తెలంగాణా ప్రాంతం మినహాయించడం అని చెప్పారు. ఆంధ్రులైన మాకు ఈ విధంగా శాసనాలు తీసుకురావడం సరికాదు. తెలంగాణావారితో హెచ్చుమొగమాటం వుంటే మంత్రుల సంఖ్య పెంచండి. లేదా ఒక ముఖ్య మంత్రిని కావాలంటే ఏర్పాటు చేసుకోండి. కాని రాష్ట్రంలో యిలాంటి విభేధాలను పెట్టి యిలాంటి తప్పు చట్టాలను తీసుకురావద్దని మాత్రం నేను మనవిచేస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు :— అది యిందులో యేమని వుందంటే Andhra area అనే దానికి definition వున్నది, కాని అదెక్కడ వుంది? ఈ బిల్లు పేరులో ఎక్కడ వుంది యిది? ఏమిటిది?

శ్రీ ఎం. బాబు పరాంకుశం :—Andhra area means the area in the State of Andhra Pradesh other than the Telangana area అని—

శ్రీ వి. బి. రాజు :—కాను. Definition అది. అది States Re-organisation Act లో వున్న definition నాయనా.

శ్రీ ఎం. బాబు పరాంకుశం :—Other than the Telangana area అంటే Telangana area మినహా అనే కదాండి. ఆంధ్ర ప్రాంతం అనగా తెలంగాణా ప్రాంతం కాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మిగులు ప్రాంతం అని అర్థం.

శ్రీ వి. బి. రాజు :—మనకు యిప్పుడు మూడున్నాయి. ఒకటి ఆంధ్ర, రెండు, తెలంగాణా, మూడు ఆంధ్రప్రదేశ్.

శ్రీ ఎం. బి. పరాంకుశం :—ఆంధ్రా ప్రాంతం అనగా తెలంగాణా కాక ఆంధ్ర ప్రదేశ్ లోని మిగులు ప్రాంతమే.

శ్రీ పి. సుబ్బయ్య :— నాకేమీ అభ్యంతరంలేదు. తెలంగాణా, రాయలసీమ, మెట్ట ప్రాంతాలన్నీ కూడా తీసివెయ్యండి. అదే మేము కోరేది.

Mr. Deputy Speaker :—That is not for the whole Andhra Pradesh. There is no question about that..

శ్రీ పి సుబ్బయ్య : — మంత్రిగారు అట్లా తీసేసినట్లుగా వుంటే మాకు ఎంతో సంతోషమే. వేరే ఉద్దేశ్యంతో చెప్పడంలేదు. తెలంగాణాకు తీసివేయండి, అట్లానే రాయలసీమను తీసివేయండి. అట్లానే కరువుతో బాధపడే మొత్తం ప్రాంతాన్ని తీసేయండి, అని ఆయన ఉద్దేశ్యం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అది వదిలేయండి. ఆ thinking లేదు.

శ్రీ వి. బి. రాజు :—అసలు యీ బిల్లులో లేదు అది.

శ్రీ ఎం. బాబు పరాంకుశం :—తరువాత నూటికి 60 మంది అంటే ఈనాడు డబ్బులేక betterment levy విధించడానికి పోయి ప్రారంభించినటువంటి ప్రాజెక్టులు, రైతుల అంగీకారం లేకుండా ప్రారంభించిన ప్రాజెక్టులకు సంబంధించిన పనులు మిగిలి వుంటే తక్షణం రైతులమీద పన్నులు వేసి వసూలు చేయాలనేదే ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యం. Betterment Levy పుచ్చుకొని నూటికి 60 కంటె తక్కువ 50 రూ.లు పుచ్చుకొని ప్రాజెక్టు సగం వరకు కడితే అలాంటి పని నిలిచివుంటే వాటన్నిటిమీదకూడా తక్షణమే పన్నువేసి పనిచేయాలి. లేదంటే మీరు నూటికి 50 దే యిచ్చారు. మీరు 65 గురు మాత్రమే ఒప్పుకుంటున్నారు. అందుచేత మీ పనులు అలానే వుంటాయని చెప్పడంకోసం ఈ బిల్లు తేబడింది. అందుచేత ప్రాజెక్టులు, నీటి వనరుల అభివృద్ధికోసం ఏమైనా పనిచేస్తే పన్ను వసూలు చేయడానికి Betterment levy వుంది. ముందుగా Advanced Betterment Levy వసూలు చేసే హక్కు-

వుంది. మరి ఈ సవరణ దేనికోసమో నాకేమీ అర్థం కావడంలేదు. అందుచేత మొత్తంగా దీనిని ఉపసంహరించుకోవడం మంచిదని మాత్రం నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. జగన్నాథం (నరసన్నపేట) :—అధ్యక్షా, యిప్పుడు యీ బిల్లు తాలూకు వుద్దేశ్యం చూస్తూంటే యిప్పుడు ప్రభుత్వం ఏదైనా కార్యం చేపట్టడానికి ఉద్దేశ్యం వారికి ఉన్నప్పటికీ, ఏదో మొగమాటంవల్ల ఒత్తిడివల్ల కానీ, ఆ పని చేయడంలో యిప్పుడు యీ చట్టంవల్ల వారు వారికి వున్నటువంటి బాధ్యతను విస్మరించి ఏదో విధంగా తప్పించుకోడానికి, సాకు చెప్పడానికి తగినటువంటి విధంగా ఈ బిల్లును తీసుకువస్తున్నారే కాని మరి దీనివల్ల ఏమీ పెద్ద ఉపయోగం వున్నదని మేము అనుకోవడం లేదు. ఇప్పుడు అక్కడక్కడ ఏదో ఒత్తిడివల్ల పనిచేస్తూ వస్తున్నారు. ఏ కాంగ్రెస్ మెంబరు ఒత్తిడివల్లనో లేకపోతే మరొక కారణంవల్లనో కాని చేయడం వలన ఎప్పుడైనా ముఖ్యమైనటువంటి పని కూడా చేయవలసి వచ్చినప్పుడు యిదిగో ఈ చట్టం మాకు అడ్డుగా వున్నది, అందుచేత మీ పనిని మేము చేపట్టడానికి చాలా బాధ పడుతున్నాము. చేయలేమని చెప్పడానికి తగినటువంటి జవాబు చెప్పడానికి ఈ బిల్లు పనికి వస్తుందని నేను భావిస్తున్నాను. తరువాత శ్రీ ప్రగడ కోటయ్యగారు తన ఉపన్యాసం ప్రారంభిస్తూ ప్రతి పక్షాలు ఎందుకు యింత ఆందోళన చేస్తున్నారు. దీని క్రింద, యిది రైతు పని కొత్త పన్ను మాత్రం కాదే అని చెప్పి వారేమో చెప్పారు. కాని నేనొక ఉదాహరణ చెప్తున్నాను. ఎద్దు తాలూకాకు పుండు బాధ దానికే తెలుస్తుంది కాని, అది ఎటువంటి బాధో దానికే తెలుస్తుంది. కాని దానిని పొడుస్తున్న కాకికి మాత్రం తెలియదని నేను మనవి చేస్తున్నాను. ఇక్కడ దీనివలన రైతుకు ఎంత బాధపడవలసి వస్తున్నదో ఆయన ఏమైనా కొంచెం గ్రహించి వున్నట్లయితే ఆయన ఆ మాట అనక పోయుండునేమో, కాని నేడు యిప్పుడు ఎసెంబ్లీలో తెచ్చినటువంటి బిల్లులో సగానికి రైతుకు, రైతు భూమికి సంబంధించి పన్నులు వేసే చట్టాలకు తీసుకువచ్చారు కాని మరొక విధంగా కాదు అని మాత్రం మనవి చేస్తున్నాను. క్రిందటి సంవత్సరం మీరు registration charges బిల్లు పెంచారు, stamp duty ని పెంచారు. ఇవి రైతుకు సంబంధించినటువంటి సమస్యలే. మరి మీరు 1962 లో అధిక శిస్తుల బిల్లు తీసుకు వచ్చారు. అది కూడా రైతుకు సంబంధించినటువంటి సమస్యే. ఇన్ని వుంటూండగా ఈ నాడు మీరు Betterment levy అనే పేరుతో ఈ నాడు ఈ విధంగా చట్టానికి ఈ సవరణ తీసుకు రావడం అనేది రైతుకు చాలా దెబ్బ అని మాత్రం మనవి చేసుకుంటున్నాను. ఈనాడు రైతు ఏ పరిస్థితులలో నున్నాడో నేను వేరుగా చెప్పనక్కరలేదు. రెండెకరాలు, మూడెకరాలు వున్నటువంటి రైతు తనకు వచ్చేటటువంటి రాబడి సరిపోక భూమిని అమ్ముకుంటూ మరి కొందరు rik-shaw లు లాగుకోడానికి పోతున్నారు. మరి కొందరు కూలి చేసుకోడానికి పోతున్నారు. ఇంక మరికొందరు ఏదో ఒక పనిని చేసుకోడానికి పోతున్నారనేటటువంటి పరిస్థితులున్నాయి. ఇది ప్రభుత్వానికి తెలీనిది కాదు. మరి అటువంటి రైతులను

ఈ నాడు betterment levy ని కట్టడానికి ముందుకురండి అని చెప్పడంలో యిప్పుడు ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో ఈ చట్టాన్ని తీసుకువస్తున్నదో నాకు అర్థం కావడం లేదు. ఇప్పుడు యిందులో నూటికి 66 మంది లిఖిత పూర్వకంగా ముందుకు వచ్చినట్లయితే ఈ పని చేపడతామని వారంటున్నారు. కాని దీనివల్ల మరొక పెద్ద ప్రతిబంధకం వుంది. అసలే దీనిని నేను సమర్థిస్తున్నానని కాదు. ఇప్పుడు గ్రామాలలో వున్నటువంటి రైతుల్లో ఎంతమంది స్తోమతవున్న రైతులు వున్నారని ప్రభుత్వం అనుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు. స్తోమత వున్నవారు నూటికి పదిమందైనా వున్నారా ? అని నేనడుగుతున్నాను. ఇప్పుడు నూటికి 66 మంది అని లిఖితపూర్వకంగా ముందుకు వచ్చినప్పుడు మేము ఈ పనిని చేస్తాము అని అంటే కనీసం బుద్ధిమంతులు ఎవరైనా వుంటే యిదిగో ఈ 10 మందీ ఈ betterment levy ను యివ్వడానికి సిద్ధంగా వున్నాం అని చెప్పి వచ్చినప్పటికీ కూడా నూటికి 66 మంది లిఖితపూర్వకంగా ఇచ్చి వున్నారని అనడంలో ఆ పనిని చేయడానికి వారు తగినటువంటి అవకాశం లేకుండా చేసుకుంటున్నారేమోనని నేననుకుంటున్నాను. మీరు ఆ విధంగా అనుకున్నప్పుడు contribution ఏదో కావాలంటే యిదిగో యింత మొత్తం యిస్తే మేము ఈ పనిని చేపడతామని అంటే బాగుంటుందేమో కాని నూటికి 66 మంది రైతులు వ్రాతపూర్వకంగా యివ్వాలని చెప్పడంలో అది సబబు కాదేమోనని నేననుకొంటున్నాను. ఇదిగో యింత మొత్తం మీరు యిచ్చినట్లయితే మొత్తం పైన ఈ ఆయకట్టులో నున్నటువంటి ఈ పని చేయడానికి సిద్ధంగా వుంటామని అనడంలో అది సబబేమో కాని వ్రాతమూలకంగా 66 మంది రావాలనడం సమంజసం కాదని నేననుకుంటున్నాను. అందుచేత మంత్రిగారు దీనిని ఆలోచించాలని నేను మనవి చేస్తున్నాను. యికపోతే మంత్రిగారేదో సమాధానం చెప్తున్నారు. ఇప్పుడేదో కొన్ని కొన్ని పనులు పూర్తి కాకుండా ఉండిపోతున్నాయి. అందుచేత అది పూర్తి చేసుకోడానికి ఈ Betterment tax వేస్తున్నారు అని చెప్పుతున్నారు. కాని ఈ Section లో ఉన్నటువంటి wording (3) a, లో, "ఒక పని నిర్మాణం, విస్తరణ లేక మార్పు పూర్తి చేయడం వల్ల లాభము పొందే భూములన్నింటికీ వేస్తాము అంటున్నారు. మరి నిర్మాణం అంటె ఎటువంటి అర్థం ప్రభుత్వము తీసుకొంటుందో నాకు అర్థం కావడం లేదు. నిర్మాణం అంటె ఏమిటి, ఒక పని ప్రారంభించడం, పూర్తిచేయడం కూడా నిర్మాణమే. అందుచేత రేపు ఏదైనా కొత్తగా ప్రాజెక్టు కట్టవలసిన పరిస్థితి వచ్చినప్పుడు, ఇది నిర్మాణంలో ఉంటుంది. అందుచేత ఈ పని చేపట్టుతాము. నిజంగా ఇదే పద్ధతి అయినప్పుడు, శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు take up చేయవలసిన పరిస్థితి ఉన్నది. మరి ఈ పద్ధతిలో contribution ఇస్తేనే తప్ప చేయము అనేటటువంటి పరిస్థితి కల్పించినప్పుడు, మరి శ్రీకాకుళం జిల్లా గురించి నేను చెప్పనక్కరలేదు ఎంత వెనుకబడి ఉన్నదో, మరి దానికి 13 కోట్లు అవుతుందో, 20 కోట్లు అవుతుందో, 25 కోట్లు అవుతుందో తెలియదు. మీరు contribution ఇస్తే తప్ప చేయము అంటె, మీరు శ్రీకాకుళం జిల్లాకు వంశధార

ప్రాజెక్టు పూర్తిగా లేకుండా చేయడానికి తగిన అవకాశాలు కల్పించినవారు అవుతారు ఈ చట్టములో ప్రభుత్వము. అందుచేత ఈ betterment levy లేకుండా అసలు బిల్లును ఉపసంహరించుకోవాలని మంత్రిగారిని నేను కోరుతున్నాను.

ఇకపోతే, రైతులకు డబ్బు లేనప్పుడు Land Mortgage Banks కావలసివస్తే మీకు ఋణాలు ఇస్తుంది. ఆ ఋణాలు మీరు తీసుకొని Betterment Contribution కట్టవచ్చును కదా అంటున్నారు. ప్రభుత్వంవారేమో ఇప్పుడు చేసినటువంటి అప్పులకు వడ్డీ తీర్చడానికి మళ్ళీ అప్పులు చేసేదానికి ప్రభుత్వానికి సరిపోతుందేమోగాని తినడానికి గతి లేనటువంటి రైతు contribution కట్టడానికి Land Mortgage Bank నుంచి అప్పులు తీసుకువచ్చి 11 percent Interest కట్టండి, మీకు మేము ఏమో 6 percent కావలసివస్తే interest ఇస్తాము అని ప్రభుత్వము చెప్పడం సమంజసం కాదేమో అని చెప్పుతున్నాను. అది కూడా మీరు ఆలోచించండి. ఈ రైతుకు తిండికిలేని పరిస్థితి ఉంటె, భూమిపైన అప్పు తీసుకువచ్చి Betterment కట్టమని అనడం ధర్మంకాదు అని నేను అనుకొంటున్నాను. ఇప్పటికే చాలావరకు పన్నులు భారము మోయలేక బాధపడుతున్నారు. తరువాత limit కూడా 10 లక్షలు అంటున్నారు. కాని ఆ సంఖ్య కొంత హెచ్చించడం మంచిదేమోనని నేను అనుకొంటున్నాను. కనీసం 10 లక్షలు, 25 లక్షలు రూపాయలు పైన ఉంటె దాని contribution కొంతవరకు వసూలుచేస్తే అది కొంతవరకు బాగుంటుందేమో. పది లక్షలు అది చాలా చిన్న figure. అందుచేత దానిని కనీసం 25 లక్షల వరకు పెంచితే బాగుంటుందని నా అభిప్రాయము. ఇప్పటికే రైతుకు పన్నుల భారము ఎక్కువ ఉండడంవలన, ఇప్పటికే production దెబ్బతింటున్నదని ప్రభుత్వానికి తెలుసుననుకొంటాను. ఇప్పుడు మీరు ఎన్నో చట్టాలు తీసుకొనివస్తున్నారు దాంట్లో ముఖ్యంగా రైతుకు సంబంధించి భూమికి సంబంధించిన చట్టాలు తీసుకువస్తున్నారు. దాని వలన ఉత్పత్తి ఎంతగా దెబ్బ తిన్నదో చెప్ప నక్కరలేదు. మీరు కోట్ల కొలది రూపాయలు వ్యవసాయం గురించి ఖర్చుపెడుతున్నారు. కాని మీ లెక్కలే చెప్పుతున్నాయి ఉత్పత్తి పడిపోతున్నదని. మరి ఉత్పత్తి పడిపోవడానికి కారణం ఏమిటి అని అడుగుతున్నాను. రైతుకు భూమిపైన ఉన్నటువంటి శ్రద్ధ తగ్గిపోవడమే దానికి కారణం తప్ప మరొకటి కాదు. అందుచేత, రైతుకు శ్రద్ధ కలిగించడానికి తగినటువంటి అవకాశాలు కల్పించాలి. అందుచేత ఈ Betterment levy అనేది సరియైన పద్ధతికాదు. దానిని మీరు విరమించుకోవాలని నేను మంత్రిగారినికోరుతున్నాను. ఏదో 50ఎకరాలకు మీరు Betterment Levy తీసుకువచ్చినప్పుడు దీనికి పెద్దopposition లేదు,వ్యతిరేకతలేదని చెప్పారు. మేము ఎప్పుడుకూడా దీనిని వ్యతిరేకిస్తూనే ఉన్నాము అనాడు బిల్లు ఏదో pass అయిందనిచెప్పి దీనిని ఏదో సమర్థిస్తున్నాము గాని లేకపోతే ఈనాడు వ్యతిరేకించ లేదని అనుకొంటె చాలా పొరపాటు. రైతుకు సంబంధించిన సమస్యలన్నిటినికూడా మేము వ్యతిరేకిస్తున్నాము. ఏదో opposition లో ఉన్నాము అని వ్యతిరేకించడం కాదు. అది నిజంగా ఉన్నటువంటి సరియైనటువంటి పరిస్థితిని గ్రహించుకొని దానిని వ్యతిరేకిస్తున్నాము.

Opposition for opposition sake అని మాత్రం కాదని చెప్పుతున్నాను. అందుచేత ఇటువంటి పరిస్థితులలో ఈ బిల్లును withdraw చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. Congress Benches లో కూడా ఇది సమంజసంగా లేదని వారు కూడా చెప్పుతున్నప్పుడు ఇది ఉపసంహరించుకోడానికి మంత్రిగారు ఎందుకు సిద్ధపడరు అని వారిని నేను కోరుతూ ఈ అవకాశము ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు :— అధ్యక్షా, నేను ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు చెప్పినాను. మొట్టమొదట reading లోనే. ఇదేమి కొత్త బిల్లు కాదు. ఇందులో కొత్త సూత్రం ఏమీ లేదు. 1964 లో మనము amendment చేసినాము. Advance Betterment Levy తీసుకోవచ్చును అని అన్నామేగాని, ఇంకా Advance Betterment Levy వసూలు కావడంకూడా ఇంకా జరగనేలేదు. నోటీసులు ఇవ్వడంచేత చాలా సమయం దానికి పడుతున్నది. అదంతా కొత్తగా మొదలుపెట్టబోయే పనులకోసం. ఇప్పుడు కొంత మంది సభ్యులు సెలవిచ్చినారు. ఈ Advance Betterment Levy ఇవ్వకపోతే పని మొదలుపెట్టరా అని. మొదలుపెట్టకూడదని ఎక్కడా లేదు Advance Betterment Levy గనుక ఇచ్చినట్లయితే. పని వెంటనే తీసుకొనేటటువంటి బాధ్యత ప్రభుత్వముమీద ఉన్నది. దీనివలన ప్రభుత్వముమీద ఒక బాధ్యత వేయబోతున్నారు. ఎందుకంటె. ఆ రైతుకు అక్కడ లాభము ఉంటుంది గనుక వారు ఇంకా ఎక్కువ కాలము వేచిఉన్నట్లయితే ఆ లాభము వారికి దొరకదు గనుక వారియొక్క కోరికమీద అంటె 66 per cent అక్కడ ఉన్న రైతులు ఇది మాకు ఇప్పుడు కావాలి మేము ఈ డబ్బు ఇవ్వడానికి తయారుగా ఉన్నాము అని వారు చెప్పినప్పుడు, అది చెప్పుతూ, ప్రథమ instalment లో 3/5ths, మొత్తము Betterment Levy లో కాదు. first instalment లో 3/5 ths, ఆ డబ్బు దాఖలు చేసినట్లయితే ప్రభుత్వముమీద ఒక బాధ్యత పడుతుంది. ఇది ప్రభుత్వము ఎందుకు చేయరాదు అంటారు, చేస్తుంది ప్రభుత్వము, తన దగ్గర డబ్బు ఉన్నప్పుడు చేస్తుంది. Priority అంటె, వెనుకబడిన ప్రాంతాలకు priority ఉంది; డెల్టా ప్రాంతములో మెట్ట ప్రాంతముగాని, లేక తెలంగాణా ప్రాంతముగాని, రాయలసీమగాని అక్కడి priority ఉన్నది. ఇప్పుడు ఏదైనా ఒక project అభివృద్ధి పొందిన area లో ఉన్నదనుకోండి, వారి దగ్గర డబ్బు ఇచ్చే శక్తి ఉన్నదనుకోండి, మరి వారు డబ్బు ఇచ్చి కోరుతున్నప్పుడు, ఆ పని తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వముమీద ఉన్నది. ఆ బాధ్యత 1964 లో ఇదివరకు కొత్త పనులకోసం పెట్టుకొన్నది. ఇప్పుడేమయిందంటే, 8 medium and major projects పనులు మొదలు పెట్టారు. వీటికి ఎక్కువ కాలము పట్టేటట్లు ఉన్నది. గౌరవ సభ్యులు, గోపాలకృష్ణయ్యగారు చాలా సవిస్తరంగా చెప్పినట్లుగా, ఎంత ఎక్కువ కాలము పడుతుందో ప్రాజెక్టుకు అంత ఎక్కువ నష్టము, ప్రజలకు నష్టము, ప్రభుత్వానికి నష్టము. ఎంత తొందరగా ముగించగలిగితే అంత మంచిది. ఇప్పుడు ఈ projects ఏమంటే—వంటిగడ్డ రిజర్వాయరు స్కీము, గుంటూరు వరాహా రిజర్వాయరు స్కీము, గుంటూరు ఛానల్ స్కీము, తుంగభద్ర హైలెవెల్ కెనాల్ స్కీము 2, ఊతచెట్టుదారి స్కీము, ఈ

పనిమిది మొదలుపెట్టారు. ఇది పూర్తి కావాలి. దీనికి కొంత ప్రజలనుంచి సహాయ సహకారాలు రాకపోతే ఎక్కువ కాలము పడుతుంది. ప్రభుత్వము మొదలుపెట్టిన తరువాత చేయక తప్పదు. కాని ఈవేళ priorities ఉండి, వెంటనే కావాలన్నట్లయితే దీనికి Advance Betterment Levy కావాలి. ఇప్పుడేమిటంటే, ఈ Betterment levy పని పూర్తి అయిన తరువాత తీసుకోవడమా లేక advance గా తీసుకోవడమా? ఎట్లూ, పూర్తి అయిన తరువాత తీసుకోక తప్పదు. కాని యిది advance గా తీసుకొన్నప్పటికీ, ఇది తరువాత దాంట్లో మినహాయింపబడి adjust చేయబడుతుంది. కాని రేపు పని పూర్తి అయిన తరువాత ఇవ్వబోయేది ఈవేళ ఇస్తే ఈ పనికూడా తొందరగా అవుతుంది, వెంటనే లాభముపొందవచ్చు, మీ పొలాలు త్వరగా బాగుపడతాయి, మీ సంపద పెరుగుతుంది. ఇవ్వగలిగినచోట్ల తీసుకోకపోతే ఎట్లా? నిజామ్‌సాగర్ క్రింద ఎడ్వాన్స్‌డ్ బెటర్‌మెంట్ లెవీకోసం ప్రయత్నంచేస్తున్నాము. అది డెవలప్ అయి వున్న ఏరియా, కాని అది ప్రెకేరియస్ ఏరియా అవుతుంది. ఆ నిజామ్‌సాగర్‌లో సిల్టింగ్‌వల్ల నీరు తక్కువ అవుతున్నది. ఆ డెవలపు ఏరియాకు ఎన్ని ఎకరాలకు నీరు రావలెనో అంత నీరు దొరకటంలేదు. దానిని స్టెబిలైజ్ చేయవలెను. అక్కడి ఆయకట్టుకు సంపూర్ణంగా లాభం దొరకవలెను. దానికోసం వారు బెటర్మెంట్ లెవీ యివ్వటానికి సిద్ధంగా ఉన్నారు. అది తీసుకోవటం జరుగుతున్నది. మా దగ్గర డబ్బు ఉన్నా ఇవ్వము. ప్రభుత్వమే చేయాలంటే-చేస్తుంది. కాని ఇవాళ-ప్రతిచోట ప్రాజెక్టులు కావాలనే కోరిక ఉంది. నీరు ఆపాలని వుంది. ఇరిగేషన్ లేనిదే వ్యవసాయం బాగుపడదు. మెట్ట పైరుకన్నా మాగాణి పైరు ఆరింతలు ఎక్కువ పండుతుందని నాకు అంచనా ఉంది. మెట్ట వ్యవసాయంలో రెండు బస్తాలు పండితే మాగాణిలో 12 బస్తాలు పండటానికి అవకాశం ఉన్నది. ఇవాళ నీరు ఉండి, ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ ఉపయోగిస్తే ఎక్కువ పంట అభివృద్ధి అయ్యే అవకాశం ఉంది. సంపద పెరిగే అవకాశం ఉంది. మనం ఈవాళ ఈ తర్జనభర్జనలుపడి ఆ సంపదలో పెరుగుదలను ఆపుదామా? కొన్ని ప్రాంతాలలో రైతుకు ఇచ్చేశక్తి ఉంది. రైతుకు యిచ్చే శక్తిలేనిచోట్ల, వారికి బొత్తిగా అన్నము దొరకనిచోట్ల వారు ఆ పనులు చేయమని అడగరుకదా. నూటికి 66 మంది అడగవలెను. వేలిముద్ర వేయటంకాదు. మొదటి ఇన్‌స్టాల్‌మెంట్‌లో మూడుపైబై ఐదవవంతు దాఖలు చేయాలి. ఆ రెండూ పూర్తయినపుడే ప్రభుత్వము మీద బాధ్యత పడుతుంది. ఈ బిల్లువల్ల ప్రభుత్వముమీద బాధ్యత పడుతున్నది. ఇది ప్రజలమీద వత్తిడి వేయటము కాదు. నిలువుదోపిడీలు అని సి. వి. కె. రావుగారు అన్నారు. ఇది ఆపరేషనులో వచ్చిన టెర్మినాలజీ. ఇది నిలువు కాదు, దోపిడీకాదు ఇది ప్రభుత్వముమీద బాధ్యత వేయటము.

శ్రీ సి. వి. కె. రావు :—ప్రజలతో నిత్యం తిరుగుతూ వారి బాగోగులు, కష్టాలు చూసి చెప్పాను.

శ్రీ వి. బి. రాజు :—ఇది ప్రభుత్వముమీద [illegible] వేయటము. [illegible] రు. లకు [illegible] వర్క్సు 31 మైనర్ ఇరిగేషను [illegible] ఇవాళ [illegible]లో ఉన్నవి. అవి పూర్తి కావాలి. రైతులు [illegible] వస్తాయి. వారు [illegible] డబ్బు యిస్తామంటున్నారు. కాబట్టి ఇక్కడ ప్రభుత్వం బలవంతపెట్టటం అన్నది లేదు. ప్రభుత్వం బలవంతపెట్టి సంతకాలు తీసుకొంటున్నారు అని ప్రభుత్వంమీద [illegible] చాలా శోచనీయమైన సంగతి. ఉన్న పనులు పూర్తిచేయటానికి ప్రభుత్వానికి ఇబ్బందిగా వుంది. కొత్త [illegible] తీసుకొనుటకు [illegible] చేస్తుంటాం. ప్రజలకు శక్తి వున్నచోట్ల, వారు యీ విధంగా ముందుకు వచ్చినచోట్ల యీ పనులు వెంటనే పూర్తిచేసి ఆ లాభాన్ని వారికి కలుగజేయుటమే ప్రభుత్వ ఉద్దేశ్యము. 4 వ ప్రణాళికలో వ్యవసాయ అభివృద్ధి ప్రతి సంవత్సరం నూటికి 5 వంతులు కావాలని అనుకొన్నాము. అటువంటప్పుడు—యీ [illegible] ఫైనాన్సింగ్ స్కీమును మనం తీసుకోకపోతే కేవలం టాక్సు కలెక్షనుమీద పనులు చేయలేము. ప్రభుత్వ బొక్కసానికి డబ్బు రావడానికి మూడు మార్గాలు. పన్నులువేస్తే లిడరారు. ఇక రెండవది— అప్పులు తీసుకోవటము. అప్పులక్రింద వడ్డీ చెల్లింపు ఎక్కువ అవుతుంది. ఇప్పటికే వడ్డీ యివ్వలేక బాధపడుతున్నాము. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం దగ్గర తీసుకొన్న అప్పులకు 23 కోట్ల రు. ల వడ్డీ యివ్వవలసివస్తున్నది. అంత వడ్డీతో అప్పులుచేసి యీ పనులు నడపలేము. నాగార్జునసాగర్ యివాళ చాలావరకు పూర్తి అయింది. దానిమీద ఈనాడు వస్తున్న ఆదాయం ఏమివున్నది? కొత్తగా కట్టిన పెద్ద ప్రాజెక్టులమీద ఆదాయం రావడం యింకా మొదలుకాలేదు. ప్రభుత్వంచేసే అప్పులవల్లనే ఈ కార్యక్రమం పూర్తికావటంలేదు. మూడు—విరాళాలవల్లకూడ కావాలి. అందువల్ల డ్రయినేజ్ సెస్సు స్కీముకూడ మనం తీసుకొన్నాము. "వారివద్దనుండి విరాళాలు కంట్రిబ్యూషనుముందు తీసుకోవద్దు. ఆ ప్రజలను అట్లాగే బాధపడనివ్వండి; వారికి నీరు అక్కరలేదు; మీదగ్గర సొమ్ము ఎక్కువ వున్నప్పుడే పని చేయండి" అంటే చాలాపడుతుంది. ఈ స్కీమ్ ఎక్కువ చేయటంకోసం, సంపదను పెంచటంకోసం ఈ బిల్లు తెచ్చినపుడు—దీనిని ఏదో అభివృద్ధి నిరోధక శాసనం అంటే నేను ఏమి సమాధానం చెప్పాలి?

శ్రీ సి. వి. కె. రావు :—శాసనం అంటే—నిర్బంధం ఉంటుంది, వివిధ దశలలో రైతులపైన వత్తిడి వస్తుంది. అందుచేత వద్దు అంటున్నాము.

శ్రీ వి. బి. రాజు :—నిర్బంధంచేసి పన్నులు వసూలుచేసి ఖర్చుపెట్టేకన్నా ఎక్కువ వడ్డీ ఇవ్వలేక బాధపడుతూ అప్పులు తీసుకువచ్చేదానికన్నా నిజంగా వారు వాలంటరీగా విరాళాలు ఇస్తే తీసుకొని పనిచేయటం అన్నిటికంటే మంచిదికదా డెమాక్రసీలో. స్వతంత్రపార్టీవారు అపోజ్ చేస్తున్నారు. పోనీ—పన్నులు ఎక్కువ వేయమంటారా? అయితే ప్రతిదానికి ఒకటే మందు చెబుతారు. మీరు దుబారా ఖర్చు చేస్తున్నారు—అని అంటున్నారు.

శ్రీ సి. వి. కె. రావు :—మీరు దుబారా ఖర్చులు చేయలేదంటారా? చేయలేదని మీరు గుండెమీద చేయివేసుకొని చెప్పండి.

శ్రీ వి. బి. రాజు :—మన రాష్ట్రప్రభుత్వం అబ్సర్వ్ చేస్తున్నంత ఎకానమీ ఇంక ఎవరూ ఎక్కడా అబ్సర్వ్ చేయటంలేదు. మన సిబ్బందికి జీతం, డి ఎ. పెంచలేకపోతున్నాము. అసలు అసెంబ్లీ మెంబర్స్‌కు కోరినంత యివ్వలేక పోతున్నాము. మనం కూర్చున్న యీ హాలు టౌనుహాలు. దానిని అసెంబ్లీహాలుగా ఉపయోగిస్తున్నాము ఎందుచేత? డబ్బు లేకనే. దుబారా ఖర్చు అవుతున్నదని ఎందుకు అంటారు? సెక్రటేరియట్ విషయం చూడండి. చండిఘర్‌కు, మద్రాసుకు పోయి చూడండి.

శ్రీ ఎ. మాధవరావు :—అక్కడకుపోయి చూశాము. ఒకటి చెబుతున్నాను. మనకు డబ్బులు తీసుకువచ్చే దమ్ములులేకుండా—ఇట్లా ఉన్నాము.

శ్రీ వి. బి. రాజు :—ఇక మెడకు పెడితే కాలికి, కాలికిపెడితే మెడకు—ఈ చర్చవల్ల లాభం లేదు.

శ్రీ సి. వి. కె. రావు :—"నీ దగ్గర నేర్చుకొన్నదే నీరజాక్ష..."

శ్రీ వి. బి. రాజు:—పని పూర్తి అయినతరువాత. ఆ పనియొక్క కాస్టు లక్షన్నర రూ. లు ఉంటే దానిమీద బెటర్‌మెంట్ కంట్రిబ్యూషన్ తీసుకొనటానికి ఇదివరకే శాసనం ఉంది. 64 లో ఆ శాసనానికి అమెండుమెంటు తీసుకొనివచ్చినపుడు ఏదైనా కొత్తగా పని తీసుకువచ్చినప్పుడు అడ్వాన్సు బెటర్‌మెంట్ కంట్రిబ్యూషన్ తీసుకొనటానికి శాసనసభవారు ప్రభుత్వానికి అధికారం యిచ్చినారు ఇపుడు పని మొదలుపెట్టి, కొంతవరకు పనిచేసి ఇంకా మిగిలినపని 10 లక్షలకన్నా ఎక్కువ విలువ ఉంటే దానికికూడా ఎడ్వాన్స్ బెటర్‌మెంట్ కంట్రిబ్యూషను తీసుకోవచ్చును అనేది ఈ చిన్న అమెండ్‌మెంట్. దీనికోసం యింత పెద్ద రాద్ధాంతం అవసరం లేదు. అది అందరూ ఏకగ్రీవంగా ఆమోదిస్తారని నమ్ముతున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—మీరు చిన్న అమెండ్‌మెంట్ అని చెప్పి ప్రాణాలు తీస్తుంటారు.

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution and Advance Betterment Contribution) (Amendment) Bill, 1968 be read a first time."

The motion was adopted :

Sri V. B. Raju :—I beg to move :

"The Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution and Advance Betterment Contribution) (Amendment) Bill, 1968 be read a second time."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, సెలక్టు కమిటీకి పంపించమని మేము అమెండ్‌మెంట్ ఇచ్చాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అది సమయంలో రాలేదు. సమయం తర్వాత వచ్చింది అది తీసుకోవడానికి వీలుందా?—మీరు చెప్పండి. ఇక టైమ్ ప్రిస్క్రయిబ్ చేయటం ఎందుకు? హౌస్‌లో లేనివారికి యీ అమెండ్‌మెంట్ వచ్చిందని తెలియాలి కదా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇది తమరి డిస్క్రిషన్‌లో ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు గవర్నమెంటువద్దకువెళ్ళి అడిగి—అటువంటి సవరణ ఏదైనా పెడుతుందేమో చూసుకోండి. మీరు వెళ్ళి గవర్నమెంటుతో సంప్రతింపులు చేసుకొని, వారు ఒప్పుకుంటే, వారు పెడితే చూద్దాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—టైము అయిపోయినతరువాత వచ్చినప్పటికి ఎలవ్‌చేసిన సంఘటనలు వున్నవి. ఇది పెద్ద విషయమేమీ కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—టైమ్ అయిపోయింది. హౌస్ ఒప్పుకుంటే నాకు అభ్యంతరం లేదు.

శ్రీ వి. బి. రాజు :—హౌస్ రూలుకు వ్యతిరేకంగా ఒప్పుకుంటుందా ?

శ్రీ పి. సుబ్బయ్య :—హౌస్ యీజ్ ఆల్ పవర్‌ఫుల్.

శ్రీ కె. ప్రభాకరరావు :—ఇప్పుడు కొన్ని వర్క్స్ జరుగుతున్నవి. ఇదిగనుక పాస్‌గాకపోతే ఆ పనులన్నీ ఆగిపోయే ప్రమాదమున్నది. క్రిందనుంచి కలెక్టర్సు వ్రాసినందువలన యీ సవరణ తీసుకొచ్చారు. అందువలన దీని అవసరం చాలా వున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—ఆ కలెక్టర్సు మమ్ములను అడగలేదు.

శ్రీ బి. నరసింహారెడ్డి :—అభివృద్ధి పనులకొరకు చాలా ఆందోళన పడుతున్నారు; మేము ప్రపోజల్సు చెబితే ఆలోచిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—చాలా సీరియస్‌గా ఆలోచిస్తాం.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, తమకు పవర్ వున్నది. ఎక్స్‌ట్రాడినరీ పవర్ క్రింద తీసుకోవచ్చు. ఈ డిస్కషన్ తరువాత వారిలోకూడా మార్పు వచ్చి వుండవచ్చు.

Sri V. B. Raju :—These things will become a precedent.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—స్పీకర్‌గారు ఎప్పుడైనాసరే తీసుకునే అధికారం వుందంటారా; లేదంటారా ? చెప్పండి. మీకు ఎక్స్‌ట్రార్డినరీ పవర్ వుంది. ఎప్పుడుబడితే అప్పుడు ఎలవ్ చేయవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :– గవర్నమెంటు అమెండుమెంటు ఏమైనా వస్తే హౌస్ అంతా యాక్సెప్టు చేయవచ్చు........

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— తెలుగులో ఒక సామెత వుంది: 'ఆయనే వుంటే మంగలివాడు ఎందుకు ?' అని. (నవ్వులు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— ఆ సామెత బాగుందో, లేదో నాకు తెలియదు గాని........

శ్రీ బి. నరసింహారెడ్డి :—ప్రపోజల్స్ మేము చెబితే ఆలోచిస్తామన్నారు. సెలెక్టు కమిటీలో మేము పెట్టడానికి అది ఒక వేదికగదా........మంత్రిగారిని ఒప్పుకో మనండి, సెలెక్టు కమిటీకి పంపించడానికి. మంత్రిగారు స్వయంగా అన్నారు—'మీ ప్రపోజల్సు ఏమిటో చెప్పమని; అందుకు సెలెక్టు కమిటీ ఒక వేదికగదా.

శ్రీ పి. సుబ్బయ్య :— గవర్నమెంటు ఒప్పుకోకపోతే, స్పీకర్‌గారు రెస్క్యూకి రావాలి.

Mr. Deputy Speaker :—The opposition will have so many opportunities later on. It will be very difficult for the Speaker to use his discretion in matters like this I wish members do not press for this. Are you proposing to have your motion moved.

Sri P. Subbayya :–You have got inherent powers to admit.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా. నా రిక్వెస్టు ఏమిటంటే–మంత్రిగారికి కూడా ఆత్మగౌరవం ఉన్నది. ఆయనను ఆలోచించుకోనివ్వండి. ఆలోచించి చెప్ప మనండి.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, ఇది చాలా సీరియస్ అయిన వ్యవహారం. రాష్ట్రంలోని రైతాంగమంతా యిక్కడ మనం ఏమీ చేస్తున్నామనేది గమనిస్తున్నారు. కనీసం దీనిని ప్రజాభిప్రాయానికి పంపించమని చెప్పినప్పటికీ మంత్రిగారు ఒప్పుకోవడం లేదు. చిన్నపెద్ద తారతమ్యం లేకుండా రైతాంగమునంతా ఒకేవిధంగా చూస్తున్నారు. కనీసం సెలెక్టు కమిటీకి పంపించడానికి ఒప్పుకోమన్నా ఒప్పుకోవడం లేదు. ఈ వ్యవ హారానికి మేము పూర్తిగా వ్యతిరేకం.

శ్రీ సి. వి. కె. రావు :—మంత్రిగారికి ఫైనల్ అప్పీల్ చేస్తున్నాను. దీనిని సెలెక్టు కమిటీకి పంపించినందువలన నష్టమేమీలేదు. పబ్లిక్ ఒపీనియన్‌కు పంపించి నందువలన నష్టమేమీలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఆయన ఒప్పుకోవడం లేదు.

శ్రీ సి. వి. కె. రావు :—తమద్వారా వారికి ఫైనల్‌గా అప్పీలు చేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద :— ప్రజాభిప్రాయానికి పంపించడం వలన లాభమేగాని నష్టమేమీలేదు. కనుక ప్రజాభిప్రాయానికి పంపించడానికి ఒప్పుకోవలసినదిగా వారిని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— సెలెక్టు కమిటీకి పంపిస్తున్నారో లేదో మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— ఆంధ్రదేశంలోకాదు, భారతదేశంలోనే మరణ సుంకాలున్నాయి. పుట్టినవారు చావక తప్పదుకదా. ఆ పన్నువలెనే యీ చట్టం ద్వారా ఈ పన్ను తీసుకోడానికి చేస్తున్నట్లుగా అనేకమంది అనుకుంటున్నారు. సెలక్టు కమిటీకి పంపించాలనే అభిప్రాయం ఇక్కడ చాలమంది చెప్పారు కాబట్టి యీ విషయం సింపథిటిక్‌గా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :— నాగిరెడ్డిగారి తుంగభద్ర ఎగువకాలవ మీద కంట్రిబ్యూషను వేయదలచుకున్నారా లేదా :

శ్రీ పి. సుబ్బయ్య :— మేము ఎంత చెప్పినప్పటికీ ప్రభుత్వవిధానంలో మార్పు రాలేదు. సెలక్టు కమిటికి పంపించడానికిగాని, ప్రజాభిప్రాయ సేకరణకుగాని—దేనికి ఒప్పుకోలేదు. ఇన్ని చెప్పినా ఒప్పుకోలేదు కాబట్టి డెమొక్రాటిక్ పద్ధతిలో మేము ఆంధ్ర రైతాంగం తరపున విధిలేని పరిస్థితులలో ప్రభుత్వం చూపుతున్న మొండి వైఖరికి ప్రొటెస్టు చేస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము.

శ్రీ వి. బి. రాజు :— నేను ఒక్కముక్క మాట్లాడలేదు. అసలు నేను మాట్లాడనే మాట్లాడలేదు........

శ్రీ ఎ. మాధవరావు :— అధ్యక్షా,........

(చాలమంది సభ్యులు లేచిరి)

Mr. Deputy Speaker :—No further clarification.

శ్రీ ఎస్. జగన్నాథం :— ప్రజాస్వామ్య పద్ధతిలో—యీ బిల్లులో పాల్గొనడానికి అవకాశం కల్పించలేదు కనుక ప్రొటెస్టుగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(Sri S. Jagannadham followed by the members of the Swatantra Party staged a walk-out).

Sri C. V. K. Rao :—God save the people from the clutches of these people.

(Sri C. V. K. Rao also staged a walk-out.)

శ్రీ బి. నరసింహారెడ్డి :— డెత్ లెవీ అడ్వాన్సు లెవీ తీసుకుందామనే దుష్ట స్వభావంగల బిల్లు కాబట్టి మేముకూడ ప్రొటెస్టుగా వాకౌట్ చేస్తున్నాము.

(Sri B. Narasimha Reddy followed by the members of the Communist Party (Marxists) staged a walk-out.)

శ్రీ జి. శివయ్య :—ఆయన రావణాసురుని కొంపులో విభీషణుడివలె కాంగ్రెసుకే ముప్పు తెస్తున్నారు, యిటువంటి బిల్లులు తెచ్చి కొబట్టి కాంగ్రెసుపార్టీ వారైనా కొంచెం ఆలోచించాలని చెబుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇక్కడ శాసనసభ్యులు సెలక్టు కమిటీకి పంపించమని వేడుకున్నారు, పబ్లిక్ ఒపినియనుకు పంపించమన్నారు. ప్రభుత్వం వినలేదు. ఇది దౌర్జన్యం, దుర్మార్గం-అంతకుమించి ఏమీలేదు. నేనుకూడ ప్రొటెస్టుగా వాకౌట్ చేస్తున్నారు.

(Sri G. Sivaiah and Smt. J. Eswari Bai also staged a walk-out.)

శ్రీ టి. నాగిరెడ్డి (అనంతపురం) :— ఫామిన్ ఏరియాస్‌లో కంటిన్యూ అవుతూ వుండే ప్రాజెక్టుల మీద పన్ను వేయదలచుకున్న బిల్లు యిది. అనంతపురం జిల్లాలో ఫామిన్ ఏరియా డిక్లేర్ చేశారు. అక్కడ యిప్పుడు హై లెవెల్ కెనాల్ సెకండ్ స్టేజిలో వుంది. ఆ హై లెవెల్ కెనాల్ రైతులపై అడ్వాన్స్ బెటర్మెంటు లెవీ వేయదలచుకున్నారు. ఫామిన్ ఇరాడికేషనుకు కాకుండా ఫామిన్‌ను ఇంక్రీజ్ చేయడానికి తోడ్పడే బిల్లు యిది. That is why Mr. Madhava rao went on asking whether you are going to put this Bill into action in Anantnapur on the high level canal. ఆయన ఏమి సమాధానం చెప్పరు. పలకరు. ఎందుకంటే ఇట్ యీజ్ టూ ఇర్కసం. పలకకుండా వుంటే అర్థం ఒక రకమైన అంగీకారం. హి యీజ్ ఇంటెంట్ అపాన్ డూయింగ్ ఇట్. అందువల్ల నేను ప్రొటెస్ట్ చేయక తప్పదు. సమాధానం చెప్పకపోతే మేము ఎందుకు వుండాలి.

(Sri T. Nagi Reddy also staged a walk out).

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution and Advance Betterment Contribution) Amendment Bill, 1968 be read a second time".

The motion was adopted.

CLAUSE 2

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 2 do stand part of the Bill"

The motion was adopted.

Clause 2 was added to the Bill.

CLAUSE 3

Mr. Deputy Speaker :—The question is :

"That clause 3 do stand part of the Bill".

The motion was adopted.

Clause 3 was added to the Bill.

CLAUSES 4 to 12

Mr. Deputy Speaker :—The question is :

"That clauses 4 to 12 do stand part of the Bill".

The motion was adopted.

Clauses 4 to 12 were added to the Bill.

Clause 1, Preamble and Long Title.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 1, Preamble and Long Title do stand part of the Bill".

The motion was adopted.

Clause 1, Preamble and Long Tiltle were added to the Bill

Sri V. B. Raju :—I beg to move : "That the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution and Advance Betterment Contribution) (Amendment) Bill, 1968 be read a third time".

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution and Advance Betterment Contribution) (Amendment) Bill, be read a third time."

The motion was adopted.

THE ANDHRA PRADESH ENTERTAINMENTS TAX (AMENDMENT) BILL, 1968.

Sri P. V. Narasimha Rao :—Sir, on behalf of the Chief Minister I beg to move :

"That the Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 1968 be read a first time".

Mr. Deputy Speaker :—Motion moved.

Sri Vavilala Gopalakrishniah :—2 per cent of the tax to be experded for the purpose of cinematograph films. దీనిని ఎందుకోసం తెస్తున్నారు? నిన్న ఎడ్యుకేషను మినిస్టరుగారు మన దేశంలో అభ్బీన్ వ్యవహారం జరుగుతున్నదని మాట్లాడుతూ దానిని నిరోధించకపోతే సారస్వతం పాడై పోతుంది. దేశం పాడై పోతుంది అని చెప్పారు. ఇప్పుడు యీ డబ్బులోంచి సినిమాలకు డబ్బు యివ్వబోతున్నారు. 50 వేలు 60 వేలు యిస్తున్నారు. నగ్న దృశ్యాలతో, నైలాన్ గుడ్డలతో వున్న ఆ సినిమాలు చూచిన పిల్లలు ఏమైపోవాలి? ఆ సినిమాలకు డబ్బు ఎందుకు యిస్తారు? గవర్నమెంటు ఏ సినిమాలకు ఇంతవరకు డబ్బు యిచ్చింది?

వాటిలో అశ్లీలతలేదని ఫీలయిందా ? లేక, ఆ విధంగావుంటే ఫరవాలేదనుకుంటున్నారా ? సినిమాలలో నృత్యాలపేరుతో చేస్తున్న వ్యవహారం ఏమిటి ? మునిసిపాలిటీకి యివ్వడానికి ఎవ్వరికీ అభ్యంతరం లేదు. 2 పర్సెంటు కల్చరుకోసం ఉపయోగపరచడానికి కూడా నేను వ్యతిరేకం కాదు. కాని, దానిని దేనికోసం వినియోగిస్తున్నాము ? యంగర్ జనరేషన్సులో — స్టూడెంట్సులో తగాదాలు — సమాజంలో రాళ్లురువ్వడం — ఇవన్నీ ఎక్కడనుంచి వస్తున్నాయి ? సినిమాలలో చూస్తున్నారు. స్కూల్సులో ఎడ్యుకేషను లేదు. మోరల్ ఎడ్యుకేషను లేదు. ఐడియల్ ఎడ్యుకేషను మనం యివ్వడంలేదు. వాళ్లు సినిమాలకు వెళ్ళి నేర్చుకొని వస్తున్నారు. పుస్తకాలలోవచ్చే అశ్లీలతను అరికట్టాలని నిన్న నిర్ణయించారు. ఇప్పుడు మళ్ళా సినిమాలకు డబ్బు యిస్తున్నారు. ప్రభుత్వం డబ్బు యిచ్చిన సినిమాలలో అశ్లీలత లేదని ప్రభుత్వం విశ్వసించిందా ?

శ్రీ సి. వి. కె. రావు :— ఇప్పుడు ఎంటర్‌టెయిన్‌మెంటు టాక్సు నుంచి లోకల్ అథారిటీస్‌కు 95 పర్సెంటు అదనంచేయడం సంతోషించదగ్గ విషయమే. అయితే, యిందులో 3 పర్సెంటు గవర్నమెంటుకు ఎందుకు ? అక్కడ ఉండే లోకల్ అథారిటీకి ఆదాయం సరిపోవడం లేదు. గవర్నమెంటు దానినుండి తీసుకోడం ధర్మంకాదు. లోకల్ అథార్టీస్‌కు వచ్చే ఆదాయం ప్రాపర్టీ టాక్సువల్ల వస్తుంది. రెమ్యునరేటివ్ ఎంటర్‌ప్రైజెస్ వల్ల వస్తుంది. వాటినుండి ఏమీ తీసుకోడంలేదు. మార్కెట్లవల్ల కాని మరొకదానివల్ల కాని వస్తుంది. స్థానిక స్వపరిపాలన సంస్థలకు ఆదాయం సరిపోక పనులు చేయలేకపోతున్నాయి. ఎంటర్‌టెన్మెంటు టాక్సుపూర్తిగా వారికి వదలివేస్తే మంచిది. మిగతా ఆదాయాలు ప్రభుత్వానికి ఉన్నాయి. వావిలాల వారు చెప్పినట్లు — two percent of the proceeds of the tax to be expended for the purposes of promoting the cinematograph films and arts ; సినిమాలు బొమ్మలు అన్నీ తెచ్చి గోడలపై అంటిస్తున్నారు. వాటిని బాగా ప్రమోట్ చేస్తున్నారు. ప్రవేటు సొసైటీలుగా ఏర్పడి ఎడ్యుకేట్ చేయాలికాని 2 పర్సెంటు తీసుకోడం ధర్మంకాదు. గవర్నమెంటు 1 పర్సెంటు తీసుకుని మిగతాది వారికి ఇవ్వాలని చెబుతున్నాను.

శ్రీ ఆర్. మహానంద :— అధ్యక్షా, మునిసిపాలిటీలకు ఎక్కువ వాటాఇవ్వడం విషయంలో బేధాభిప్రాయం లేదు. మంచిదే. ఇప్పుడు సినిమాలలో చాలాభాగం చూస్తే చెడిపోయేట్లు ఉన్నాయి. న్యాయంగా రావలసినంతగా వసూలు చేస్తున్నారు. టికెట్లులేకుండా లోపలకు పంపుతూండడం వల్ల లక్షలకొద్ది రావలసింది రాకపోయే ప్రమాదం ఉన్నది. రాబట్టవలసింది రాబట్టకుండా ఇప్పుడు మరొక క్రొత్తది చేస్తున్నారు. పాస్ లేకపోయినా, టికెట్ లేకపోయినా, పరీక్షచేసి జైలుకు పంపుతామంటున్నారు. కావలసినన్ని పాసులు ఇచ్చుకుని టాక్సు కట్టకుంటే గతి ఏమిటి ? చట్టంవల్ల లాభం ఏమిటి ? ఈ మోసం ఎక్కడ జరుగుతుందో చూడాలి. కోట్ల రూపాయలు పోతుంటే టికెట్టు లేనివాడికి రూ. 50 లు వేస్తాం అనడం అన్యాయం. గవర్నమెంటు వీలైనంతవరకు దీనిని ఉపసంహరించుకోడానికి ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా, ఈ బిల్లును అదనంగా స్థానిక సంస్థలకు కొంత ముట్ట చెప్పడానికి తెచ్చారు. బాగానే ఉంది. సినిమాటోగ్రాఫ్‌తోనే మిగతా ఆర్ట్స్ అన్నీ కలిపారు. ఈ మధ్యనే సంగీత నాటక ఎకాడమీ సమావేశాలు జరిగాయి. వారికి సంవత్సరం మొత్తంమీద ఆంధ్ర దేశంలో సంగీతాన్ని కాని సాహిత్యాన్ని కాని నాటకములను కాని నృత్యాన్ని కాని పెంపుదల చేయడానికి ప్రభుత్వం వారు ఇవ్వ గలిగింది ఒకటిన్నర లక్షలు. సినిమాలు తీయడానికి 10 లక్షలు రూపాయిలు కేటాయించారు. దీనిని బట్టి మనం డబ్బు ఖర్చు చేస్తున్న తీరు ఏ విధంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. ఆంధ్ర దేశంలో పెట్టుబడిదారులు, కావలసినంత ధనం ఉన్నవారు సినిమాలు తీస్తున్నారు. వారితో సహకరించవలసిన స్థితి ఈ ప్రభుత్వానికి ఎందుకు కలుగుతున్నదో బోధపడకుండా ఉంది. సినిమాలకు సంబంధించిన భాగం తీసివేసి ఆర్ట్సుకు సాహిత్య కళలకు సంగీత నాటక ఎకాడమీకి ఇందులో 1 పర్సెంటు 2 పర్సెంటు ఇస్తామంటే అర్థం ఉంది. పెట్టుబడిదారులు తీస్తున్న సినిమాలకు ప్రజా ధనాన్ని ప్రభుత్వం వెచ్చించడం అన్యాయం, అక్రమం.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, ఇది పండర్‌పూర్ బిల్లు. సెక్షను 14-ఎ క్రింద ఎవరు లోపలకు పోతాడో వానికి వేస్తారట. ఎంటర్‌టేన్మెంటు టాక్సుకు దీనికి సంబంధం లేదు. 14-A (1) No person shall enter or obtain admission to, or remain in, an entertainment, the admission...." 14-A (2). Any person who enters or obtains admission to or remains in, an entertainment in contravention of the provisions of sub-section (i) shall, on conviction by a Magistrate, be liable to pay a fine which may extend to fifty rupees and shall in addition, be liable to pay the tax....in respect of such person. ఎంటర్‌టేన్మెంటు టాక్సు ప్రొప్రైటరు నుంచి వసూలు చేయాలి. డబ్బు ఎగవేస్తే పెనాల్టీ ప్రొప్రైటరుపై వేయాలి.

శ్రీ కె. ప్రభాకరరావు :—అధ్యక్షా, కాంప్లిమెంటరీ టికెట్లపై టాక్సు లేకుండా ఇందులో చేసారు. టాక్సు ఇవేజన్ ఛెక్ చేయాలంటే కమర్షియల్ టాక్సు వారు స్టాంపు వేసే బదులు పోస్టల్ స్టాంపు టికెట్‌పై అంటిస్తే బాగుంటుంది. మహారాష్ట్రలో అట్లా చేస్తున్నారు. ఆ గవర్నమెంటుతో సంప్రదించి ఆ విధంగా చేస్తే బాగుంటుంది.

Sri G. Sivaiah :—Sir I do not understand why the Government wants a Bill like this to be introduced at this stage? One side you say you have no money and on the other side you are creating some new department and allot 2% to the Cinematograph. What is all this? It looks to me as if it is a Tuglak Government. Why do you want such things? I am very sorry, Sir, the way in which the Government is thinking of going on bringing such Bills and throwing it on our heads.

(Quorum Bell)

One more point. What is this peculiar law? A man who runs the theatre, he is responsible for collection of tickets. And now the Government comes and says even a man who gets into the theatre without a ticket is liable for punishment. Why? This is very bad thinking, Sir, it is high time that the Government should think and withdraw the Bill.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు: — అధ్యక్షా, ఇందులో మునిసిపాలిటీలకు పెంచడానికి ఎట్టి అభ్యంతరంలేదు. మునిసిపాలిటీలకు ఆదాయం పెరుగవలసిందే. టికెట్టు లేకుండా ప్రవేశిస్తే అటువంటివారిపై వేస్తాం అన్నది అభ్యంతరకరమైనది. దీనిని ఉపసంహరించుకోవడం మంచిది.

Sri P. V. Narasimha Rao :— Sir, the anger which has been exhibited by hon. Members, I know it is artificial because there is nothing to be angry about in this Bill. The 3% proceeds are credited to State Government. I was not able to make Sri C. V. K. Rao fully happy. I am happy that he is atleast partially happy. About the Cinematograph, Sir I would like to place before the House the facts regarding the subsidy which we are paying to the pictures produced in Andhra Pradesh. The whole idea is that we should be able to attract more and more producers to the State of Andhra Pradesh so that by their investment in the pictures within theState the people, the Government and everybody gets benifitted. It has been considered very necessary by Government that the film industry which is one of the most investment intensive industries in the country should be attracted to the State. Only from that paoint of view the system of subsidy has been introduced. The mere fact that we want to help the film industry does not mean that we want to help only bad films. Actually, Sir bad films are not so much in need of assistance as good films. Therefore, we have not made it a flat rule here that every picture produced in the Andhra Pradesh will get anything from this. This is a Fund from which we will be able to subsidise good quality pictures. Pictures which need such subsidy, it is only for them that this 2% has been ear-marked.

శ్రీ ఎ. మాధవరావు :— నష్టం వచ్చే పిక్చర్సుఅనా?

Sri C. V. K. Rao :— What do you do with that money ?

Sri P. V. Narasimha Rao :— We are trying to subsidise pictures of quality which otherwise would never be produced. The idea is you cannot ban the film industry. This point has to be clearly noted by the hon. Members that you cannot to-day ban the film industry. You can only think of ways and means of assisting the industry in such a way that good pictures, quality pictures, pictures we wanted for the good of the community are produced in larger numbers. That is the only way of doing it. Otherwise, what is the use of going on lecturing that the pictures are not of the standard, they are bad, they are taking the people astray and all that. We cannot ban them? So long as the censorship rules are not violated, it is not possible to ban any picture being produced in this country or in this State.

శ్రీ ఎ. మాధవరావు :— చెడ్డపిక్చర్సు ఫరవాలేదు డబ్బు సంపాదించుకుంటాయన్నారు. నష్టంవచ్చేవి మంచి పిక్చర్సు అనా?

శ్రీ పి.వి. నరసింహారావు :— ఇవ్వాళ్టి పరిస్థితులలో మంచి పిక్చర్సుకు లాభంకంటె నష్టం ఎక్కువ వచ్చే పరిస్థితి ఉంది. కాబట్టి మంచి పిక్చర్సును ప్రొడ్యూసు చేయడానికి ప్రజలకు కావలసిన పిక్చర్సును ప్రొడ్యూసు చేయడానికి అందుకని ఫిలిం

యిండస్ట్రీని డెవలప్ చేయడానికి ప్రోమోటు చేయడానికి సహాయం చేయకపోతే ఎట్లా? అందుకని పెట్టారు. ఆక్టు అని కూడా అన్నారు. ఒక సినిమా మాత్రమే కాదు. అయితే ఎంటర్టెయిన్మెంటు టాక్సు లెక్కలు చూస్తే సినిమాలనుంచి వచ్చినంత ఆర్టు ఫారమ్సునుంచి రావడం లేదు. సినిమాలనుంచి తీసుకుని మంచి పిక్చర్సుకు కొంత సహాయం చేయకపోవడం న్యాయం కాదు. అదీ ఇదీ రెండూ పెట్టాము.

శ్రీ సి. వి. కె. రావు:—ఈ 2% లేకపోతే గవర్నమెంటు పూనుకోదా?

శ్రీ పి. వి. నరసింహారావు :—దానికనే చెబుతున్నాను. అసలు ఎంటర్టెయిన్మెంటు టాక్సు కన్సాలిడేటెడ్ ఫండులోకి పోయేదే కదా? In the normal course suppose we have not ear-marked, what would happen? The result would be that the remaining 5% would go to the exchequer after 95% is paid to the local bodies. Out of that we are ear-marking by law 2%. Otherwise probably we would have given less than 2%.

Mr. Deputy Speaker :— The question is :

"That the Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 1968 be read a first time."

The motion was adopted.

Sri P. V. Narasimha Rao :— Sir, I beg to move :

"That the Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 1968 be read a second time.

Mr. Deputy Speaker :— Motion moved.

(PAUSE)

Mr. Deputy Speaker :— The question is ;

"That the Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 1968 be read a second time."

The motion was adopted.

(CLAUSE 2)

Mr. Deputy Speaker :— The question is ;

"That clause 2 do stand part of the Bill."

The motion was adopted and clause 2 was added to the Bill.

(CLAUSE 3)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—దీని ఉద్దేశ్యము అర్థం కాలేదు. "any ticket or other document denoting that the payment for admission has been made" అన్నారు. ప్రాక్టికలుగా చూస్తే యిబ్బంది ఉంది. డబ్బు చెల్లించినట్లు ఉండదు. పాసెస్ అధికారులందరికీ యిస్తారు. డాక్యుమెంటు అధికారులకు వస్తుంది. ఇంకెవరికీ రాదు. మనకు ఎంటర్టెయిన్మెంటు టాక్సు రావలసినంత రావడం లేదు. టిక్కెట్టు లేకుండా ముందు నెట్టి పారేసి ఆఫీసర్లకు ఫ్రీగా యిచ్చేసినందువల్ల 50% ఎంటర్టెయిన్మెంటు టాక్సు సరిగా కలెక్టు

కావడం లేదు అనేది ప్రధానమైన పాయింటు. ఆర్ అబ్‌టెయిన్ అడ్మిషన్ అన్నారు. టిక్కెట్ అన్నారు. అంటే గవర్నమెంటు ముద్ర వేసిన టిక్కెట్టనా?

శ్రీ పి. వి. నరసింహారావు:—'అబ్‌టెయిన్ అడ్మిషను టు' అంటే లోపల ప్రవేశం పొందుట.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—నో షల్ ఎంటర్ వేరు. అబ్‌టెయిన్ అడ్మిషన్ వేరు. లోపలకు వెళితే అది ఎంట్రేన్సు అవుతుంది. వారంతా లీగలు పండితులు. సరిగా ఉందంటారు. తీరా హైకోర్టుకు వెళితే తలక్రిందులు అవుతోంది. క్రింద డాక్యుమెంటు డినోటింగ్ అన్నారు. అడ్మిట్ వన్ ఆర్ వన్ ఫ్యామిలీ అంటారు. దానితో గవర్నమెంటుకు దమ్మిడీ అయినా రాదు. అందువల్ల మనకు రావల్సినంత రాలేదు. దీనిని స్ట్రిక్టుగా యింప్లిమెంటు చేసి లూప్‌హోల్సు ప్లగ్ చేసి ఆలోచించండి. ఎంటర్టెయిన్మెంటు కోసం వెళ్ళినవాడు యిస్తున్నాడు కాని ఆఫీసర్సుకు ఫ్రీపాసులు వస్తున్నాయి. ప్రభుత్వానికి డబ్బు రావడం లేదు.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి):—జేబు దొంగతనం చేస్తే ఉరిశిక్ష వేసినట్లు ప్రేక్షకునికి 50 రూపాయలు జరిమానా వేయడం సబబుగా లేదు కాబట్టి ఉపసంహరించు కోవాలని కోరుతున్నాను. ఎంటర్టెయిన్మెంటు టాక్సు అనేది చూచేవాడిమీద కాకుండా సినిమా యజమాని మీద వేస్తే సబబుగా ఉంటుందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు:—సర్ అబ్‌టెయిన్ అడ్మిషన్ టు అని ఎందుకు పెట్టడం జరిగిందంటే ప్రొప్రయిటర్సు ఏమి చేస్తున్నారంటే టిక్కెట్టు యివ్వరు, పాసులు యివ్వరు. వట్టినే సమయానికి తీసుకువచ్చి కూర్చోపెడుతున్నారు. అక్కడ చూస్తే టిక్కెట్టు ఉండదు. పాసు ఉండదు. ఈ పరిస్థితులలో ఆ రకంగా అడ్మిషను పొందిన వాడిని శిక్షార్హుడిని చేయడం దీని ఉద్దేశ్యము. ఎంట్రీ రాంగ్ అని వస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—గవర్నమెంటు దృష్టిలో మాలాఫైడు కావచ్చుగాని ప్రొప్రయిటరు దృష్టిలో అది బోనాఫైడే అవుతుంది.

Sri P. V. Narasimha Rao;—He should not come that way. He should have either purchased a ticket or have a pass.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అది అతని తప్పు కాదు. సినిమా ప్రొప్రయిటరు నుంచి డబ్బు వసూలు చేయండి.

శ్రీ పి. వి. నరసింహారావు:—అట్లా అయితే రైల్వే టిక్కెట్టు సంగతి ఏమిటి? రైల్వే వారిని ప్రాసిక్యూటు చేయమంటారా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—వాడిని పిలుచుకు వచ్చి కూర్చోపెడితే వాడి మీద ఎందుకు వేస్తారు?

Sri P. V. Narasimha Rao:—The idea is very clear. If a on is found to be without a ticket or a pass, then he is liable.

శ్రీ ప్రగడ కోటయ్య :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ యిన్ఫర్మేషన్, సర్. టిక్కెట్లు లేకుండా లోపలికి ప్రవేశం గురించి చెబుతాను. కమర్షియల్ టాక్స్ ఆఫీసరు, సినిమా ప్రొప్రయిటరూ కలిసి ఏకమై అసలు టిక్కెట్టు లేకుండా గేటు దగ్గర డబ్బులు తీసుకుని లోపలికి పంపిస్తారు. మంత్రిగారు అది గ్రహించాలి. Who is responsible for that ? You must ask the Commercial Tax Officer and the proprietor who are responsible for that. But the ordinary man is not responsible for that.

శ్రీ ఎన్. రాములు ;—ఎంటర్టెయినుమెంటు టాక్సుఎగవేతను పట్టుకొనడానికి ఈ సెక్షను పెట్టామన్నారు. నిజంగా టాక్సు ఎగవేయడానికి ఎవరైతే ద్రోహదం చేస్తారో వారిని విడిచిపెట్టి వేరొకరి మీద పెనాల్టీ వేస్తాం అంటున్నారు. ఎంటర్టెయిన్మెంటు ఆక్టు క్రింద సినిమాటోగ్రఫీ ఆక్టు క్రింద టిక్కెట్టు అమ్మిన సంఖ్య కంటె ఎక్కువగా లోపల జనం ఉంటే జరిమానా వేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. ఆ అధికారం వినియోగించుకుని వారి మీద పెనాల్టిగాని కాంపౌండింగ్ గాని వేయకుండా ప్రేక్షకులమీద వేయడానికి పూనుకోవడం అంటే........

Sri P. V. Narasimha Rao :—I would like to submit that apart from the provision now being sought to be introduced by this amendment, the provision for penalising the proprietor is already there in the Act. It is only an advantage. We will have to make a sincere movement from all sides.

శ్రీ ఎ. మాధవరావు :—అఫిషియల్స్‌గా వున్నవారు పోతే ఎవరూ వారిని పట్టుకోరు, మిగిలినవారు పోతే పట్టుకుంటారు కదా. అఫిషియల్స్‌ను పట్టుకోటానికి వీలు లేదు. మీరు చెప్పేది ప్రాక్టికల్‌గా వుండాలి.

శ్రీ ప్రగడ కోటయ్య :—అమాయకులైన ప్రేక్షకులకు ఈ లెజిస్లేషన్ తెలియదు. మాకే చాలా మందికి తెలియదు. లీగల్ ఎక్స్‌పర్ట్సుకు తెలియాలి. అమాయకులైనవారి నుండి ప్రొప్రయిటరో, కమ్మర్షియల్ టాక్స్ ఆఫీసరో డబ్బు తీసుకొని లోపలకు పంపిస్తే వారిపై కేసు పెడితే ఏమవుతుంది ? వారిని పెనలైజ్ చేయడం మంచిది కాదు. This has to be withdrawn.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—పాత యాక్టులో వున్న ప్రొవిజన్ చదివి వినిపించండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పటికైనా దీనిలో ఇబ్బంది వుందని మంత్రిగారు అర్థం చేసుకొన్నారు. వుయ్ ఆర్ గ్లాడ్. ప్రొప్రయిటర్ మీద వేయవచ్చునన్నారు. అది ఎక్కడ వున్నదో చెప్పండి. దీనిని రేపు తీసుకొందాము.

Sri P. V. Narasimha Rao :—That is allright Sir. We will take up tomorrow, if you all agree.

Mr. Deputy Speaker :—No Sir. Gopalakrishnayya Garu, what is the position ? Are you withdrawing the amendment ?

Sri Vavilala Gopalakrishnayya :—No, Sir. They are considering.

Mr. Deputy Speaker :—What do you say ?

Sri P. V. Narasimha Rao :—I am prepared either way, Sir.

Mr. Deputy Speaker :—The difficulty is that there will be no time Tomorrow is a non-official day. Are you pressing for the amendment ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నేను నా ఎమెండ్‌మెంట్ ప్రెస్ చేస్తే వారితో వచ్చినవాడి మీద కూడ శిక్ష వేయవచ్చు అని అవుతుంది.

Mr. Deputy Speaker :—Tomorrow is non-official day. Day-after tomorrow it may not be possible and they would not be able to take up the same in the Council. Tomorrow, if the House agrees, it may be taken up.

Sri C. V. K. Rao :—Tomorrow, we are agreeable, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—శుక్రవారం వస్తుంది శుక్రవారం. రెండు బిల్స్ వున్నాయి. ఇది రీజినల్ కమిటీకి కూడ పోవలసిన అవసరం లేదు. మిగిలిన రెండు బిల్స్ కౌన్సిల్‌కు పోవాలి కదా. వాటితోపాటు ఇది కూడా వెడుతుంది. కనుక దీనిని ఎల్లుండి తీసుకొందాము. ఎక్కువ టైమ్ తీసుకోదు.

Mr. Deputy Speaker :—That is allright. Let us take it on Friday.

The House is adjourned till 8-30 a.m. tomorrow.

The House then adjourned till Half Past Eight of the clock on Thursday, the 5th December 1968.